జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989894528

రంగారెడ్డి మంగళవారం 23 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08

RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

### సోనియా, రాహుల్ గాంధీలకు
## ఢిల్లీ హైకోర్టు నోటీసులు

- నేషనల్ హెరాల్డ్ కేసులో హైకోర్టు నోటీసులు
- ఈడీ ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ట్రయల్ కోర్టు నిరాకరణ
- ట్రయల్ కోర్టు తీర్పును ఢిల్లీ హైకోర్టులో సవాల్ చేసిన ఈడీ




### కర్ణాటకలో సీఎం మార్పును
## డిసైడ్ చేసేది ఆయనే

- కర్ణాటక నాయకత్వ మార్పుపై రాహుల్ గాంధీదే తుది నిర్ణయమని చెప్పిన సిద్ధరామయ్య
- అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా దానికి కట్టుబడి ఉంటానని స్పష్టీకరణ
- సీఎం మార్పుపై పదేపదే ప్రశ్నిస్తున్న మీడియాపై అసహనం వ్యక్తం చేసిన సీఎం
- డీకే శివకుమార్‌తో రాజన్న భేటీని సమర్థించిన ముఖ్యమంత్రి



### ‘శాంతి‘ బిల్లుకు
## రాష్ట్రపతి ఆమోద ముద్ర

- దేశ అణు రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని అనుమతించే ‘శాంతి‘ బిల్లు
- దీంతో అణు పురోగతికి ఆటంకంగా ఉన్నాయంటూ కేంద్రం భావిస్తోన్న పాత అణు చట్టాలు రెండూ రద్దయ్యాయి.
- ప్రైవేట్ కంపెనీలు సహా జాయింట్ వెంచర్లు ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా నూతన అణు విద్యుత్ ప్లాంట్లను నిర్మించవచ్చు.





## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ

- సుక్మా జిల్లాలో ఆయుధ కర్మాగారం ధ్వంసం
- అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కుట్ర భగ్నం
- సుక్మా జిల్లా మీనాగట్టా అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలతోపాటు పోలీసులు కూంబింగ్
- ఆయుధాలను, సింగిల్ షాట్ రైఫిల్స్‌ను, డిటోనేటర్లను, భారీ పేలుడు పదార్థాలను పెద్ద ఎత్తున స్వాధీనం

## శబరిమలలో ఫుడ్ సేఫ్టీ డ్రైవ్



# బెల్ట్ షాపుల కట్టడికి హరియాణా మోడల్

- ప్రతి సీసాకు లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్: చంద్రబాబు
- బెల్టుషాపుల కట్టడికి హరియాణా మోడల్‌పై అధ్యయనం చేయాలన్న సీఎం ఆదేశం
- లాటరీ విధానం, రిటైలర్ మార్జిన్ పెంపుపై పునఃపరిశీలన
- ఎక్సైజ్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష



**అమరావతి**

కొత్త ఎక్సైజ్ విధానాల అమలు, వాటి ప్రభావంపై సమీక్షలో సమగ్రంగా చర్చించారు. అనధికార విక్రయ కేంద్రాలుగా తయారైన బెల్ట్ షాపులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. బెల్టు షాపులు పూర్తిస్థాయిలో కట్టడి చేయడానికి హరియాణాలో అనుసరించిన సబ్ లీజు విధానాన్ని అధ్యయనం చేయాలని అధికారులకు సూచించారు. ప్రస్తుతం గ్రామీణ, దూర ప్రాంతాల్లో షాపులు లేకపోవడం వల్ల బెల్ట్ షాపుల సమస్య నెలకొందని అధికారులు చెప్పారు. అలాగే, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మద్యం వినియోగం అనంతరం బాటిల్ తిరిగి ఇస్తే డీఆర్ఎస్ (డిపాజిట్ రిటర్న్ స్కీమ్) కింద నగదు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నామని వెల్లడించారు.

లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్ : మద్యం విక్రయాల్లో డిజిటల్ చెల్లింపులు 34.9 శాతం పెరిగాయని, కొన్ని జిల్లాల్లో 40%-%47 శాతం వరకు డిజిటల్ లావాదేవీలు నమోదైనట్టు వివరించారు. అయితే నగదు వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులు జరిగేలా అందరిలో అవగాహన - మిగతా3లో


### రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి
## శ్రీకారం చుట్టిన వాజ్‌పేయి



- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు
- కాంగ్రెసేతర ప్రధానిగా అందరూ మెచ్చిన నాయకుడు ఆయన
- “వాజ్‌పేయి గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముంది
- రాజకీయాలంటే కేవలం అధికారం సంపాదించుకోవడమే కాదని ఆయన చాటిచెప్పారు
- ప్రజలకు నిరంతరం సేవ చేయాలని చెప్పి.. చేసి చూపించిన వ్యక్తి వాజ్‌పేయి

## హోంగార్డ్ సెలక్షన్స్‌కు 8,000 మందికిపైగా హాజరు.. ఏకంగా రన్‌వేపై పరీక్ష


## ఎస్వీబీసీ హెచ్‌డీ ఛానల్ క్వాలిటీతో ఇవ్వాలి



- శ్రీవారి భక్తులకు మరింత నాణ్యమైన ప్రసారాలు
- మరో రెండేళ్లపాటు క్రెడిట్ వైద్య సౌకర్యాలు కల్పించేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకోవాలి
- టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్

## బంగ్లాదేశ్‌లో కొనసాగుతున్న హింస

- మరో విద్యార్థి నేతపై కాల్పులు
- ఎన్‌సీపీ నేత మహమ్మద్ షిక్దర్ తలపై కాల్పులు
- ఉస్మాన్ హాదీ హత్య తర్వాత పెరిగిపోయిన హింసాత్మక ఘటనలు
- ఫిబ్రవరి 2026 ఎన్నికల ముందు దేశంలో పెరుగుతున్న ఉద్రిక్తత





### హైదరాబాదులో ముగిసిన శీతాకాల విడిది...
## ఢిల్లీ పయనమైన రాష్ట్రపతి ముర్ము

- ముగిసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఐదు రోజుల శీతాకాల విడిది
- హైదరాబాద్ పర్యటన ముగించుకుని సోమవారం ఢిల్లీకి తిరుగుపయనం
- హకీంపేట ఎయిర్‌పోర్టులో వీడ్కోలు పలికిన గవర్నర్, సీఎం రేవంత్ రెడ్డి
- పర్యటనలో భాగంగా పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్రపతి

### యువతకు సరైన వేదికగా మారాలనే ‘జనసేన’
# పార్టీ పెట్టా

- త్వరలోనే ఆ పదవులు భర్తీ
- “కూర్చోబెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు చేయడం వృథా
- ప్రతి వంద కిలోమీటర్లకు మన భాష, అలవాట్లు, ఆచారాలు మారిపోతున్నాయి
- పర్యావరణాన్ని పరిరక్షించేందుకు అనేక చర్యలు చేపడుతున్నాం
- దురాశతో పర్యావరణానికి తీవ్రంగా నష్టం చేస్తున్నాం
- పర్యావరణాన్ని పరిరక్షించే అభివృద్ధి జరగాలని కోరుతున్నాం
- మనం ఏం పని చేసినా రాజ్యాంగానికి లోబడే పని చేయాలి’

**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్(ఘ్రుఝుఅ ఖుశ్రీఝుఅ) జనసేన నేతలతో మంగళగిరిలోని ఆ పార్టీ క్యాంపు కార్యాలయంలో ఇవాళ(సోమవారం) సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి జనసేన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రతినిధులు, పలు కార్పొరేషన్‌ల చైర్మన్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా నేతలను ఉద్దేశించి మాట్లాడారు పవన్ కల్యాణ్. త్వరలోనే మరికొన్ని - మిగతా3లో



# ఔను...వాళ్లిద్దరూ కలిసిపోయారా...





**కడప :** ఆస్తులు, ఇంకా అనేక రకాల వివాదాలతో కొంతకాలంగా ఏపీ మాజీ ముఖ్యమంత్రి జగన్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటున్నది. రాజకీయంగా షర్మిల జగన్మోహన్ రెడ్డి మీద తీవ్రస్థాయిలో విమర్శలు చేస్తున్నారు. వైసీపీ సోషల్ మీడియా వింగ్ కూడా షర్మిల మీద రాయడానికి వీలు లేని భాషలో ఆరోపణలు చేస్తున్నారు.జగన్, షర్మిల మధ్య ఆస్తుల వివాదాలు కొనసాగుతున్నాయి.. ఇప్పటికే షర్మిల అనేక సందర్భాలలో జగన్మోహన్ రెడ్డికి నోటీసులు పంపించారు. జగన్ కూడా అదే పని చేశారు. షర్మిల తనయుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరైన జగన్.. పెళ్లికి మాత్రం వెళ్ళలేదు. దీంతో వారిద్దరి మధ్య విభేదాలు మరింత పెరిగిపోయాయి. రెండు మూడు సంవత్సరాలుగా ఈ ఇద్దరి మధ్య ఉన్న దూరం అసలైన వైఎస్సార్ అభిమానులను బాధపెడుతోంది. తప్పు ఎవరిది, కారణం ఏమిటి అన్నది వేరే విషయం అయినా, ఒకప్పుడు కలిసి రాజకీయంగా ప్రయాణించిన అన్నా చెల్లెళ్లు ఇలా విడివిడిగా ఉండటం వారికి నచ్చడం లేదు. ఎప్పటికైనా ఈ కుటుంబం మళ్లీ ఒక్కటవ్వాలని, పరస్పర విభేదాలు పక్కన పెట్టాలని కోరుకునే వారు ఎక్కువగానే ఉన్నారు.సాధారణంగా "నీటి కంటే రక్తం చిక్కన" అనే మాట రాజకీయాల్లో కూడా చాలాసార్లు నిజమైంది. గతంలో తీవ్రంగా విభేదించిన రాజకీయ నేతలు, కుటుంబ సభ్యులు కాలక్రమంలో మళ్లీ కలిసిన సందర్భాలు ఉన్నాయి. ఆ కోణంలో చూస్తే జగన్, షర్మిల కూడా భవిష్యత్తులో కలిసే అవకాశం ఉందని కొందరు విశ్లేషకులు భావిస్తున్నారు. అయితే అది ఎప్పుడు జరుగుతుందన్నది మాత్రం ఎవరూ స్పష్టంగా చెప్పలేని పరిస్థితి. ఇద్దరూ తమ తమ అభిప్రాయాల్లో గట్టి పట్టుదలతో ఉండటమే ఇందుకు కారణంగా చెబుతున్నారు. ఇటీవల ఒక యూట్యూబ్ ఇంటర్వ్యూలో కడప జిల్లాకు చెందిన వైసీపీ కీలక నేత, మాజీ ఎమ్మెల్సీ సతీష్ కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఆయన మాట్లాడుతూ జగన్‌కు తన చెల్లెలంటే ప్రత్యేక అభిమానం ఉందని, కుటుంబాన్ని ఎప్పుడూ గొప్పగా భావించే వ్యక్తి అని తెలిపారు. తాను జగన్‌ను దగ్గరగా చూశానని, ఆయన ఎప్పుడూ కావాలని తప్పులు చేసే మనిషి కాదని అన్నారు. తన అనుభవం ప్రకారం జగన్ ఇతరులకు మేలు చేయాలనే ఆలోచనతోనే పనిచేస్తారని వ్యాఖ్యానించారు. అందుకే అన్నా చెల్లెళ్లు మళ్లీ కలిసే అవకాశాన్ని కొట్టిపారేయలేమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా షర్మిల ప్రస్తుతం ఏపీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇటీవల ఆమె ప్రధానంగా అధికార కూటమిపైనే విమర్శలు చేస్తూ వస్తున్నారు. జగన్ గురించి కానీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గురించి కానీ ఆమె బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం లేదు. ఒక రాజకీయ పార్టీ నేతగా అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని విమర్శించడం సహజమేనని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. గతంలో వైసీపీపై తీవ్ర విమర్శలు చేసిన షర్మిల ఇప్పుడు వైఖరిలో మార్పు చూపుతున్నారా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి.మొత్తంగా చూస్తే, జగన్?షర్మిల మళ్లీ కలవాలని కోరుకునే భావన రాజకీయాల్లోనూ, ప్రజల్లోనూ ఉంది. అలాంటి పరిణామం జరిగితే అది సానుకూల మార్పుగా భావిస్తారు. ఇది సాధ్యమవుతుందా లేదా అన్నది కాలమే నిర్ణయించాలి. కానీ ఈ అంశం చర్చలో ఉండటం మాత్రం ఆ కుటుంబంపై ఉన్న అభిమానం ఎంత బలంగా ఉందో చెప్పే సంకేతంగా కనిపిస్తోంది.వీరిద్దరి మధ్య ఆగాదాన్ని పూడ్చడానికి చాలామంది ప్రయత్నాలు చేసినప్పటికీ ఉపయోగం లేకుండా పోయింది.. అయితే ఇప్పుడు షర్మిల, జగన్ కలిసిపోయారని కొంతమంది రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. జగన్మోహన్ రెడ్డి జన్మదినం.. ఈ సందర్భంగా సోదరి షర్మిల సోషల్ మీడియా వేదికగా ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో రాజకీయ విశ్లేషకులు వారిద్దరు కలిసిపోయారని ప్రచారం చేస్తున్నారు. జగన్ పుట్టినరోజు కాబట్టి.. పైగా మాజీ ముఖ్యమంత్రి కాబట్టి షర్మిల సోషల్ మీడియా వేదిక శుభాకాంక్షలు తెలియజేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. వారిద్దరూ కలిసి పోలేదని.. సోదరుడు కాబట్టి.. అందులోనూ అతడి జన్మదినం కాబట్టి షర్మిల శుభాకాంక్షలు తెలియజేశారని వారు గుర్తు చేస్తున్నారు. మరోవైపు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆయురారోగ్యాలతో ఉండాలని.. ప్రజాసేవలో నిమగ్నమై ఉండాలని సోషల్ మీడియా వేదికగా పవన్ కళ్యాణ్ కోరారు.. పవన్ కళ్యాణ్, షర్మిల చేసిన ట్వీట్లు ప్రస్తుతం ఏపీ రాజకీయాలలో సంచలనంగా మారాయి.మరోవైపు వైసీపీ నాయకులు ఏపీవ్యాప్తంగా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. రక్తదానాలు.. రోగులకు ఆహారం పంపిణీ.. దుస్తుల అందజేత వంటి కార్యక్రమాలను చేస్తున్నారు.. ప్రపంచ దేశాలలో ఉన్న వైసిపి నాయకులు కూడా జగన్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. షర్మిల, పవన్ మాత్రమే కాకుండా.. ఇంకా చాలామంది రాజకీయ నాయకులు సోషల్ మీడియా వేదికగా జగన్మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రెండో బిడ్డ ఉంటే ప్రభుత్వ ప్రోత్సహాకం



**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ లో చంద్రబాబు ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయం తీసుకునే అవకాశముంది. ఆంధ్రప్రదేశ్ లో ఇకపై రెండో శిశువుకు జన్మనిస్తే ప్రోత్సాహకాలు ఇవ్వాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లో జనాభా తగ్గుతుండటంతో ఈ రకమైన నిర్ణయాన్ని త్వరలోనే చంద్రబాబు తీసుకుంటారని పెద్దయెత్తున ప్రచారం జరుగుతుంది. దేశంలోనే కాదు.. ఏపీలోనూ అందులో దక్షిణాది రాష్ట్రాల్లో గత కొన్నిరోజులుగా జనాభా సంఖ్య తగ్గుతూ వస్తుంది. దీంతో ఏపీ ప్రభుత్వం రెండో బిడ్డను కంటే ప్రోత్సాహకాలు ఇచ్చే యోచనలో ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. అలాగే ఆంధ్రప్రదేశ్ లో వృద్ధుల జనాభా పెరగడంతో పాటు సంతానోత్పత్తి రేటు తగ్గుదల ఆందోళన కలిగిస్తుంది.ఇదే విషయాన్ని చంద్రబాబు పదే పదే అనేక బహిరంగ సభల్లో ప్రస్తావిస్తున్నారు. ప్రతి వారు ఇద్దరు లేదా ముగ్గురు సంతానాన్ని కలిగి ఉండాలని చెబుతూ వస్తున్నారు. అయితే పెరుగుతున్న ఖర్చులు, ఆర్థిక భారం దృష్ట్యా చాలా మంది సింగిల్ శిశువుకే పరిమితమవుతున్నారు. దీంతో పాటు సంతాన సాఫల్యత పెంచేందుకు ప్రభుత్వ ఆధ్వర్యంలో ఫెర్టిలిటీ సెంటర్లను కూడా ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంలో ఉన్నట్లు ప్రచారం సాగుతుంది. జనాభా నియంత్రణ నుంచి జనాభా సుస్థిరత వైపు ప్రభుత్వ పాలసీని మార్చుకుని చంద్రబాబు ఆ దిశగా త్వరలోనే కీలక ప్రకటన చేయనున్నారని తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా సంక్షోభం ప్రమాద ఘంటికలు మోగిస్తోంది.రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు ఆందోళనకరంగా పడిపోవడంతో, భవిష్యత్తులో తలెత్తే తీవ్ర పరిణామాలను నివారించేందుకు ప్రభుత్వం కీలక చర్యలకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ఫ్రాన్స్, హంగేరీ వంటి దేశాల్లో అమలు చేస్తున్న తరహాలో 'రెండో బిడ్డను కనేవారికి' ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు ఓ అధికారి వెల్లడించారు. ఇటీవల అమరావతిలో జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో ఈ ఆందోళనకరమైన గణాంకాలను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ బయటపెట్టారు. జాతీయ సగటు 28.4 ఏళ్లతో పోలిస్తే, ఏపీలో సగటు వయసు 32.5 ఏళ్లుగా ఉందని, ఇది రాష్ట్రం వేగంగా వృద్ధాప్యం వైపు వెళ్తోందనడానికి సంకేతమని ఆయన వివరించారు. రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటు 1.5కు పడిపోయిందని, ఇది సాధారణంగా ఉండాల్సిన 2.1 కంటే చాలా తక్కువని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ. పనిచేయని వయసు జనాభా పెరుగుతోంది. ఇకపై పిల్లల్ని కనేలా కుటుంబాలను ప్రోత్సహించడంపైనే మన దృష్టి పెట్టాలనడం దీనిని సూచిస్తుంది

# పందెం కోళ్ల ముందు
# రాజకీయాలు లైట్



**ఏలూరు :** సంక్రాంతి పండుగకు ఇంకా సుమారు 25 రోజుల సమయం మాత్రమే ఉంది. ఈలోపే ఉభయ గోదావరి జిల్లాలు మరోసారి పందెం కోళ్ల హడావుడితో ఊగిపోతున్నాయి. గ్రామాల నుంచి పట్టణాల వరకూ ఎక్కడ చూసినా బరుల ఏర్పాట్లు, గిరులు గీయడం, వాటాల చర్చలు జోరుగా సాగుతున్నాయి. కోళ్ల కూకలు వినిపించకముందే రాజకీయ నాయకుల అడుగుల శబ్దాలు ఎక్కువయ్యాయి. జిల్లాకు ఇద్దరు చొప్పున కీలక నాయకులు ఆధిపత్యం కోసం ముందుకు వస్తుండటం ఈసారి ప్రత్యేకంగా కనిపిస్తోంది.గతంలో ఇది సాధారణ సంప్రదాయంగా జరిగిపోయేది. కానీ ఈసారి పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. కారణం , ఈసారి పార్టీలు, రాజకీయ భేదాలు అన్నీ పక్కనపెట్టి అందరూ కలిసిపోయారు. తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రమే కాదు, ఇతర పార్టీలతో సంబంధం ఉన్నవారు కూడా ఒకే వేదికపై కనిపిస్తున్నారు. కోడి పందేల విషయంలో రాజకీయాలు అడ్డురావద్దనే ఉద్దేశంతో అందరూ కలిసి నిర్ణయాలు తీసుకుంటున్నారు.ఇంతవరకూ ఉభయ గోదావరి జిల్లాలకే పరిమితమైన ఈ సంప్రదాయం ఇప్పుడు కృష్ణా జిల్లా, గుంటూరు జిల్లా, నెల్లూరు జిల్లా వరకూ విస్తరించింది. అక్కడ కూడా భారీ స్థాయిలో బరులు సిద్ధమవుతున్నాయి. గ్రామాల మధ్య పోటీలు, నాయకుల మధ్య సమన్వయంతో ఈసారి మరింత పకడ్బందీగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్న మాట వినిపిస్తోంది. సంప్రదాయ పండుగలకు రాజకీయ రంగు పులుమకూడదని నేరుగా చెప్పుకుంటూ, అందరూ కలివిడిగా ముందుకు సాగుతున్నారు.చిత్రమైన విషయం ఏంటంటే, ఒక పార్టీకి చెందిన నేతలు మరో పార్టీ నాయకుల నుంచి పెట్టుబడులు తీసుకోవడం బహిరంగ రహస్యంగా మారింది. టీడీపీ నేతలు వైసీపీ నాయకుల దగ్గర నుంచి, వైసీపీ నాయకులు ఇతర పార్టీల వారితో కలిసి వాటాలు పెట్టుకుంటున్నారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ఎవరికెవరికీ ఏ బరులు కావాలన్నది కూడా ముందుగానే ఖరారు చేసుకున్నారని తెలుస్తోంది. రెండు రోజుల క్రితం పశ్చిమ గోదావరి జిల్లాలోని ఓ నియోజకవర్గంలో పెద్ద సమావేశం పెట్టి, జిల్లా మొత్తం మీద బరుల నిర్వహణపై కీలక నిర్ణయాలు తీసుకున్నారన్న సమాచారం ఉంది.ఇలా అందరూ కలిసిపోవడానికి మరో కారణం కూడా ఉందని చెబుతున్నారు. అనవసర రచ్చలు, పోలీసులకు సమాచారం ఇవ్వడం, మీడియాకు లీకులు, న్యాయపోరాటాలు వంటి సమస్యలు రాకుండా ఉండాలన్నదే అసలు ఉద్దేశం. చిన్న మొత్తాన్ని పెట్టి పెద్ద లాభాలు పొందాలన్న ఆలోచనతో అందరూ ఒకే దారిలో నడవాలని నిర్ణయించుకున్నారట. గుంటూరుకు చెందిన ఓ మాజీ ఎంపీ పశ్చిమంలో బరులను లీజుకు తీసుకున్నారని, నెల్లూరుకు చెందిన ఓ వైసీపీ నాయకుడు గుడివాడ ప్రాంతంలో ఏర్పాట్లు చేస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి. ఇలా రాజకీయాలకతీతంగా సాగుతున్న ఈ కలయిక, అభివృద్ధి విషయాల్లోనూ కనిపిస్తే బాగుంటుందన్న విమర్శ వినిపిస్తోంది.

## బెల్ట్ షాపుల కట్టడికి హరియాణా మోడల్

-మొదటిపేజీ తరువాయి

పెంచాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. రాష్ట్రంలో నకిలీ మద్యం, అవకతవకలకు ఆస్కారం లేకుండా ప్రతి మద్యం బాటిల్‌కు ప్రత్యేక లిన్ (లిక్కర్ ఐడెంటిఫికేషన్ నెంబర్) త్వరితగతిన తీసుకురావాలని, సాధారణ ప్రజలు కూడా సులభంగా గుర్తించేలా ఉండాలన్నారు. లిన్‌లో బ్రాండ్, బ్యాచ్, లైన్‌తో పాటు తయారైన తేదీ, గంటలు, నిమిషాలు, సెకన్లు సహా వివరాలు ఉండాలన్నారు. లిన్‌తో ప్రస్తుతం అనుసరిస్తున్న హీల్ లోపాలను సరిచేయొచ్చని ముఖ్యమంత్రి చెప్పారు. అలాగే, జియో-ట్యాగింగ్ ద్వారా మద్యం సరఫరాలో పూర్తి పారదర్శకత వస్తుందని ట్రాకింగ్, షాపుల రేషనలైజేషన్‌పైనా దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రూ.7,041 కోట్ల ఎక్సైజ్ ఆదాయం : అక్టోబర్ 2024 నుంచి అక్టోబర్ 2025 వరకు రూ.8,000 కోట్లు ఎక్సైజ్ ఆదాయం లక్ష్యం పెట్టుకోగా, రూ.7,041 కోట్లు ఆదాయం వచ్చినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. 2025%-%26 ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి డిసెంబర్ 17 వరకు మద్యం విక్రయాల్లో 4.52 శాతం పెరుగుదల కనిపించిందని, ఐఎంఎఫ్ఎల్ (ఇండియన్ మేడ్ ఫారిన్ లిక్కర్) విక్రయాలు 19.08 శాతం, బీర్ విక్రయాలు 94.93 శాతం పెరిగాయని వెల్లడించారు. ఈ డిసెంబర్ 18 నుంచి వచ్చే ఏడాది మార్చి నాటికి రూ.8,422 కోట్ల ఆదాయం వస్తుందని అంచనా వేసినట్టు తెలిపారు. మొత్తంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 3 శాతం పెరుగుదల చూపిస్తామని వెల్లడించారు. అంతర్జాతీయ బ్రాండ్‌లు తీసుకురావడం, నాణ్యమైన మద్యం అందుబాటు ధరకు అందివ్వడంతో ఐఎంఎఫ్ఎల్, బీర్ విక్రయాల్లో ఆంధ్రప్రదేశ్ దక్షిణ భారతదేశంలోనే అత్యధిక వృద్ధి కనబరిచిందని అధికారులు తెలిపారు. అయితే తెలంగాణ కన్నా ఆంధ్రప్రదేశ్‌లో తలసరి మద్యం వినియోగం తక్కువ ఉందని తెలంగాణలో తలసరి 4.74 లీటర్లు మద్యం వినియోగిస్తుంటే, ఏపీలో తలసరి వినియోగం 2.77 లీటర్లుగా ఉందని అన్నారు.

## యువతకు సరైన వేదికగా మారాలనే 'జనసేన' పార్టీ పెట్టా

-మొదటిపేజీ తరువాయి

కమిటీల్లో కూడా కీలక పదవులు కేటాయించబోతున్నామని స్పష్టం చేశారు. పదవులు చిన్నవా.. పెద్దవా అని కాదని.. వాటి బాధ్యతలను అందరూ గుర్తించాలని దిశానిర్దేశం చేశారు. ఇవాళ(సోమవారం) మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ శ్రేణులతో సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. జనసేన ఆధ్వర్యంలో పదవి - బాధ్యత పేరుతో సమావేశం నిర్వహించారు.

బాలినేని నిదర్శనం..

'జనసేన నుంచి 3400 మంది నామినేటేడ్ పదవులు పొందారు. ప్రస్తుతం మన పార్టీ నుంచి 21 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలు ఉన్నారు. మన సిద్ధాంతాలు, విధానాలు నచ్చి మరికొంతమంది ఎమ్మెల్యేలు జనసేనలో చేరనున్నారు. ఏపీ సార్వత్రిక ఎన్నికల తర్వాత జనసేనకు ఒక ఉప ముఖ్యమంత్రి, ఇద్దరు మంత్రులు ఉన్నారు. నాగబాబు చేసిన త్యాగాలను గుర్తించి అన్నయ్యకు, పార్టీ కోసం నిలిచిన హరిప్రసాద్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చాం. పలు కార్పొరేషన్‌లకు చైర్మన్లు, డైరెక్టర్లుగా పదవులు ఇచ్చాం. బాలినేని శ్రీనివాసరెడ్డి, సామినేని ఉదయభాను వంటి నేతలు వైసీపీ నుంచి జనసేనలోకి వచ్చారు. బాలినేని లాంటి నేతలు ఇప్పుడు రెండు వైపులా మాటలు పడే పరిస్థితి. కెరియర్ ఓరియంటెండ్ పొలిటికల్ లీడర్ ఎలా ఉంటారో చెప్పేందుకు బాలినేని నిదర్శనం. జగన్ ప్రభుత్వం దాష్టికాలకు వ్యతిరేకంగా బయటకు వచ్చిన సమయంలో.. సాయిప్రసాద్‌ను మహిళా సీఐ కొట్టినా వెనుకడుగు వేయలేదు. అటువంటి సాయి ప్రసాద్‌ను శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్‌గా నియమిచ్చాం' అని పవన్ కళ్యాణ్ తెలిపారు.

గన్ ప్రభుత్వంలో ఇబ్బందులు...

'గంటా స్వరూప, ప్రియా సౌజన్య కార్పొరేషన్‌లకు డైరెక్టర్లుగా నియమించాం. పంచకర్ల సందీప్‌కు కార్పొరేషన్ చైర్మన్‌గా చేస్తున్నాం. మన నేత రూపపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జగన్ ప్రభుత్వంలో ఇబ్బందులు పెట్టారు.. ఆమెను కార్పొరేషన్ డైరెక్టర్‌గా ఎన్నుకున్నాం. ఇలా పార్టీ కోసం, ప్రజల కోసం పని చేసిన వారిని గుర్తించి.. అనేక పదవులు ఇచ్చి బాధ్యతలు అప్పగించాం. ఎంఎస్ఎంఈ కార్పొరేషన్ చైర్మన్‌గా ఇచ్చిన విషయం ఆయనకు చివరి వరకూ తెలియదు. అంటే ఎవరి సిఫార్సులు లేకుండా.. కేవలం పని ఆధారంగానే పదవులు కేటాయించాం.

ఓటమి పాలయినా పార్టీ కోసం పని చేసిన మహిళలను కార్పొరేషన్ చైర్మన్‌లుగా నియమించాం. చిల్లపల్లి శ్రీనివాస్ చేతుల మీదుగా ఈరోజు ఏర్పాట్లు చేసినందుకు ధన్యవాదాలు ఏపీయంయస్ఐడీ చైర్మన్‌గా చిల్లపల్లి శ్రీనివాస్ ఉన్నారు. పోలీసు హౌంసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌గా అనేక పేర్లు వచ్చినప్పటికీ.. కేకే సరైన వారు అని నియమించాం. చాలా సంవత్సరాలుగా ఆయన పోలీసులతో పోరాడారు. హస్తకళల చైర్మన్‌గా హరిప్రసాద్, జానపదకళల చైర్మన్‌గా మనమే నియమించాం. మాల వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్‌గా విజయ కుమార్‌ను నియమించాం. ఇలా చాలా కార్పొరేషన్‌లకు చైర్మన్‌లుగా, డైరెక్టర్లుగా ఎంపిక చేయడం వెనుక మా ఉద్దేశం ప్రజలకు బాధ్యతతో సేవ చేస్తారనే నియమిస్తున్నాం. షేక్ రియాజ్ మొదటి నుంచి పార్టీ కోసం పోరాడారు' అని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## ఎస్వీబీసీ హెచ్ డీ ఛానల్ క్వాలిటీతో ఇవ్వాలి

**తిరుమల :** ప్రపంచవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తులకు శ్రీవారి వైభవాన్ని, కైంకర్యాలను హెచ్ డీ ఛానల్ క్వాలిటీతో ఎస్వీబీసీ ఛానల్ లో ప్రసారాలను అందించాలని అధికారులను టిటిడి ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశించారు. టిటిడి పరిపాలనా భవనంలోని ఈవో ఛాంబర్ లో అధికారులతో ఆయన సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఎస్వీబీసీ కార్యక్రమాలు మరింత నాణ్యంగా అందించేందుకు ఎస్వీబీసీ హెచ్‌డీ ఛానల్ అప్‌లింకింగ్ , డౌన్‌లింకింగ్ కోసం అదనపు ఉపగ్రహ బ్యాండ్‌విడ్త్ కేటాయింపునకు సంబంధించి కేంద్ర సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖలకు అవసరమైన దరఖాస్తులు చేయాలని సూచించారు. హెచ్ డీ ఛానల్ నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. అదేవిధంగా, ఎస్వీబీసీ ఛానల్ లో ఇప్పటి వరకు గంటకు స్పాన్సర్డ్ స్పాట్ లు 12 సెకన్లు మాత్రమే ఇస్తున్నారని, వాటిని 60 సెకన్ల వరకు పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్వీబీసీలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు స్విమ్స్ లో సాధారణ వైద్య చికిత్సలు, అరవింద్ ఐ హాస్పెటల్ లో కంటి వైద్య చికిత్సల కోసం మరో రెండేళ్లపాటు క్రెడిట్ వైద్య సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఎస్వీబీసీ ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు నిబంధనల ప్రకారం మరో రెండేళ్లపాటు క్రెడిట్ వైద్య సౌకర్యాలు కల్పించేందుకు అవగాహన ఒప్పందాలు చేసుకోవాలని సూచించారు.

టిటిడిలో అన్యమతస్తులపై చర్యలు తీసుకోవడంలో భాగంగా ఎస్వీబీసీలో టెక్నీషియన్ గా పనిచేస్తున్న శ్రీ అవాద్ బిన్ మొహ్సిన్ సనాజీ, ఆఫీస్ సబార్డినేట్ గా పనిచేస్తున్న శ్రీ ఎం.డి. ఖైసర్ పాషాలు వారి రికార్డుల్లో ముస్లిం వర్గాలుగా నమోదైనందున వారి కాంట్రాక్ట్ గడువు 31.12.2025తో ముగిసిన అనంతరం వారి సేవలను కొనసాగించరాదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీబీసీ బోర్డు సభ్యులు బీ. ఆనందసాయి, ఎం.ఎస్. రాజులు వర్చువల్ గా పాల్గొనగా, ఎస్వీబీసీ ఇంఛార్జి సీఈవో డి. పణికుమార్ నాయుడు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన వాజ్‌పేయిూ

**భీమవరం:** దేశ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయిూ శ్రీకారం చుట్టారని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. కాంగ్రెసేతర ప్రధానిగా అందరూ మెచ్చిన నాయకుడు ఆయనని కొనియాడారు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరంలో భాజపా ఆధ్వర్యంలో నిర్వహించిన అటల్-మోదీ సుపరిపాలన యాత్ర ర్యాలీలో రామ్మోహన్ పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వాజ్‌పేయిూ గురించి నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరముంది. రాజకీయాలంటే కేవలం అధికారం సంపాదించుకోవడమే కాదని ఆయన చాటిచెప్పారు. ప్రజలకు నిరంతరం సేవ చేయాలని చెప్పి.. చేసి చూపించిన వ్యక్తి వాజ్‌పేయిూ. అందరినీ ఐక్యంగా ముందుకు తీసుకెళ్తే మంచి సేవ చేయొచ్చని నిరూపించిన నేత ఆయన. అణు పరీక్షలు చేస్తే భారత్‌పై ఆంక్షలు విధిస్తామని ఇతర దేశాలు హెచ్చరించినా ధైర్యంగా నిలబడ్డారు. మా దేశానికి ఏం కావాలో మేం నిర్ణయించుకోగలమని స్పష్టం చేశారు. ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక మంత్రిత్వశాఖను పెట్టిన ఘనత ఆయనది. దేశంలోని మిగతా ప్రాంతాలతో సమానంగా అక్కడ కూడా అభివృద్ధి చేశారు. చంద్రయాన్‌కు వాజ్‌పేయిూనే పునాది వేశారు.

# విబిజీ రాంజీ స్కీంను రద్దు చేసి పాత ఎన్ఆర్ఈజీఎస్ చట్టాని అమలు చేయ్యాలి

## .సిపిఎం డిమాండ్

**అనంతసాగరం డిసెంబర్ 22,ప్రజా జ్యోతి న్యూస్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విబిజి రాంజీ స్కీంను రద్దు చేసి పాత ఎన్ఆర్ఈజీఎస్ చట్టాని అమలుచేయాలని కోరుతూ సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనంతసాగరం మండల తహసిల్దార్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కార్యదర్శి అన్వర్ బాషా మాట్లాడుతూ 2004సంవత్సరం కమ్యూనిస్టుల ఎంపీల మీద ఆధారపడి ఏర్పడిన కేంద్రంలో యూపిఎ ప్రభుత్వం మీద కమ్యూనిస్టులు తీవ్రమైన వత్తిడి చేసి గ్రామీణ పేదలు,వ్యవసాయ కార్మికుల కోసం 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొని వచ్చారని అన్నారు.నేడు కేంద్రంలో ఉండే బీజేపీ ప్రభుత్వం ఆ చట్టానీ రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి,జాతిపిత మహాత్మా గాంధీ పేరు తొలగించి స్థానంలో విబిజి రాంజీ పేరుతో కొత్త స్కీం తీసుకొని వచ్చిందని అన్నారు. నూతన చట్టం వల్ల దేశంలో గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుదని అన్నారు. 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించిందనీ అన్నారు. లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధిజరిగిందనీ కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టిందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది.ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టం లోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి,కేంద్రం 60%రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73,74 పంచా యతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ విబిజి రాంజీ చట్టం చేయడం వలన కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని అన్నారు.కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని అన్నారు. నూతనంగా తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని రద్దు చేసి పాత ఎన్ఆర్ఈజీఎస్ చట్టాని అమలుచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ అనంతసాగరం మండల కమిటి సభ్యులు వేము పెంచలయ్య, గాడి సుధాకర్,ఉప్పలపాడు మస్తాన్,సత్తార్, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.



# మన్యం బంద్ విజయవంతం



**వేలేరుపాడు :డిసెంబర్ 22వేలేరుపాడు: ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లాల పునర్విభజన లో భాగంగా పోలవరం జిల్లా రంపచోడవరం కేంద్రంగా ప్రకటించిన పోలవరం నియోజకవర్గం లేకపోవడంతో జిల్లా సాధన కమిటీ ఆధ్వర్యంలో పోలవరం నియోజకవర్గ ఏజెన్సీ ప్రాంతాన్ని కలపాలని బంద్ నిర్వహించడం జరిగింది. మండల కేంద్రం నుండి సాధన కమిటీ ఆధ్వర్యంలో గుళ్ల వాయి సెంటర్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని అనంతరం అంబేద్కర్ సెంటర్లో సదస్సు జిల్లా సాధన కమిటీ సభ్యులు మడివి దుర్గారావు అధ్యకతన జరిగింది. నాయకులు ధర్మల రమేష్, ఊకె ముత్యాలరావు, సొడే సీతారామయ్య, కారం వెంకట్రావు, మడకం ఏసుబాబు, పొట్ల మోహన్, మిరియాల శ్రీను, కట్టి ఉదయ్ లు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసిత ప్రాంతాన్ని అంతటినీ ఒక జిల్లాగా ప్రకటిస్తానని ఇచ్చిన హామీ విస్మరించి, పోలవరం నియోజకవర్గంలో లేకుండా పోలవరం జిల్లాని ప్రకటించటం నియోజకవర్గ ప్రజలను నిరాశ పరచడమేనని విమర్శించారు. నియోజకవర్గం లో నిర్వాసితుల సమస్యలు పరిష్కారం అవ్వాలన్న, ఈ ప్రాంతం అభివృద్ధి అవ్వాలంటే పోలవరం నియోజకవర్గంని కలిపి పోలవరం జిల్లా ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో కారటం ప్రకాష్, కుడియం రాజు, రాంబాబు, ప్రేమాకుమార్, కొత్త వెంకటేశ్వర్లు, మల్లేష్, నాగు రాముడు తదితరులు ఉన్నారు.

# చట్టాలను మార్చడంలో మోడీ దిట్ట సిపిఐ - సిపిఎం

### వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పత్తికొండ నాలుగు స్తంభాల కూడలి నందు నిరసన ధర్నా కార్యక్రమం

**, పత్తికొండ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేస్తూ కొత్త పదకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి నిరసిస్తూ వాముపక్ష పార్టీల ఆధ్వర్యంలో పత్తికొండ పట్టణంలో నాలుగు స్తంభాల కూడలి వద్ద వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా నాయకులు వెంకట్రామిరెడ్డి కే బుజ్జులు అధ్యక్షతన నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రయ్య, సిపిఎం సీనియర్ నాయకులు రంగారెడ్డి,సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజా సాహెబ్, సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర, మాట్లాడుతూ చట్టాలను మార్చడంలో నరేంద్ర మోడీ దిట్ట కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీరం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించిందని.యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమి ఉండదు. వేతనాలు పెరుగుదల పని దినాల తెంపు సవ్యంగా లేకపోవడం సగటు వేతనం 240 తగ్గించడం జరిగిందనీ.ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం సీత కన్ను వేసిందని చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నదని అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసేస్తారేమో అని అనుమానం కూడా ఉంది రాష్ట్రాల మీద భారం మోపి విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తుంది.




గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్న 260 రూపాయల సగట వేతనం కాకుండా 240 రూపాయల సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతున్నది అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందింది గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చేముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నది. నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణి కనపరిచారని ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనబడుతున్నదనీ కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉందని గతంలో ఉన్నటువంటి ఉపాధి హామీ చట్టాలను యధావిధిగా కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపి పట్టణ కార్యదర్శి ఎన్. రామాంజనేయులు సిపిఐ జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్ తిమ్మయ్య పెద్ద వీరన్న నెట్టకంటయ్య సిపిఎం సీనియర్ నాయకులు దస్తగిరి, ప్రజానాట్యమండలి పెద్ద కాశన్న,రమేష్, డివైఎఫ్ఐ నాయకులు దుగ్గెన్న, , మండల సహాయ కార్యదర్శి ఈ గిడ్డయ్య పట్టణ సహాయ కార్యదర్శి ఎం కే సుంకన్న ప్రజా సంఘాల నాయకులు హెచ్ రంగన్న ఉమాపతి గుండు బాషా సిపిఎం నాయకులు అల్తాఫ్ రవి హనుమంతు వామపక్షాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# డోన్ ఉప ఖజానా కార్యాలయంలో ఏసీబీ దాడులు

### 30 వేల లంచం తీసుకుంటూ సీనియర్ అసిస్టెంట్ రెడ్హ్యాండెడ్‌గా అరెస్ట్



**డోన్ ప్రజా జ్యోతి :** డోన్ పట్టణంలోని ఉప ఖజానా కార్యాలయంలో సోమవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు పేరుతో లంచం డిమాండ్ చేసిన సీనియర్ అసిస్టెంట్ ఆర్. లక్ష్మణ్ నాయక్‌ను రూ.30,000 లంచం తీసుకుంటున్న సమయంలో ఏసీబీ అధికారులు రెడ్హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.డోన్ మున్సిపల్ కార్యాలయంలో రెవెన్యూ అధికారిగా పనిచేసిన శ్యామ్ రాజు 30-06-2025న పదవీ విరమణ చేశారు. ఆయనకు పెన్షన్ మంజూరైనప్పటికీ, పెన్షన్ బెనిఫిట్స్ విడుదల కోసం గత ఐదు నెలలుగా కార్యాలయం చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఈ క్రమంలో సీనియర్ అసిస్టెంట్ ఆర్. లక్ష్మణ్ నాయక్ రూ.45,000 లంచం డిమాండ్ చేయగా, చివరకు రూ.30,000 ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.ఈ విషయంపై శ్యామ్ రాజు ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేయడంతో, ఏసీబీ డీఎస్పీ సోమన్న నేతృత్వంలో పథకం రూపొందించి దాడులు చేపట్టారు. సోమవారం డోన్ ఉప ఖజానా కార్యాలయంలో లంచం తీసుకుంటున్న సమయంలో ఆర్. లక్ష్మణ్ నాయక్‌ను పట్టుకుని నగదు స్వాధీనం చేసుకున్నారు.ఈ దాడుల్లో డీఎస్పీ సోమన్నతో పాటు సీఐలు కృష్ణయ్య, రాజ ప్రభాకర్, శ్రీనివాసులు తదితర ఏసీబీ సిబ్బంది పాల్గొన్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# సీపీఎం,సీపీఐ ఆధ్వర్యంలో తుగ్గలి మండల అభివృద్ధి అధికారికి, విశ్వ మోహన్ కి వినతి పత్రం అందించిన సిపిఎం శ్రీరాములు, సిపిఐ సుల్తాన్,



**తుగ్గలి డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి) :** తుగ్గలి ఎంపీడీవో ఆఫీస్ లో సిపిఎం, శ్రీరాములు, సిపిఐ సుల్తాన్ , తుగ్గలి మండల అభివృద్ధి అధికారి విశ్వమోహన్ కి మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో జి రాం జీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయుట గురించి.2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాశి,జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది. 2005 ఉపాధి హామీ చట్టం అమలు జరిగిన చోట గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలనతో పాటు, సామాజిక న్యాయం, ఆర్థిక స్వాతంత్రం తోపాటు భూస్వామ్య వర్గాలతో బేరమాడే శక్తి పేదలకు కల్పించింది. వలసలు నివారించడంలో చట్టం పేదలకు ఎంతో దోహదపడింది,లక్షలాది ఎకరాల పేదల భూమీ అభివృద్ధిజరిగింది. కరోనా సమయములో దేశమంతా చిన్న భిన్నమైన గ్రామీణ ఉపాధి హామీ చట్టం కోట్లాదిమందికి ఉపాధి చూపించి అన్నం పెట్టింది. ఆంధ్రప్రదేశ్లో వేలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించింది.ఇంతటి ప్రాధాన్యత కలిగిన చట్టాన్ని మరింత బలోపేతం చేయాల్సింది పోయి ఆ చట్టంలోని కీలకమైనటువంటి అంశాలు గ్యారెంటీ మరియు 90:10 ని రద్దుచేసి రాష్ట్రాలకు భారం పడేలా 40% నిధులు ఖర్చు పెట్టాలని మరియు 73, 74 పంచాయతీరాజ్ చట్టానికి విరుద్ధంగా స్థానిక సంస్థలకు అధికారాలు లేకుండా పని హక్కును కాలరాస్తూ జి రాంజీ చట్టం చేయడం కోట్లాదిమంది పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుంది కాబట్టి 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి మా బాధలను తెలియజేయాల్సిందిగా మిమ్మల్ని కోరుచున్నాము

# గన్నవరం కార్తికేయ శివాలయంలో ప్రతి రోజు వైభవంగా హనుమాన్ చాలీసా పారాయణం


### -ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న ఆలయ కమిటీ



**ఎటపాక,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఎటపాక మండలం గన్నవరం గ్రామంలో ధనుర్మాస ఉత్స వాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నా యి.గ్రామంలోని కార్తికేయ శివాలయం ప్రాంగణంలో వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం వద్ద ఈ నెల 16 నుండి ప్రతిరోజూ రాత్రి 7 గంటలకు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహిసు _న్నారు.ఈ పారాయణంలో గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటున్నారు.ధనుర్మాసం విశిష్టతను చాటిచెప్పేలా సాగుతున్న ఈ ఆధ్యాత్మిక కార్యక్రమం భక్తులలో భక్తిభావాన్ని నింపుతుంది.దేవాలయ కమిటీ సభ్యులు మరియు సమరసత సేవా ఫౌండేషన్ ధర్మ ప్రచారకులు కరి చిన్న శ్రీనివాస్ మాట్లాడు తూ..ఈ కార్యక్రమాన్ని కేవలం ఆలయానికే పరిమితం చేయకుండా,భక్తుల కోరిక మేరకు వారి గృహాలలో కూడా నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.ఎవరైనా భక్తులు తమ నివాసాల్లో హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించుకోవాలని అనుకుంటే ఆలయ కమిటీని సంప్రదించవచ్చునని వారు తెలిపారు.భక్తులందరూ ఈ పారాయణంలో పాల్గొని ధనుర్మాస విశిష్టతను తెలుసుకోవాలని కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అభయాంజనేయ స్వామి కృపకు పాత్రులు కావాలని వారు ఆకాంక్షించారు.

# ఆదోని ప్రత్యేక జిల్లా సాధనకు వైయస్ఆర్‌సీపీ పోరాటం ని తుగ్గలి మండల నాయకులు

### తుగ్గలి వైఎస్ఆర్సిపి ఐటీ భాగపు నియోజకవర్గం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు తుగ్గలి శ్రీధర్ రెడ్డి, ఎద్దుల దొడ్డి విజయ్ రెడ్డి



**తుగ్గలి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** దీక్షల్లో పాల్గొన్నవైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి, పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీ దేవమ్మ కు మద్దతుగా సంఘీభావం తెలియజేసిన తుగ్గలి వైఎస్ఆర్సిపి ఐటీ భాగపు నియోజకవర్గం అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, వైసిపి నాయకులు తుగ్గలి శ్రీధర్ రెడ్డి, ఎద్దుల దొడ్డి విజయ్ రెడ్డి, వైఎస్ఆర్సిపి ఐ టి విభాగం నియోజకవర్గ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ 37 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ఆదోనిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలనే ప్రజల డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది. ఈ డిమాండ్‌కు మద్దతుగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్ సీపీ) నేతలు, కార్యకర్తలు ఉద్యమ బాట పట్టారు. ఆదోని జిల్లాగా ప్రకటించాలంటూ గత 37 రోజులుగా కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు ప్రజా ఉద్యమంగా మారాయి ఆదోని ప్రాంతానికి ఉన్న చారిత్రక, భౌగోళిక, ఆర్థిక ప్రాధాన్యతను గుర్తించి ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను వారు బలంగా వినిపించారు.

# తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మ్యాథమెటిక్స్ డే




**తుగ్గలి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** మండల కేంద్రమైన తుగ్గలి లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అగస్టీన్ గారి ఆధ్వర్యంలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం పురస్కరించుకొని తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ మ్యాథమెటిక్స్ రోజు ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ దినోత్సవాన్ని ప్రఖ్యాత భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గారి జ్ఞాపకార్థం ఆయన పుట్టినరోజున నిర్వహిస్తారు ఈ దినోత్సవం ముఖ్యంగా ప్రజల్లో యువతలో గణితం పట్ల ఆసక్తి శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడం మరియు దేశ ఆర్థిక అభివృద్ధిలో గణితం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయడమని జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్ గౌడ్, చందు నాయక్, గంగ దేవి, రాము, నారాయణ, అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పేదలకు అన్నదానం చేసిన వైస్సార్సీపీ జిల్లా నాయకులు జోగాడ.



**పాలకొల్లు ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 22.:** పేదల పెన్నిధి మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో పాలకొల్లు రాజీవ్ నగర్ లో గల పేదలకు ఆదివారం రాత్రి అన్నదానం చేసారు. ఈ కార్యక్రమంలో వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు వీరా మల్లికార్జునుడు తదితరులు పాల్గొన్నారు..

# పోలియో రహిత సమాజమే లక్ష్యం

### గౌరీదేవిపేట పిహెచ్‌సి వైద్యాధికారులు డా.శ్రీదేవి,డా.దేవినాగ్

### -గౌరీదేవిపేట పిహెచ్‌సి పరిధిలో

### ముమ్మరంగా ఇంటింటికీ 'పల్స్ పోలియో' సర్వే



**ఎటపాక,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :**దేశాన్ని పోలియో మహమ్మారి నుండి శాశ్వతంగా విముక్తి చేయడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో డ్రైవ్ ఉధృతంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో భాగంగా ఎటపాక మండలం గౌరీదేవిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గ్రామాల్లో వైద్య సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారు.డిసెంబర్ 21న బూత్‌లలో పోలియో చుక్కల పంపిణీ విజయవంతంగా ముగిసిన అనంతరం,సోమవారం నుండి (డిసెంబర్ 22-24 వరకు) ఇంటింటికీ సర్వే కార్యక్రమాన్ని చేపట్టారు.గౌరీదేవిపేట వైద్య అధికారులు డాక్టర్ శ్రీదేవి,డాక్టర్ దేవినాగ్ పర్యవేక్షణలో, ప్రత్యేక బృందాలు ప్రతి గడపను తడుతున్నాయి.వైద్య అధికారులు కీలక సూచనలు చేశారు.ఆదివారం బూత్‌లకు రాలేకపోయిన చిన్నారులను గుర్తించి, వారికి పోలియో చుక్కలు వేయడమే ఈ డ్రైవ్ ముఖ్య ఉద్దేశ్యం చిన్నారుల ఆరోగ్యమే మన బాధ్యత అని పేర్కొన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ఐదేళ్ల లోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి.గతంలో వేయించినా ఇది అదనపు రక్షణ కవచం లాంటిది, కాబట్టి గతంలో వేయించినా ఇప్పుడు మళ్లీ వేయించాలని స్పష్టం చేశారు.ప్రత్యేక బృందాల ద్వారా ఇంటింటికీ వెళుతూ,ఎవరూ మిగిలిపోకూడదనే లక్ష్యంతో వైద్య సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారని తెలిపారు."మన దేశం పోలియో రహితంగా కొనసాగాలంటే ప్రతి తల్లిదండ్రులు తమ బాధ్యతగా భావించి చిన్నారులకు చుక్కలు వేయించాలి. మీ ఇంటికి వచ్చే వైద్య సిబ్బందికి సహకరించి,పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయండి అని"వైద్య అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు మరియు ఆరోగ్య శాఖ సిబ్బంది చురుగ్గా పాల్గొన్నారు.

# లంగుపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి పోటీలో వారబోయిన సాంబమూర్తి.



**అనంతగిరి మండలం. డిసెంబర్22. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. లంగుపర్తి గ్రామపంచాయతీ తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షుడు వారబోయిన సాంబమూర్తి లంగుపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు కమిటీ ఒక ప్రకటన విడుదల చేసింది. స్థానిక యువకుడు సమస్యల మీద అవగాహన ఉన్న ఏకైక వ్యక్తి సాంబమూర్తి అనేగుర్తించి కమిటీ ఈ నిర్ణయం తీసుకుందని కమిటీ నిర్ణయం.ప్రజల ఆమోదముతో సాంబ సర్పంచ్ పోటీలో ఉంటారని స్పష్టం చేశారు

# "కరెంటోళ్ల జనబాట"కు ఏపీఎస్పీడీసీఎల్ శ్రీకారం

### - : నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయాలి

### - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, డిసెంబర్ 22 :(ప్రజాజ్యోతి ప్రతినిధి) :** - విద్యుత్ వినియోగదారుల సమస్యలకు సత్వర పరిష్కారం అందించాలనే లక్ష్యంతో ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) "కరెంటోళ్ల జనబాట" పేరిట మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం ఏపీఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో "కరెంటోళ్ల జనబాట" పోస్టర్ లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.- ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా చేయడమే ధ్యేయంగా కరెంటోళ్ల జనబాట కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం, శుక్రవారం విద్యుత్ శాఖలో కింది స్థాయి ఉద్యోగుల నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటించాలని, 11 కేవీ లైన్లు, ఎల్టి లైన్లు, వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన, క్రిందకు వేలాడే విద్యుత్ తీగలను సరిచేయడం, వాలిపోయే స్థితిలో ఉన్న విద్యు త్ స్తంభాల గుర్తింపు, మార్పు చేపట్టడం చేయాలన్నారు. త క్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫా ర్మర్ దిన్నెల ఎత్తును పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు, పాఠ శాలలు, అంగన్వాడీ ప్రాంగ ణాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం చేయాలని, ఫలితంగా వినియో గదారులకు నాణ్యమైన, నిరం తరాయ విద్యుత్ సరఫరా సా ధ్యమవుతుందని తెలిపారు. రూఫ్ టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం %ఒ% స్మార్ట్ మీటర్లపై అవగాహన కల్పించా లన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ఈ మాట్లాడుతూ శేషాద్రి శేఖర్ మాట్లా డుతూ క్షేత్రస్థాయిలో సమస్యలను గుర్తించడంతో పాటు విద్యు త్ చౌర్యాన్ని అరికట్టేందుకు కూడా కరెంటోళ్ల జనబాట కార్య క్రమం దోహదపడనుందని పేర్కొన్నారు. ప్రతి సోమ వారం ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు డయల్ యువర్ సీఎండీ (8977716661)కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని, ప్రతి సోమవారం ఉదయం 8:30 గం టల నుంచి 9:30 గంటల వరకు డయల్ యువర్ ఎస్ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యుత్ సమ స్యలకు టోల్ ఫ్రీ నెంబర్ 1912 లేదా 1800 425 1553 33ను ఉపయోగించుకోవాలన్నారు. ఇంధనం పొదుపు చేద్దాం.. భావితరాలకు వెలుగునిద్దామన్నారు. ఈ కార్యక్రమ ంలో ఏపీఎస్పీడీసీఎల్ డీఈఈ, ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.



# వయస్సును జయించిన 'అద్భుతమైన భారతీయుడు' పవర్ లిఫ్టర్ శంకర్రావుకు జాతీయ రికార్డు!





### -బైపాస్ సర్జరీని లెక్కచేయక 4 స్వర్ణ పతకాలు

### -'ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్'లో స్థానం సంపాదించిన విశ్రాంత అధికారి శంకర్రావు

### -క్రీడాకారులను అభినందించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**ఎటపాక,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** సంకల్పం ఉంటే వయస్సు కేవలం ఒక సంఖ్య మాత్రమే అని నిరూపిస్తున్నారు భద్రాచలానికి చెందిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టర్, విశ్రాంత ఎస్‌బిఐ అధికారి డి.వి.శంకర్రావు. 73 ఏళ్ల వయస్సులో, బైపాస్ సర్జరీ జరిగినప్పటికీ దానిని లెక్కచేయకుండా కేరళలో జరిగిన జాతీయ స్థాయి పోటీలలో నాలుగు బంగారు పతకాలు సాధించి అందరినీ ఆశ్చర్యపరిచారు.ఆయన ప్రతిభను గుర్తించిన ప్రఖ్యాత "ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్" సంస్థ ఆయనకు " ఇన్‌క్రెడిబుల్ ఇండియన్ " పురస్కారాన్ని ప్రకటించింది.జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ చేతుల మీదుగా శంకర్రావు ఈ రికార్డుకు సంబంధించిన ఫోటో ఫ్రేమ్ మరియు మెడల్‌ను స్వీకరించారు.కలెక్టర్ మాట్లాడుతూ,శంకర్రావు పట్టుదల నేటి యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.గతంలో శంకర్రావు "బెస్ట్ ఆఫ్ ఇండియా" రికార్డును కూడా అందుకున్న విషయం విదితమే.సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుల జైత్రయాత్ర..భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జి.వి. రామిరెడ్డి శిక్షణలో రాటుదేలిన క్రీడాకారులు ఇటీవల రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటారు.ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.అభినందనలు అందుకున్న వారిలో డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, భోగాల వీరారెడ్డి, మహంతి వెంకట కృష్ణాజి, కోమండ్ల వేణు, పి. రామకృష్ణ, మామిడి భూమిక, డి. మేఘనా చౌదరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్ రామిరెడ్డితో పాటు పలువురు క్రీడాభిమానులు పాల్గొన్నారు. భద్రాచలం కీర్తిని జాతీయ స్థాయికి తీసుకెళ్లిన శంకర్రావుపై పట్టణ ప్రజలు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

# సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయండి


### S.A. చిన్న రహిమాన్

**ప్యాపిలి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** గత మూడు సంవత్సరాల కాలంలో పోరాటాలను సమీక్షించుకొని రాబోవు కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సమాయత్తం అయ్యేందుకు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిల భారత మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్య చరణకు కార్మికులను ఉద్యోగులను ప్రజలను ఐక్యం చేయడం జరుగుతుందని కావున మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఆవరణములో సిఐటియు ఆధ్వర్యంలో వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు ప్యాపిలి మండలం ప్రధాన కార్యదర్శి %వా.ూా%. చిన్న రహిమాన్, అధ్యక్షులు రామాంజనేయులు, ఉపాధ్యక్షులు నెట్టికల్లు, ఇలియాజ్ వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రకటించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను కేరళ రాష్ట్రంలో అమలు చేయబోమని కార్మిక మంత్రి మరియు కేరళ ముఖ్యమంత్రి బహిరంగ ప్రకటించడం సంతోషకరమని సిపిఎం నాయకత్వంలోని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం తరపున ధన్యవాదాలు తెలిపారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్సరాల కాలంగా కార్మికులను న యబానిసలుగా చేసే విధానాలను అమలు చేస్తున్న దని దానికి మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వంత పాడడం తప్ప కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాలరాశి కేవలం పెట్టుబడిదారులకు కార్పొరేటర్లకు ప్రయోజనాలు కలిగే విధంగా చట్టాలలో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని అదే విధంగా ప్రపంచ దేశాలన్నీ అమలు చేస్తున్నటువంటి ఎనిమిది గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి మనదేశంలో మాత్రం 13 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి సిద్ధపడటం చూస్తుంటే మోడీ కార్మిక వర్గ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని వారన్నారు. కార్మికుల యొక్క శ్రమను అధి కారికంగా పెట్టుబడిదారులకు కార్పొరేటర్లకు దోచిపెట్టడం తప్ప మరొకటి కాదన్నారు. మరో ప్రక్క బిఎస్ఎన్ఎల్, రైల్వే రక్షణ, ఎల్ఐసి ,పోస్టల్, బ్యాంకులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు కారు చౌకగా అప్పజెప్పడం ఉ ద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం దుర్మార్గం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏకపక్ష నిరంకుశా విధానాలతో కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు అనే ఇబ్బం దులు ఎదురవుతున్నాయి అన్నారు వారు చేసే దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కనువిప్పు కలిగే విధంగా పోరాటాలు ఉధృతం చేస్తామని వారు అన్నారు. నాల్గవ తేదీ మహాసభల అనంతరం విశాఖపట్నంలో లక్షలాది మంది కార్మికుల ఉద్యోగులతో భారీ బహిరంగ సభ జరిపి ప్రభుత్వానికి ఒక హెచ్చరికగా పంపించేలా కార్మిక వర్గం సత్తా చాటుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాగేంద్ర రవి ఖాదర్ హనుమంతు రాఘవేంద్ర జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మిగనూరు జిల్లా సాధన ఉద్యమం ఉధృతం - జేఏసి

**డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** ఎమ్మిగనూరు ను జిల్లా కేంద్రం ఏర్పాటు చేయాలి అని విద్యార్థి, యువజన, ప్రజాసంఘాలు ర్యాలీ, ఎమ్మిగనూరు సోమప్ప కూడలి లో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలిపారు.ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ప్రకటించాలని, ఆదోని ప్రాంతాన్ని పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలని జేఏసీ నాయకులు యం.రంగయ్య, రాజేష్ , ఏ.సి దేవదానం, చార్లెష్ మాట్లాడుతూ ఆదోని కి వ్యతిరేకించడం లేదు కానీ ఎమ్మిగనూరు ప్రాంతం కూడా అభివృద్ధి చేయాలని జిల్లాగా ఏమ్మిగనూరు ను ప్రకటించాలని ఇక్కడ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎమ్మిగనూరు అన్ని రకాల వారిని శాంతికి నిలయం వేల ఎకరాలు వ్యవసాయ సాగు భూములు ఉన్న ప్రాంతం నిరతరం త్రాగునీరు కలిగిన ప్రాంతం ప్రక్కనే తుంగభద్ర నది తీరం కలిగిన ప్రాంతం అన్ని మతాలకు ,కులాలకు అన్నదమ్ములుగా ఆత్మీయత కలిగిన ప్రాంతము మన ఏమ్మిగనూరు అని తెలిపారు. ఎమ్మిగనూరు ప్రాంతం ని అనుకుని ఉన్న మంత్రాలయం,పత్తికొండ,ఆదోని కోడుమూరు వంటి నియోజక వర్గాలు అనుకోని మద్యలో ఉన్న ప్రాంతం ఉన్న ఈ నియోజక వర్గంలోని ఉన్న గ్రామాల్లో ఉన్న ప్రజలు నిత్యం వలసలకు బొంబాయి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నై,గుంటూరు వంటి ప్రాంతాలకు వలసలు వెళుతుంటారు. అన్ని ప్రాంతాలకు మధ్యలో ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇక్కడే అందరికీ ఉపాధి దొరుకుతుంది వలసలను నివారణ చేయవచ్చు జిల్లా కేంద్రానికి అనువైన ప్రభుత్వ భూములు బనవాసి లో వేల ఎకరాలు ప్రభుత్వ భూములు ఉన్నాయి. ఈ ప్రాంతంలో జాతీయ,రాష్ట్ర విద్యా కేంద్రాలు ఉన్నాయి ఇప్పటికీ ఈ ప్రాంతం ఎడ్యుకేషనల్ హబ్ గా ఉంది. ఈ ప్రాంతంలో అనేక మంది చేనేతనను నమ్ముకొని చేనేతలు నివసిస్తున్నారు కానీ వారికి ఉపాధి లేక వారు నేత నేసిన వస్త్రాలకు స్పందన తగ్గిపోవడం వలన ఎక్కడో ఉన్న గద్వాల,సిరిసిల్ల వంటి వస్త్రాలకు బ్రాండ్ సంపాదించుకొంటున్నారు ఎమ్మిగనూరు జిల్లా చేయడం ద్వారా ఇదే బ్రాండ్ తో దేశ




విదేశాలకు వస్త్ర వ్యాపారంగం కు ఆదరణ ఏర్పడుతుంది అని ఇక్కడ ఉన్న చేనేత కార్మికులకు ఉపాధి దొరుకుతుంది అని తెలిపారు. త్రాగునీరు పుష్కలంగా ఉన్నాయి జిల్లా చేయడం ద్వారా ఇక్కడ ప్రాంత రైతాంగానికి ఆర్డియస్ కుడి కాలువ ద్వారా వ్యవసాయ సాగు నీరు కూడా అందుతుంది. అలాగే ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే పక్కనే ఉన్నా మంత్రాలయం దేవస్థానం ఉన్నందున దేశంలో ఉండే అనేక భక్తులు వస్తుంటారు వెళుతుంటారు కానీ వారికి అన్ని రకాలు గా ఒక మహా నగరంగా ఏర్పాటు అవుతుంది అంతేకాక ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం చేయడం ద్వారా ఆదోని ను పారిశ్రామికంగా అభివృద్ధి చెంది రెండు ప్రాంతాల మధ్య ప్రభుత్వ కార్యాలయులు ఏర్పాటు చేయడం ద్వారా రాబోయే రోజులలో ఎమ్మిగనూరు, ఆదోని జంట నగరలుగా అభివృద్ధి అవుతాయి అన్నారు. అలాగే వెనుకబడిన ఆలూరులో వేదవతి ప్రాజెక్ట్ నిర్మించి రైతాంగం కు లక్షల ఎకరాలు నీరు అందించాలి పత్తికొండ లో రాష్ట్ర స్థాయిలో వాణిజ్య వ్యాపార రంగం అభివృద్ధి చేస్తే ఈ ఐదు ప్రాంతలు అభివృద్ధి అవుతాయి.రాష్ట్ర ప్రభుత్వం ఎమ్మిగనూరు ప్రజల ఆకాంక్షను పరిగణలోకి ఎమ్మిగనూరు జిల్లా కేంద్రంతో పాటు ప్రక్కన ఉన్న ఆదోని, మంత్రాలయం, పత్తికొండ, ఆలూరు అభివృద్ధి చేయాలని. అలాగే ఇక్కడ ఉన్న ప్రజా ప్రతినిధులు ఆదోని కోసం అడుగుతున్నారు తప్పు లేదు కానీ ఈ ప్రాంతం అభివృద్ధి కోసం కూడా చొరవ చూపాలి అని విద్యార్థీ, యువజన,ప్రజాసంఘాలు గా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు , ఈ కార్యక్రమంలో నాయకులు చార్లెస్,స్వామి,రాము, రాజోలెప్ప, నాని,గోవింద్,లక్ష్మీనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## యుటిఎఫ్ జిల్లా కమిటీలో బద్వేల్ కు సముచిత స్థానం



### జిల్లా కార్యదర్శిగా కె.సుధాకర్
### ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ గా టి.శివ ప్రసాద్
### అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా క్రిస్టఫర్ ఎన్నిక

**గోపవరం డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్) :** మైదుకూరు పట్టణంలోని డిసిఎల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కౌన్సిల్ సమావేశాలలో జిల్లా కమిటీ ఎన్నికలలో బద్వేల్ కు సముచిత స్థానం లభించింది. బద్వేలు ప్రాంతం నుండి జిల్లా అధ్యక్షులుగా మాదన విజయ కుమార్ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శిగా బద్వేల్ పట్టణంలోని గుప్తానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కేతగాని సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ గా బద్వేల్ మండలం లోని రాంనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి.శివప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా గోపవరం మండలం రాధాకృష్ణ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పి.ఎస్.హెచ్.ఎం పనిచేస్తున్న వీరదాసరి క్రిస్టఫర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ రంగంలో వీరు చేస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా కమిటీలో చోటు లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేస్తున్న కృషికి యుటిఎఫ్ జిల్లా కమిటీ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.ఉపాధ్యాయులకు ప్రభుత్వంనుండి రావలసిన సౌకర్యాలకోసం ఉపాధ్యాయులనుకూడగట్టిఉద్యమాలు చేపడతామన్నారు.

## నిరాధారమైన ఆరోపణలు చేస్తే చర్యలు తప్పవు



### మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి

**బద్వేల్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ పురపాలక సంఘం పైన గానీ, అధికారుల పైనగాని, నిరాధారమైన, అసత్య ఆరోపణలు , అవాస్తవ ప్రచారాలు చేయడం మరియు పురపాలక సంఘ ప్రతిష్ఠకు భంగం కలిగించేవిగా పోస్టులు పెడితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

## శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు







**రాయచోటి, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి లోని శ్రీ సాయి ఇం జినీరింగ్ కళాశాలలో సోమవారం నాడు జాతీయ గణిత దినోత్స వంను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ప్రఖ్యాత గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరి ంచుకొని ఈ వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి శ్రీ సాయి విద్యాసంస్థల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఆయనతో పాటు అధ్యాపకులు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కార్యక్రమాన్ని ప్రారం భించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, 1887లో తమిళనాడులోని ఈరోడ్‌లో జన్మించిన శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రానికి చేసిన సేవలను గుర్తించి ప్రతి సంవత్సరం డిసెంబర్ 22న జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నట్లు తెలిపారు. రామానుజన్‌ను “అనంతాన్ని తెలిసిన వ్యక్తి”గా ప్రపంచం గుర్తిస్తోందని పేర్కొన్నారు.పేద కుటుంబంలో జన్మించినప్పటికీ త్రికోణమితి, ప్రధాన సంఖ్యలు, జ్యామితి వంటి అంశాల్లో విశేషమైన పరిశోధనలు చేసి భావితరాలకు అమూల్యమైన విద్యా సంపదను అందించారని కొనియాడారు. చదువుకు పేదరికం అడ్డుకాదని ఆయన జీవితం స్పష్టంగా నిరూపించిందన్నారు.గణితంపై పట్టు సాధిస్తే ఉద్యోగ అవకాశాలు మరింత సులభతరమవుతాయని పేర్కొంటూ, విద్యార్థులు నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఈ సందర్భంగా గణిత విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినీ విద్యార్థులకు జ్ఞాపికలు మరియు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. బాలాజీ, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకట రమణ, సైన్స్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ ఎన్. నాగేంద్ర, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక

### - : ఎంపికైన మోడల్ సోలార్ గ్రామాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేపట్టాలి
### - : జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి ప్రతి నిధి):** – పీఎం సూర్య ఘర్ కింద జిల్లాలో 5 మోడల్ సోలార్ గ్రామాలు ఎంపిక చేయడం జరిగిందని, ఎంపికైన మోడల్ సోలార్ గ్రామాల్లో రేపటి నుంచి సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా కలెక్టర్ గారి అధ్యక్షతన పీఎం సూర్య ఘర్ పథకం అమలుపై జిల్లా స్థాయి సమావేశం (డి.ఎల్.సి) నిర్వహించారు.– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చైర్మన్ గా, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ కన్వీనర్ గా, సభ్యులుగా జెడ్పి సిఈఓ, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి, డిపిఓ, డీఆర్డీఏ పిడి, నెడ్ క్యాప్ జోనల్ మేనేజర్, ఎల్డిఎంలు పీఎం సూర్య ఘర్ పథకం అమలు కోసం కమిటీ సభ్యులుగా ఎంపిక చేయడం జరిగింది.

– అనంతపురము జిల్లాలో మోడల్ సోలార్ గ్రామాలుగా రాప్తాడు, నార్పల, యాడికి, ఉరవకొండ, కంబదూరు



ఎంపిక చేయడం జరిగింది. మోడల్ సోలార్ గ్రామాలులో గ్రామానికి అవసరమైన మొత్తం విద్యుత్ అవసరాలు, పునరుత్పాదక ఇంధన వనరుల ద్వారా పూర్తిగా తీర్చబడతాయి. 5000 కంటే ఎక్కువ జనాభా కలిగి ఉండి ఎంపిక చేసిన గ్రామాలలో 6 నెలల కాలంలో సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు పరస్పరం పోటీ పడాలని, పోటీ విజయవంతంగా పూర్తయిన అనంతరం మోడల్ గ్రామానికి రూ.1 కోటి కేంద్ర ఆర్థిక సహాయం, ప్రోత్సాహకంను భారత ప్రభుత్వము %-% నూతన మరియు పునరుత్పాదక ఇంధన మంత్రిత్వ శాఖ విడుదల చేస్తుంది. ఇందుకు సంబంధించి సోలార్ ప్యానల్స్ ఏర్పాటుకు ఆయా గ్రామాల్లో మొబిలైజేషన్ కార్యక్రమం నిర్వహించాలని, సంబంధిత గ్రామ పంచాయితీలు / సహకార సంఘాలు / స్వయం సహాయక సంఘాలు ( ప్రజలను చైతన్యపరచాలని, గ్రామంలో పునరుత్పాదక ఇంధన వినియోగాన్ని గరిష్ట స్థాయికి తీసుకెళ్లేందుకు భాగస్వాములు అవ్వాలన్నారు. ఈ క్రమంలో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజ్లీ యోజన స్వీకరణను ప్రోత్సహించడం ద్వారా గ్రామంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని విస్తరించేందుకు కృషి చేయాలన్నారు. ఎంపిక చేసిన మోడల్ సోలార్ గ్రామాల్లో మెటీరియల్ సరఫరా ప్రధాన సమస్యని, ఇందులో సమస్య లేకుండా చూడాలన్నారు. ఎంపిక చేసిన గ్రామాల్లో సోలార్ ప్యానల్స్ ఏర్పాటు విషయమై ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేయాలని, ప్రతివారం పీఎం సూర్య ఘర్ పై సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు.– ఈ సమావేశంలో ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, నెడ్ క్యాప్ పిడి శివ శంకర్, ఎల్డిఎం నరేష్ రెడ్డి, జెడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాపరెడ్డి, డిపిఓ నాగరాజునాయుడు, డీఆర్డీఏ పిడి శైలజ, ఏపీఎస్పీడీసీఎల్ ఏఈ మహబూబ్ భాష, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ టీచర్లకు 5జీ స్మార్ట్ ఫోన్లు పంపిణీ



**డోన్ ప్రజా జ్యోతి :** పట్టణంలోని 2వ వార్డు వెంకటాచలం ఫంక్షన్ హాల్‌లో అంగన్వాడీ టీచర్లకు 5జీ స్మార్ట్ మొబైల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొని అంగన్వాడీ టీచర్లకు 5జీ మొబైల్ ఫోన్లను అందజేశారు.అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈ 5జీ మొబైల్ ఫోన్లను అందజేసినట్లు ఎమ్మెల్యే కోట్ల తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థ వంతంగా వినియోగించి సామాన్యులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నామని పేర్కొన్నారు.అంగన్వాడీ టీచర్లు చిన్నారుల సంక్షేమ విషయంలో మ రింత బాధ్యతతో వ్యవహరించాలని ఎమ్మెల్యే సూచించారు. అలాగే అంగన్వాడీ భవనాల్లో మౌలిక సదుపాయాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని సకాలంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, ఏవైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

## గ్రంథాలయంలో 13వ జాతీయ గణిత దినోత్సవం




**అనంతసాగరం డిసెంబర్ 22, ప్రజా జ్యోతి న్యూస్:**గణితం అన్ని శాస్త్రాలకు తల్లి వంటిదని, గణిత శాస్త్రం లేకుండా ప్రపంచం ఏ రంగంలోనూ ముందంజ వేయలేదని, దైనందిన సమస్యల పరిష్కారానికి గణితం ఎంతో ఉపయోగపడుతుందని, శాస్త్ర సాంకేతిక రంగాలలో ఎక్కడ ఏ పరిశోధనకైనా గణితమే ప్రాధాన్యం వహిస్తుందని అనంతసాగరం గ్రంథ బాండా నారాయణ పేర్కొన్నారు. సోమవారం నాడు 13వ జాతీయ గణిత దినోత్సవం అని పురస్కరించుకొని ప్రముఖ భారతీయ గణిత శాస్త్ర వేత్త శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం రామానుజన్ గారి జీవిత విశేషాలు గణిత శాస్త్రంలో ఆయన సాధించిన విజయాలను వివరించడం జరిగింది 1962లో రామానుజన్ సేవలకు గుర్తుగా భారత ప్రభుత్వం తపాలా బిళ్ళను విడుదల చేసిందని, ఆయన 125వ జయంతి సందర్భంగా 2012 సంవత్సరాన్ని జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించిందని అప్పటినుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 22వ తేదీని జాతీయ గణిత దినోత్సవంగా జరుపుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ రోజున దేశవ్యాప్తంగా పాఠశాలలో విశ్వవిద్యాలయాల్లో పలంశాలలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేస్తారని తెలిపారు.

## గురుంగుంపు తాండలో డా. ఐ. శివా నాయక్‌కు ఘన సన్మానం



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి :** చింతకొమ్మదిన్నె మండలం గురుంగుంపు తాండలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం ఆధ్వర్యంలో బంజారా సంఘ నాయకులు, బీజేపీ రాష్ట్ర ఎస్టీ మోర్చా కార్యదర్శిగా ఎన్నికైన డాక్టర్ ఐ. శివా నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మత పెద్దలు పాల్గొని మండలంలోని గిరిజనులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించారు. ముఖ్యంగా గురుంగుంపు తాండకు ఇప్పటివరకు మునకప్రాంత ప్రత్యేక ఆవాసాల నిధులు అందలేదని స్థానిక నేతలు బుక్కె గోపి నాయక్, బుక్కె కృష్ణ నాయక్ డాక్టర్ శివా నాయక్ దృష్టికి తీసుకువచ్చారు.దీనికి స్పందించిన డాక్టర్ ఐ. శివా నాయక్ జిల్లా కలెక్టర్‌తో పాటు %జజూూ% అధికారులతో మాట్లాడి, సంబంధిత నిధులు త్వరలో అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మండల బంజారా నాయకులు మూడే బావాజీ నాయక్, మూడే వెంకట స్వామి నాయక్, బీడీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు పేరూరులో భంభం బాబా ధీక్షా కంకణాలు .

### శ్రీ శ్రీ సద్గురు భం కబీర్ కిరణ్ స్వాములవారి చేతులమీదుగా కంకణాలు ప్రదానం



**అనంతపురం :డిశంబరు 22(ఎం గంగాధర ప్రజాజ్యోతి ప్రతినిధి).**మైసూరు సర్వధర్మ పితాదిపతులు శ్రీ శ్రీ సద్గురు భం అన్వర్ బాబా సుపుత్రుడు భం శ్రీ కబీర్ కిరణ్ చేతుల మీదుగా సత్యసాయి జిల్లా రామగిరి మండలం లో హైస్కూలు క్రీడా ప్రాంగణం నందు స్వామివారి దీక్షాకంకణాలు భక్తులకు దీక్షాప్రదాణం చేస్తారని పేరూరు భం భం బాబా సేవాసమితి నిర్వాహకులు దుబ్బార్లపల్లి సుదాకర ‘ పేరూరు గందూడి ఆనంద్ పాళ్యం ‘అంజినరెడ్డి’ చెన్నంపల్లి గోపాలప్ప లు తెలియజేశారు రెండు తెలుగు రాష్ట్రాలనుండె కాక కర్నాటక నుండి కూడా పెద్దఎత్తున భంభం బాబా శాష్య భక్తాదులు ఇక్కడి వచ్చేస్తున్నారు వారి స్వామివారైన మైసూరు సర్వదర్మ పీఠాదిపతి శ్రి కబీర్ కిరణ్ స్వాములవారు అందరికి దర్శనం గురుపూజ అనంతం కంకణాలు ప్రదానం చేస్తారని ఎవ్వరూ కూ ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండ అన్ని ఎర్పాట్లు చేశామని వారు తెలీపారు ..

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లో కొనసాగించాలి సిపిఐ డిమాండు



**రామాపురం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** రామాపురం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి కత్తి సురేంద్ర, మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమీ లేదని సగటు వేతనం 240 కి తగ్గించిందని గత యూపీఏ ప్రభుత్వంలో చట్టాన్ని తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలు మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని ఈ చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం తెలిపారని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం తాసిల్దార్ వెంకటేశ్వర్ల కు వినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో పి ఆంజనేయులు ఎస్ షబీర్ , ఓబులేసు తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల మధ్య రవాణా సౌలభ్యం పెరిగి రైతులు, విద్యార్థులు,ప్రజలకు మేలు చేకూరేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.

క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.



**రాయచోటి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** రాయచోటి పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి, సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి గారిని పలువురిని కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు మంత్రి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు అధికారులు నాయకులు దుశాలవ, పుష్పగుచ్ఛమ్మలతో మంత్రి గారిని ఘనంగా సన్మానించారు.

## విజయవంతంగా గణిత దినోత్సవం వేడుకలు



**గోపవరం డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్) :**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బద్వేల్ నందు భారతీయ గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ గారి జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ గణిత దినోత్సవాన్ని పాఠశాల గణిత ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని%-%విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించేందుకు రంగవల్లులు, టిఎల్ఎం మేళా, క్విజ్, డ్రాయింగ్ వంటి వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు.అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు ఏ. రామయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గణిత దినోత్సవం వంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో తార్కిక ఆలోచనాశక్తి, సృజనాత్మకత మరియు గణితంపై ప్రేమను పెంపొందిస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయులందరూ గణిత ప్రాధాన్యతపై అవగాహన కల్పిస్తూ ప్రసంగించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థిని విద్యార్థులకు ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుఏ.రామయ్య ,ఇంటర్మీడియట్ ఇన్చార్జ్ ఈ. జకంయ్య, పాఠశాల స్టాఫ్ సెక్రటరీ జి. భారతి ల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం అందజేశారు అలాగే ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు డి.సి. సుబ్బారావు, జి. ప్రకాష్ రావు, కే. వెంకటేశ్వర్లు, ఎం. పాండురంగయ్య, ఎన్.వి. శేషారెడ్డి, ఎం. రెడ్డిలలిత, ఎం. రామసుబ్బయ్య, పి. ఆర్థర్, జె. విజయ భారతి, ఎస్. థామస్ ఫ్రాన్సిస్ బాబు, బి.వెంకటసుబ్బయ్య, వై. ఓబయ్య, ఇతర ఉపాధ్యాయనీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మా గ్రామాల మీద నుండి మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించండి...గ్రామస్థులు.

ఓబగానపల్లి,జెక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లి, గ్రామాలకు బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు.


గ్రీవెన్స్ డే సందర్భంగా తహసిల్దార్ బాలకిషన్ కు వినతి పత్రాన్ని అందజేసిన గ్రామల ప్రజలు.



**కంబదూరు డిసెంబర్:22(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలం లోని,ఓబగానపల్లి గ్రామం నుండి జెక్కిరెడ్డిపల్లి,కొత్తపల్లి గ్రామాల మీదుగా మండల కేంద్రానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ సోమవారం జరిగిన గ్రీవెన్స్ డే లో భాగంగా స్థానిక తహసీల్దార్ బాలకిషన్ కు వినతిపత్రాన్ని సమర్పించారు.ఈ విషయమై గతంలో అనేక మార్లు రాత పూర్వకంగా విన్నవించుకున్నపట్టికీ,ఇంతవరకు సమస్య పరిష్కారానికి నోచుకోలేదని వారు ఆ అధికారితో మొరపెట్టుకున్నారు.బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, దివ్యాంగులుమహిళలు,వృద్ధులు,రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని,కనుక ప్రజావసరాల దృష్ట్యా,సమస్య పరిష్కారానికోసం,సంబంధిత అధికారులకు సిఫారస్ చేసి,న్యాయం చేయాలని ఆ గ్రామాల ప్రజలు కోరారు.అదేవిధంగా గుంతలమయమైన రోడ్లకు మరమ్మత్తు పనులు చేసి,ప్రయాణానికి సుగమంగా ఉండుటకు తగు చర్యలు తీసుకోవాలని వారు విన్నవించుకొని,వినతిపత్రం లో కోరారు.ఓబగానపల్లి ముత్యాలప్ప,జెక్కిరెడ్డిపల్లి నాగభూషణ,మహాలింగ తదితరులు వినతిపత్రాన్ని సమర్పించినవారిలో ఉన్నారు.

# నకిలీ పత్రం కావాలా.. ఈ షాప్ లో దొరుకుతుంది

### నకిలీ పత్రాలతో బెంబెలుతున్న ప్రజలు







**పెద్దకడబూరు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ) :** మండలంలోని నకిలీ పత్రం కావాలంటే ప్రజలు ఈ షాపులో దొరుకుతుంది విషయంలోకి వెళ్తే మండల కేంద్రమైన ఉపేంద్ర జిరాక్స్ నెట్ సెంటర్లో రెవెన్యూ సంబంధించింది ఏ డాక్యుమెంట్ అయినా నకిలీ తయారవుతుంది అయితే ఉపేంద్ర అనే వ్యక్తి గతంలో వైసీపీ ప్రభుత్వంలో తాసిల్దార్ కార్యాలయం కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తూ ఉండేవాడు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ వ్యక్తి తాసిల్దార్ కార్యాలయంలో ఉంటే సంపాదించుకోలేమని తాసిల్దార్ ఆఫీస్ ఎదుటనే జిరాక్స్ నెట్ సెంటర్ ప్రారంభించడం జరిగింది. అయితే కొందరు నకిలీ పత్రాలు సృష్టించే కేటుగాళ్లు తనకు పరిచయమయ్యారు ఆ యొక్క నకిలీకేటుగాళ్లు ఉపేంద్రని రెవెన్యూ కార్యాలయంలో ఏ పత్రానికి ఏ స్టాంపు ఉంటుందో ఎవరు ఎలా సంతకం పెడతారో అని ఉపేంద్రని మచ్చిక చేసుకొని నకిలీ పత్రం తయారు చేయడానికి సిద్ధమయ్యారు ఈ విషయం కూటమి నాయకులు తెలుసుకొని సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినప్పటికీ తాసిల్దార్ కార్యాలయం సిబ్బంది ఎటువంటి చర్యలు తీసుకోలేదు దీనిని అలుసుగా తీసుకొని నకిలీ పత్రాలు సృష్టించే కేటుగాళ్లు మమ్మల్ని ఎవరు ఏమి చేస్తారు అనే ధైర్యంతో ఉపేంద్ర అనే వ్యక్తి సచివాలయ సిబ్బంది లాగిన్ తీసుకొని కొత్తరకం పత్రాలు సృష్టించడం నేర్చుకున్నాడు ఈ విషయం పెద్దకడబూరు సింగల్ విండో అధ్యక్షుడు మీసేవ ఆంజనేయులు గారు నకిలీ పత్రం ఆధారాలు తీసుకొని తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు ఫిర్యాదు చేసినప్పటికీ కూడా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోలేదు అయితే ఈ నకిలీ పత్రాల విషయం అక్కడ ఇక్కడ మాట మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర నాయకుడు రా దగ్గరికి పంచాయతీకి తీసుకెళ్లారు అయితే ఉపేంద్ర తప్పు జరిగింది ఇంకొకసారి ఇలాంటి తప్పు చేయను అంటూ టీడీపీ సీనియర్ నాయకుడు దగ్గర పంచాయతీకి పెట్టారు. ఆయన ఇంకొకసారి ఇలాంటి జరిగితే నీ మీద చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అయితే కుక్క తోక వంకర అన్నట్లు కేటుగాళ్లు మళ్లీ నకిలీ పత్రాలు సృష్టించడం మొదలుపెట్టాడు ఈ విషయంపై ఒక వ్యక్తి కలెక్టర్కు (%ా+=ా%) లో ద్వారా ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు చేసినప్పటికీ కూడా రెవెన్యూ అధికారులు యాక్షన్ తీసుకోలేదు అయితే గతంలో రెవెన్యూ కార్యాలయంలో పనిచేసిన ఉపేంద్ర వ్యక్తిని వెనకేసుకోవడం కార్యాలయం సిబ్బంది ఉన్నారని సిబ్బందికి ముడుపులు ముడుతున్నాయని అందుకనే ఉపేంద్ర ని చర్య తీసుకోవడం లేదని అదేవిధంగా ఉపేంద్ర తో పాటు ఇంకొక వ్యక్తి నకిలీ పత్రాలు సృష్టించడంలో వెనక ఉన్నాడని వారి మీద కూడా గతంలో ఫిర్యాదు చేసిన కూడా కార్యాలయపు సిబ్బంది చర్యలు తీసుకోలేదు అయితే నకిలీ పత్రాలు సృష్టిస్తున్న ఈ ఇద్దరు కేటుగాళ్ళ ను సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఆరోపిస్తున్నారు.

## జాతీయ గణిత దినోత్సవం-గణిత మాంత్రికుడు శ్రీనివాస రామానుజన్ జయంతి




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ న్యూస్ డిసెంబర్ 22 :** ఆళ్లగడ్డ మండలం కోటకందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల గణిత ఉపాధ్యాయుడు కిరణ్ మాట్లాడుతూ భారతీయ మేధస్సును ప్రపంచ వేదికపై అగ్రభాగాన నిలిపిన అపర గణిత మేధావి శ్రీనివాస రామానుజన్సంఖ్యల ప్రపంచంలో అజేయ శక్తి.ఎటువంటి అధికారిక ఉన్నత విద్య లేక పోయినా, తన అసాధారణ ప్రతిభతో 3,900ం గణిత సూత్రాలు ప్రపంచానికి అందించారు. ఆయన రూపొందించిన మోక్ తీట ఫంక్షన్స్ నేడు బ్లాక్ హెూల్స్ వంటి గూఢ రహస్యాలను అర్థం చేసుకోవడంలో శాస్త్రవేత్తలకు దారి చూపుతున్నాయన్నారు. నేటి తరం విద్యార్థులు రామానుజన్ను ఆదర్శంగా తీసుకుని నూతన ఆవిష్కరణలు, శాస్త్రీయ ఆలోచనలు వైపు అడుగులు వేయాలని అన్నారు.ఈ సందర్భంగా గణిత ఉపాధ్యాయుడు కి సహ ఉపాధ్యాయులు దృశ్శాలు-పూలమాలతో ఘనంగాసన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగేశ్వర్ రెడ్డి, కన్నయ్య నాగభూషణ్ రెడ్డి, సంజీవ రాయుడు, బుచ్చిబాబు, రామకృష్ణ పాల్గొన్నారు.

## దోమలను అంతరింప చేయడమే ప్రభుత్వ ధ్యేయం

సబ్ - యూనిట్, ఆఫీసర్ టి. నరసింహా రెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్) :** దోమలను అంతరింప చేయడమే ప్రభుత్వ ధ్యేయమని, మలేరియా సబ్ యూనిట్ అధికారి టి. నరసింహారెడ్డి అన్నారు. బద్వేల్ మండలం, తిప్పనపల్లె దళితవాడలో దాదాపు 300 ఇళ్లను సైపోనోత్రిన్ స్ప్రేయింగ్ చేశారు. డ్రైనేజీ కాలువలు ఇళ్లల్లో ప్రతి మూలలో స్ప్రేయింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ, గత రెండు వారాల నుండి ఆ గ్రామం పై ప్రత్యేక దృష్టి పెట్టి లార్వా, ఫీవర్ సర్వే చేయడం జరిగిందన్నారు. నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినకూడదన్నారు. పుటాయ పల్లెలో కూడా లార్వా ,ఫీవర్ సర్వే చేయడం జరిగిందన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ అధికారి వెంగయ్య మాట్లాడుతూ, సొంత వైద్యం ప్రమాదకరమన్నారు. మండలంలో ఎక్కడ అవసరమైతే అక్కడ మెడికల్ క్యాంపులను, ప్రజలకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. దోమల నివారణకు దోమతెరలు శ్రేయస్కరం అన్నారు. శుభ్రత పై ప్రతి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ ప్రభావతి, పల్స్ పోలియో సూపర్వైజర్ వీరి జనార్ధన్ రావు ,వైద్య సిబ్బంది ఏఎన్ఎం మల్లే శ్వరి, సచివాలయం సెక్రటరీ సుజాత , జయమ్మ, స్వరూప రాణిలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం: కలెక్టర్ వినోద్ కుమార్




**బాపట్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** విద్యార్థులు ఆరోగ్యంగా ఉండి, ఆహ్లాదకరమైన వాతావరణంలో చదువుకోవాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముస్తాబు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. సోమవారం బాపట్ల పట్టణం డీకే పాలెం మున్సిపల్ ప్రాథమికోన్నత పాఠశాలలో ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ రిబ్బన్ కత్తిరించి విద్యార్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, చిన్ననాటి నుంచే శుభ్రత, క్రమశిక్షణ అలవాట్లు పెంపొందితే విద్యార్థులు అనారోగ్యాలకు దూరంగా ఉంటారని అన్నారు. ఏకరూప దుస్తులు ధరించడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులు తరచూ రోగాల బారిన పడుతున్న దృష్ట్యా, వారి ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని వివరించారు. పాఠశాలల్లోనే కాకుండా ఇంటివద్ద కూడా ఇదే శుభ్రత, క్రమశిక్షణ కొనసాగించాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు, తరగతి నాయకులుగా ఎన్నికైన విద్యార్థులు మిగిలిన పిల్లలకు ఆదర్శంగా నిలవాలని, అలా చేస్తే ఎక్కువ శాతం ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని పేర్కొన్నారు. ముస్తాబు కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో శారీరక ఆరోగ్యం మాత్రమే కాకుండా మానసిక స్థైర్యం కూడా పెరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి. శ్రీనివాస్, ఆర్డీవో పి. గ్లోరియా, ఎంఈఓలు డి. శ్రీనివాస్,డి. ప్రసాద్ రావు, తహసిల్దార్ షాలిమా, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుత్తిలో గాంధీ చౌక్ వద్ద వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన



**గుత్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్:** మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్చడాన్ని నిరసిస్తూ సోమవారం గుత్తిలోని గాంధీ సర్కిల్ వద్ద సీపీఐ, సీపీఎం నేతలు ధర్నా చేపట్టారు. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన గాంధీజీ పేరును తొలగించడం దారుణమని నేతలు రామదాసు, రాజు, నిర్మల విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గాంధీజీ పేరును కొనసాగించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

# ప్రయాణికులు ఫుల్.. బస్సులు నిల్

### ప్రయాణికులతో కిక్కిరిసిన ప్రయాణ ప్రాంగణం
### గంటల తరబడి వేచి చూసినా రాని బస్సులు

**ప్యాపిలి డిసెంబర్ 22 ప్రజాజ్యోతి:** ప్యాపిలి పట్టణం లోగల ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉంటుంది, అనంతపురం,గుత్తి, బెంగళూరు, బనగానపల్లె, డోన్, కర్నూల్, గుంతకల్లు, పత్తికొండ లతో పాటు సుదూర ప్రాంతాలకు ఇక్కడి నుండి ప్రయాణికులు ప్రయాణించి తమ గమ్యస్థానాలను చేరుకుంటుంటారు, ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని అమలు పరచడంతో మహిళా ప్రయాణికులతో రద్దీ పెరిగింది, బస్సులు మాత్రం పెరిగిన దాఖలాలు లేవు, తమ గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయాణికులు, విద్యార్థులు గంటలపాటు బస్సుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది, అంత సమయం వేచి ఉన్నప్పటికీ బస్సు స్థానానికి రాకమునుపే ప్రయాణికులు అందులో ఎక్కి కూర్చోవడంతో స్టాప్ లోకి వచ్చే సమయానికి పూర్తిగా నిండిపోయి వస్తున్నాయి, కొన్ని బస్సులను ప్యాపిలి పట్టణం లోకి రాకుండా బైపాస్ లోనే నేరుగా వెళ్ళిపోతుండడం ప్రయాణికులను కాస్త ఇబ్బందికి గురవుతున్నారు, బస్టాండ్ మొత్తం ప్రయాణికులతో కిక్కిరిసిపోయి ఉండడం, బస్సులోకి ఎక్కేటప్పుడు వృద్ధులు, పిల్లలు ఇబ్బంది పడ్డారు, దాదాపు రెండు గంటల పాటు ప్రయాణికులు వేచి ఉన్న డోన్, గుత్తి వైపు వెళ్లే బస్సులు రాకపోవడంతో ప్రయాణికులు కాస్త అసహనానికి గురయ్యారు, మరి వీటి పైన సంబంధిత అధికారులు దృష్టి పెట్టి ప్రయాణికులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలను కల్పిస్తారా లేదా అని వేచి చూడాలి.అలాగే డోన్ డిపో వారు ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా డోన్ నుండి గుత్తి కి పల్లెవెలుగు బస్సు సర్వీస్ నడపాలి అని ప్యాపిలి పట్టణం ప్రజలు కోరుకుంటున్నారు (ప్రజాజ్యోతి )పత్రిక ద్వారా తెలియచేస్తున్నామున్నారు




# యుటిఎఫ్ జిల్లా కమిటీలో బద్వేల్ కు సముచిత స్థానం


### -జిల్లా కార్యదర్శిగా కె.సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ కన్వీనర్ గా టి.శివ ప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా వీరదాసరి క్రిస్టఫర్ ఎన్నిక.



**బద్వేల్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** మైదుకూరు పట్టణంలోని డిసిఎల్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్) జిల్లా కౌన్సిల్ సమావేశాలలో జిల్లా కమిటీ ఎన్నికలలో బద్వేల్ కు సముచిత స్థానం లభించింది. బద్వేలు ప్రాంతం నుండి జిల్లా అధ్యక్షులుగా మాదన విజయ కుమార్ ఎన్నిక కాగా, జిల్లా కార్యదర్శిగా బద్వేల్ పట్టణంలోని గుప్తానగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న కేతగాని సుధాకర్, ఐక్య ఉపాధ్యాయ పత్రిక జిల్లా కన్వీనర్ గా బద్వేల్ మండలం లోని రాంనగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న టి.శివప్రసాద్, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా గోపవరం మండలం రాధాకృష్ణ నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు పి.ఎస్.హెచ్.ఎం పనిచేస్తున్న వీరదాసరి క్రిస్టఫర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యాయ రంగంలో వీరు చేస్తున్న సేవలకు గుర్తింపుగా జిల్లా కమిటీలో చోటు లభించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము చేస్తున్న కృషికి యుటిఎఫ్ జిల్లా కమిటీ గుర్తింపు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులకు ప్రభుత్వం నుండి రావలసిన సౌకర్యాల కోసం ఉపాధ్యాయులను కూడగట్టి ఉద్యమాలు చేపడతామన్నారు.

# బోయ గుడిసె కృష్ణమ్మ కి కర్నూలు జిల్లా టిడిపి అధ్యక్షులుగా నియమించి నందుకు బివిఎస్ సంఘం తరపున హర్షం వ్యక్తం చేసిన

### బోయ వాల్మీకి సమితి (బివిఎస్ )రాష్ట్ర అధ్యక్షులు మారెళ్ళ అంజి



**తుగ్గలి డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి) :** బోయ వాల్మీకి సమితి బివీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మారెల్లా అంజి మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు మరియు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆదేశాల మేరకు శ్రీ అది గుడిసె కృష్ణమ్మ గారిని టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షులుగా నియమించడం బోయ వాల్మీకి సమితి రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బివీఎస్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు చక్రల శ్రీను, ఆదోని టౌన్ అధ్యక్షుడు రాజేష్, పత్తికొండ మండల అధ్యక్షుడు కనకదిన్నె వీరన్న, ఎమ్మిగనూరు అధ్యక్షులు రాముడు తదితరులు పాల్గొన్నారు

# హిజాబ్ అంశంపై బీహార్ సీఎం వ్యాఖ్యలకు వ్యతిరేకంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 22 :** బీహార్ ముఖ్యమంత్రి హిజాబ్‌కు సంబంధించిన వ్యాఖ్యలు ముస్లిం సమాజ భావోద్వేగాలను దెబ్బతీయడమే కాకుండా, భారత రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ హక్కులపై ప్రశ్నార్థకంగా మారాయని నిరసనకారులు తెలిపారు. ఈ నేపథ్యంలో జాయింట్ అక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బర్గోడ్ల హుస్సేన్ భాష, నంద్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ వెస్లీ, మాల మహానాడు బక్కవాళ్ళ చంద్రశేఖర్,, సెక్రటరీ చక్రవర్తి రజకుల సంఘం ఆమదాల రమణ,నూర్ భాషా సంఘం నాయకులు మస్తాన్ , జేఏసీ కమిటీ సభ్యులు బైక్ మెకానిక్ నూర్ భాషా,హుస్సేన్ మజీద్ మౌజన్న హుస్సేన్ భాష మరియు మహిళలతో ఈరోజు ఒక శాంతియుత ధర్నా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ ధర్నాలో ఎస్ డి పి ఐ వైస్ ప్రెసిడెంట్ అబ్దుల్ కలాం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి ముఖ్యమంత్రిలు ఉండకూడదు వెంటనే సస్పెండ్ చేయాలని ఎస్ డి పి ఐ పార్టీ డిమాండ్ చేశారు. నాయకులు, వివిధ మత సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని తమ సంఘీభావాన్ని ప్రకటించారు. అన్ని మతాలు, వర్గాలు ఐక్యంగా పాల్గొనడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అదేవిధంగా ఆళ్లగడ్డ ఎస్ డి పి ఐ అసెంబ్లీ ముక్తార్ మాట్లాడుతూ ఇటువంటి రాష్ట్ర సీఎం మాట్లాడుతూ సిగ్గుచేటు అని, దేశం తల దించుకునేలా సిగ్గుచేటుని మండిపడ్డారు. ఇతర సంఘ నాయకులు మాట్లాడుతూ, హిజాబ్ అనేది ఒక మతాచారం మాత్రమే కాకుండా మహిళ గౌరవం, వ్యక్తిగత స్వేచ్ఛకు ప్రతీక అని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రజాప్రతినిధులు బాధ్యతాయుతంగా మాట్లాడాలని, మత విశ్వాసాలపై అనవసర వ్యాఖ్యలు చేయడం సమాజంలో విభేదాలను పెంచుతుందని హెచ్చరించారు.భారత రాజ్యాంగం హామీ ఇచ్చిన మత స్వేచ్ఛ, వ్యక్తిగత హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని నిరసనకారులు డిమాండ్ చేశారు. హిజాబ్‌పై ఎలాంటి వివక్షను సహించబోమని, అవసరమైతే ప్రజాస్వామ్య పద్ధతుల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ ధర్నా పూర్తిగా శాంతియుతంగా, క్రమశిక్షణతో కొనసాగింది. ప్లకార్డులు, నినాదాల ద్వారా “హిజాబ్ మా హక్కు”, “మత స్వేచ్ఛను కాపాడండి”, “స్త్రీ ఎంపికను గౌరవించండి” అనే సందేశాన్ని ప్రభుత్వానికి మరియు ప్రజలకు బలంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్టిపిఐ జిల్లా సెక్రటరీ టీ.కరిముల్లా, అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ ఫక్రుద్దీన్, అసెంబ్లీ లీడర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి కార్యకర్త మృతి.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 22 :** రుద్రవరంలోనిదళిత కాలనీ కి చెందిన వైఎస్ఆర్సిపి కార్యకర్తగంగుల కుటుంబ వీరాభిమానినందవరం రాముడు( టైలర్)(63 ) ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న వైయస్సార్సీపి సీనియర్ నాయకులు ఆళ్లగడ్డ మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ గంధం వీర రాఘవరెడ్డి మృతుని ఇంటి దగ్గరకు వెళ్లి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తురాముడు మృతి పార్టీకి తీరని లోటు అన్నారు. నివాళులర్పించిన నాయకులు సాగునీటి సంఘం మాజీఅధ్యక్షులు కొల్లం పుల్లయ్య. ఎంపీపీ మబ్బు బాలస్వామి, నాయకులు కొల్లం కేసినరసింహులు, తెలుగు చిన్న నాగన్న ,నల్లవాగుపల్లి ఖాదర్, బాచుపల్లి పాములేటి,ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక

### -జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా
### మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబు



**బద్వేల్ డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి న్యూస్):** యుటిఎఫ్ జిల్లా నూతన కమిటీని ఆదివారం మైదుకూరు పట్టణంలోని డిసిఎల్ ఫంక్షన్ హాలులో నిర్వహించిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా ఎన్. నాగార్జున రెడ్డి, జిల్లా అధ్యక్షుడిగా మాదన విజయ కుమార్, సహాధ్యక్షులుగా వై.రవి కుమార్, డి.సుజాత రాణి, ప్రధాన కార్యదర్శిగా పాలెం మహేష్ బాబు కోశాధికారిగా కె.నరసింహారావు, కార్యదర్శులుగా కె.చెన్నయ్య, సి.వి.రమణ, ఎస్.ఎజాస్ అహ్మద్, వి.మురళీకృష్ణ, ఎ.శ్రీనివాసులు, కె.సుధాకర్, కె.ప్రసాద్, ఎస్.షకీల బేగం, డి.సుబ్బారావు, జి.గోపినాథ్, ఎస్.ఫయాజుద్దీన్, సి.సుదర్శన్, ఎ.డి.దేవదత్తం, జె.వెంకటసుబ్బారెడ్డి, ఎం.శ్రీనివాసులు, ఎన్.కంబగిరి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పాలెం మహేష్ బాబు, మాదన విజయకుమార్, డి.కృష్ణారెడ్డి, చెరుకూరి శ్రీనివాసులు, బి.ప్రసన్నలక్ష్మి, ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎం.ప్రభాకర్, ఆడిట్ కమిటీ సభ్యులుగా టి.వెంకటరమణ, కె.సి.ఓబులేసు, బి.చంద్రశేఖర్, డి. సెబాస్టియన్, ఎన్.మేరీ ప్రసన్న, సిపిఎస్ జిల్లా కన్వీనర్ ఎన్.పవన్ కుమార్, కో-కన్వీనర్లుగా ఎస్.కరీముల్లా, ఎస్. అనిల్ కుమార్ రెడ్డి, ఎన్.అయ్యవారు రెడ్డి, పి.మునిశేఖర్, కె.గంగయ్య, కె.రాజశేఖర్, ఐక్య ఉపాధ్యాయ జిల్లా కన్వీనర్ గా టి.శివ ప్రసాద్, ప్రచురణల కమిటీ జిల్లా కన్వీనర్ గా ఎ.వీరనారాయణ, అకడమిక్ సెల్ జిల్లా కన్వీనర్ గా వీరదాసరి క్రిస్టఫర్, కల్చరల్ కమిటీ జిల్లా కన్వీనర్ గా ఎస్.గురయ్య, మున్సిపల్ కమిటీ జిల్లా కన్వీనర్ గా పి.హిఫాజతుల్లా, మహిళా కమిటీ కన్వీనర్ గా కె.సరస్వతి, పెన్షనర్స్ విభాగం జిల్లా కన్వీనర్ గా ఎస్.శివశంకర్ రెడ్డి, ఎయిడెడ్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ గా ఎస్.మహమ్మద్ రఫీ, కేజీబీవీ పాఠశాలల జిల్లా కన్వీనర్ గా డి.సుజాత రాణి, ఏపీ మోడల్ స్కూల్స్ జిల్లా కన్వీనర్ గా పి.నవీన్ కుమార్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమానికి యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా పరిశీలకులుగా, యుటిఎఫ్ ప్రచురణల విభాగం రాష్ట్ర చైర్మన్ ఎం.హనుమంతరావు ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యం ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యారంగ వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహిస్తామని, ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని, ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు పాటుపడతామని పేర్కొన్నారు. ఈ కౌన్సిల్ సమావేశాలలో విద్యారంగంపై పలు తీర్మానాలను ఆమోదించారు.

# అజీమ్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు.




**చాగలమర్రి , డిసెంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్ ) :** చాగలమర్రి మండలం లోని అజీం బ్రిలియంట్ ఉన్నత పాఠశాల నందు ఘనంగా శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను నిర్వహించడం జరిగింది. డిసెంబర్ 22 వ తేదీ 1827 వ సంవత్సరంలో రామానుజన్ గారు జన్మించారు. చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ కనబరిచి ఆయిలర్ నియమాలు, త్రికోణమితికి సంబంధించిన సమస్యలను సాధించారు. గణిత ఉపాధ్యాయులు ఫారుక్ గారు మాట్లాడుతూ, 20 వ శతాబ్దపు ప్రపంచ ప్రసిద్ధి గాంచిన గణిత మేధావుల్లో ఒక్కరిగా పేరు సంపాదించిన భారతీయుడు మన శ్రీనివాస రామానుజన్. ఈయన “సినాప్సిస్ ఆఫ్ ప్యూర్ మాథమాటిక్స్” అనే పుస్తకం రామానుజన్ ప్రతిభను ప్రపంచానికి పరిచయం చేసింది. మన దేశ గొప్పతనాన్ని చాటి చెప్పిన రామానుజన్ అనారోగ్య కారణాలతో తన 33 వ యేట మరణించాడు. గణిత శాస్త్రంలో రామానుజన్ సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన పుట్టిన రోజును జాతీయ గణిత దినోత్సవంగా ప్రకటించింది అని విద్యార్థులకు తెలియజేశారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు గణిత శాస్త్రవేత్తల చిత్ర పటాలను ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు శ్రీనివాస రామానుజన్ గారి గొప్పదనం గురించి వివరించారు.

# కేకాతి గ్రామంలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని పర్యవేక్షించిన ఉప జిల్లా వైద్యాధికారి

### ఇంటింటి సర్వేను పరిశీలించిన డాక్టర్ మంజువని
### - చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 22 :** గుడిబండ: మండలంలోని జమ్మలబండ పంచాయతీ పరిధిలోని కేకాతి గ్రామంలో సోమవారం పల్స్ పోలియో కార్యక్రమం కొనసాగుతున్న సందర్భంగా పెనుకొండ ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ మంజువని గ్రామాన్ని సందర్శించారు. ఆమెతో పాటు మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్ కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు స్వయంగా ఇంటింటికి వెళ్లి సర్వేను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని నేరుగా గమనించి, సిబ్బందికి అవసరమైన సూచనలు అందించారు. పోలియో నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమంలో, శూన్యం నుండి ఐదు సంవత్సరాల వయస్సు కలిగిన ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాల్సిన అవసరాన్ని డాక్టర్ మంజువని వివరించారు.కార్యక్రమ విశిష్టతను అంగన్వాడి కేంద్ర సిబ్బంది గ్రామస్తులకు వివరించి, అవగాహన పెంచేలా చర్చలు నిర్వహించారు. గ్రామస్థుల సహకారంతో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేశారు.

# ఆలయ రికార్డులు చూసుకోండి..ఏ భూములో తెలుస్తాయి.

### సర్వే నెంబర్ 451 రికార్డుల్లో ఉందా.
### సొంత భూములు అమ్ముకుంటే చెడు ప్రచారమా.
### చెన్నకేశవ స్వామి ఆలయ భూములు ఆక్రమణ చేసింది ఎవరు.
### దువ్వూరు పైన దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నాం.
### మీడియా సమావేశంలో మిట్టపాలెం గ్రామస్తులు.



**ముత్తుకూరు, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** ఆలయ రికార్డులు చూసుకోండి ఏ భూమిలో తెలుస్తాయి మీకు... సర్వే నెంబర్ 451 రికార్డుల్లో ఉందా.. సొంత భూములు అమ్ముకుంటే ఆలయ భూములుగా చెడు ప్రచారం చేయడమా... ఈపూరు గ్రామంలోని చెన్నకేశవ స్వామి ఆలయ భూములను ఆక్రమణ చేసింది ఎవరు... అంటూ మిట్టపాలెం గ్రామస్తులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రశ్నించారు. సోమవారం స్థానిక కమ్యూనిటీ హాల్ వద్ద మీడియా సమావేశాన్ని నిర్వహించగా రికార్డు పరంగా గ్రామస్తులు టి సుమన్ మాట్లాడారు. విరూపాక్షేశ్వర స్వామి ఆలయానికి ధర్మకర్తగా పనిచేసిన దువ్వూరు విశ్వ మోహన్ రెడ్డి తో పాటు సోదరులు సంయుక్తంగా వారసత్వ భూములను పరిశ్రమల స్థాపనకు అమ్మకాలు చేసుకుంటే ఆ భూములు ఆలయ భూములని గిట్టని వారు ప్రచారం చేశారని ఈ దుష్ప్రచారాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఆలయ రికార్డుల్లో అసలు ఈ సర్వే నెంబర్ లేదన్నారు. దశాబ్దాల కాలంగా దువ్వూరు కుటుంబానికి చెందిన భూములు అన్నారు. ఆలయ భూములు అమ్ముకున్నారని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేయొద్దు అన్నారు. ఎవరు భూములను ఆక్రమించి అమ్ముకున్నారో త్వరలోనే ప్రజలకు తెలియజేస్తామని గ్రామస్థుడు సుమన్ తెలిపారు. ఆలయ భూములు రిజిస్ట్రేషన్ అవుతాయా అంటూ ఆయన నిలదీశారు. చట్టబద్ధంగా సొంత భూములను అమ్మితే అవి ఆలయ భూములు అవుతాయా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా విమర్శలు మానుకోకపోతే మరోసారి మాట్లాడుతామన్నారు. ఈ సమావేశంలో విజయమ్మ, శేఖర్, ప్రసాద్, వెంకయ్య ,వెంకటేష్, శివ, తేజ, మనోజ్, రవి, సుధీర్, భాను, ఏడుకొండలు, తదితరులు పాల్గొన్నారు.

## పోస్టల్ జీవిత బీమా పై అవగాహన కల్పిస్తున్న అధికారులు




**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 22:** పోస్టల్ శాఖ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రమాద బీమా పథకాన్ని శ్రామికులు సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ అధికారి భాస్కరరావు, రుద్రవరం పోస్టల్ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్ అన్నారు. సోమవారం మండల కేంద్రం రుద్రవరంలోని జావిద్ నివాసంలో ప్రమాద బీమా పథకంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధికారులు మాట్లాడుతూవడ్రంగుల (కార్పెటర్ల) సంక్షేమం కోసం ఆళ్లగడ్డకు చెందిన హరికృష్ణ టింబర్ డిపో యజమాని హరికృష్ణ ఒక గొప్ప సామాజిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మండల కార్పెంటర్ల సంఘం అధ్యక్షుడు వడ్డే శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో భాగంగా, ప్రతి కార్పెంటర్‌కు రూ. 5 లక్షల విలువైన ప్రమాద జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించారు. దీనికి సంబంధించి ఒక సంవత్సర కాలానికి అయ్యే ప్రీమియం మొత్తాన్ని హరికృష్ణ స్వయంగా స్పాన్సర్ చేస్తుండగా, మొదటి రోజు 16 మంది కార్పెంటర్లకు ఈ బీమా పత్రాలను అందజేశారు. పోస్టల్ శాఖ అధికారుల సహకారంతో ఇండియా పోస్ట్ పేమెంట్ బ్యాంక్ ద్వారా ఈ ప్రక్రియను పూర్తి చేస్తున్నారు. రుద్రవరం మండలంతో పాటు ఆళ్లగడ్డ, శిరివెళ్ళ, చాగలమర్రి ప్రాంతాల్లోని కార్పెంటర్లందరికీ జనవరి 1వ తేదీ నాటికి ఈ బీమా బాండ్లను ఒక బహుమతిగా అందజేయాలని వారు లక్ష్యంగా పెట్టుకున్నారు. శ్రమజీవులైన కార్పెంటర్ల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు చేపట్టిన ఈ కార్యక్రమంపై స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది రమాదేవి, సాయి కవిత, బాలన్న, మధులత, సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ వంటగది, సచివాలయాలు, డ్రైయిన్ క్లీనింగ్ పనుల పరిశీలన



**కడప ప్రజాజ్యోతి :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నిన్న మధ్యాహ్నం మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న అన్నా క్యాంటీన్ ప్రధాన వంటగదిని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ పనిచేస్తున్న సిబ్బందితో కలిసి వంటగదిలోని అన్ని గదులు, పరిసరాలను సవివరంగా పరిశీలించారు.ప్రత్యేకంగా క్లీనింగ్ విభాగంలో పాత్రలను శుభ్రపరిచే విధానాన్ని పరిశీలించి, హైజీన్ ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సిబ్బందికి సూచనలు చేశారు. వంటగదిని ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, ఆహార నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ పర్యటనలో ఇంజనీరింగ్ మరియు సానిటేషన్ అధికారులతో కలిసి కమిషనర్ పాల్గొని, క్యాంటీన్ నిర్వహణను నిరంతరం పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.అనంతరం 15వ డివిజన్ పరిధిలోని పుట్లంపల్లి మరియు సరోజినీ నగర్ సచివాలయాలను కమిషనర్ సందర్శించారు. అక్కడ సచివాలయ సిబ్బందితో హాజరు వివరాలు, అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, నిర్వహిస్తున్న వివిధ సర్వేలపై సమగ్రంగా విచారించారు.సచివాలయాలకు వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్న కమిషనర్, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.తదుపరి, సానిటేషన్ కార్మికులు డ్రెయిన్ క్లీనింగ్ చేస్తున్న ప్రాంతాన్ని సందర్శించిన కమిషనర్, అక్కడి మస్టర్‌ను పరిశీలించి పనుల పురోగతిని సమీక్షించారు. పారిశుధ్య పనులు వేగంగా, సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.

## నేమతాబాద్ లో కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేయరాదని కోరుతూ అధికారులకు కాలనీవాసుల వినతి




**గుత్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్:** గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని నేమతా బాద్ జగనన్న కాలనీలో కంపోస్ట్‌యార్డ్ ఏర్పాటు చేయరదని కోరుతూ సోమవారం కాలనీవాసులుసోమవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా,తహసిల్దార్ పుణ్యవతికి వినతి పత్రం అందజేశారు.కాలనీవాసులు రఘునాథ్ రెడ్డి, వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ, సిపిఎం రమేష్ మాట్లాడుతూ.. నేమతాబాద్ జగనన్న కాలనీలో కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేస్తే కాలనీలో ఉన్న ప్రజలు అనారోగ్యాలకు గురవుతారనివారు పేర్కొన్నారు.కాలనీలో కంపోస్ట్ యార్డ్ ఏర్పాటు చేయకుండా చర్యలు తీసుకోవాలని వారికి విన్నవించారు. కంపోస్ట్ యార్డ్ ని ఎక్కడికైనా తరలించాలని, లేకుంటే ఇక్కడ ప్రజలు ఇబ్బందులు గురవుతారని ఇక్కడ పార్కుని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల ఉపాధ్యక్షుడు రఘునాథరెడ్డి ,మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు షఫీ, సిపిఎం రమేష్, ఎస్ఎఫ్ఐ నవీన్ మరియు కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు లేని పిల్లలకు మెరుగైన విద్యను అందించి భవిష్యత్ కార్యాచరణ చూపాలి




**ఎమ్మిగనూరు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** కర్నూల్ జిల్లా సిడిపిఓ శారద గారిని కలిసిన మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసప్ప. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తండ్రి తాగుడుకు బానిసై తల్లి తండ్రి చేసిన అప్పులు తీర్చలేక బతుకుతెరువు కోసం కడపకు వెళ్లి అక్కడే ఆత్మహత్య చేసుకొని మరణించింది. బండపల్లి గ్రామం దేవనకొండ మండలం నివాసం ఉంటున్న వడ్డే జ్యోతి 14 సంవత్సరాలు పవన్ కుమార్ 12 సంవత్సరాలు ఇద్దరు అనాథలు కావడంతో వాళ్ల చదువు మధ్యలో ఆగిపోకూడదని మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరసప్ప ,సోమవారం కర్నూల్ జిల్లా సిడిపిఓ శారద గారిని కలిసి మెరుగైన విద్య మరియు మంచి భవిష్యత్తు అందించాలని సిడిపిఓ గారికి విన్నవించారు. ఆమె స్పందించిన సిడిపిఓ గారు కచ్చితంగా ప్రతినెల 4000 రూపాయలు ఆర్థిక సహాయం చేస్తూ మెరుగైన విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.వారి కి కుటుంబ సభ్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఐ ఆధ్వర్యంలో శెట్టూరు తహాశీల్దార్ కు వినతి.

### మిషన్ అజీవిక గ్రామీణ కొత్త బిల్లును తొలగించి,ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలి.సీపీఐ నాయకులు.

### ఉపాధీ కూలీలకు అన్యాయం చేస్తే సహించేది లేదు.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 22,(ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు భారత కమ్యూనిస్టు పార్టీ.(సిపిఐ) ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (బికెఎయు)సంయుక్తంగా శెట్టూరు మండల తహశీల్దార్ ఈశ్వరమ్మ కు వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది.ఇందులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి "వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ మరియు మిషన్ అజీవిక గ్రామీణ్ " అనే కొత్త బిల్లు ను తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు అన్యాయం చేస్తూ,రాష్ట్రాలపై భారం పడేవిధంగా చర్యలకు పూనుకోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలని,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ).మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సమితి పిలుపుమేరకు శెట్టూరు మండల తాసిల్దార్ ఈశ్వరమ్మ కి సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి చెనక్కాయ నరసింహులు వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తిమ్మ రాయుడు, శెట్టూరు మండల తాసిల్దార్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ,కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది.పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం రద్దు చేసి,వి బి-జి-రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది.ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేది ఏమి ఉండదు.వేతనాలు పెరుగుదల,పని దినాల పెంపు సవ్యంగా లేకపోవడం,సగటు వేతనం 240 రూపాయలకి తగ్గించడం జరిగింది.ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభు త్వం సీత కన్ను వేసింది.చట్టం పదం వాడకుండా పథకం అనే పదం వాడడానికి ప్రయత్నం చేస్తున్నది.అందువల్ల రాను రాను పని అనే గ్యారెంటీ అనేది తీసివేస్తారేమో అని అనుమానం కూడా ఉంది.రాష్ట్రాల మీద భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది.గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చినప్పుడు కేంద్రం 90 శాతం నిధులు,రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే,ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది.వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తు న్న 260 రూపాయలు సగటు వేతనం కాకుండా,240 రూపాయలు సగటున వచ్చే విధంగా కేంద్రం కుట్రలు పన్నుతున్నది.అయితే చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా,ప్రజలు,మేధావులు,పౌర సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు,స్వచ్ఛంద సంస్థలు,రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందింది.గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చే ముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నది.నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణి కనపరిచారు.ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనపడుతున్నది.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడగాల్సిన అవసరం ఉందని,రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు మా దగ్గర డబ్బులు లేవని బీద అరుపులు అరుస్తున్నప్పుడు,కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎలా భరిస్తారు.ప్రతి సంవత్సరం రాష్ట్రము లో ఉపాధి హామీకి బడ్జెట్ 10 వేల కోట్లు అవసరం ఉంటుంది.మరి అలాంటప్పుడు కేంద్ర ప్రభుత్వం వేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదయోగ్యము కాదు.కూటమి ప్రభుత్వం కూడా ఎన్డీఏలో భాగస్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసపూరితమైన కుట్రలను వ్యతిరేకించాలి.అడగకపోతే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందన్నారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని,ఉపాధి కూలీలకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసంహరించాలని,రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను,రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మాజీ మండల కార్యదర్శి జయరావులు,చనమల్లప్ప,తిప్పేస్వామి,కరిడిపల్లి,హనుమంరాయుడు,పాషాబాయ్,తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణాపురంలో బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు ప్రవచనాలు

- జిల్లా పర్యటనలో భాగంగా ఆనందాశ్రమాన్ని సందర్శించిన చాగంటి
- ఘన స్వాగతం పలికిన ఆనంద ఆశ్రమవ్యవస్థాపకులు శ్రీనివాసా నంద సరస్వతీ,ఆలయ కమిటీ సిబ్బంది
- ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీ కలిశెట్టి , ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈ.ఆర్ , ఆమదాలవలస ఎమ్మెల్యే సతీమణి కూన ప్రమీల , డి. ఐ.జి నర్సింగ రావు
- అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు
- చాగంటి ప్రవచనాలకు పులకరించిన భక్తజనం
- భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్,ప్రమీల దంపతులు
- కలియుగంలో భగవనామస్మరణ కంటే గొప్పది మరొకటి లేదు
- సర్వపాపాల నివారణకు భగవనామస్మరణ ఒక్కటే మార్గం
- రామాయణ ,భాగవతాలు మానవ జీవితానికి మార్గదర్శకాలు
- హైందవ ధర్మాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉంది

  - బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు

- హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి
- భావి తరాలకు హిందూ ధర్మ ప్రాముఖ్యతను తెలియజేయాలి

  - ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ






**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం కృష్ణాపురం ( గారపేట ) గ్రామాన్ని జిల్లా పర్యటనలో భాగంగా ఏపీ సాధు పరిషత్ అధ్యక్షులు, ఆనంద ఆశ్రమ వ్యవస్థాపకులు స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ పిలుపుమేరకు ప్రముఖ ప్రవచనా శిరోమణి బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వర రావు సోమవారం నాడు సందర్శించారు. ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ , పురోహితులు బంకుపల్లి ఉమాశంకర్ శర్మ , నేతేటి రాజేశ్వర శర్మ, నేతేటి బాల సుబ్రమణ్య శర్మ వేదమంత్రాలతో చాగంటికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు , ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వర రావు, ఆమదాలవలస ఎమ్మెల్యే సతీమణి కూన రవికుమార్ ఎమ్మెల్యే సతీమణి ,మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా శ్రీ ఉమా రామస్పటిక లింగేశ్వర స్వామిని దర్శిం చుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. వీరితోపాటు చాగంటి ప్రవచనాలు వినేందు కు పరిసర ప్రాంతాల నుండి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వర రావు తన ప్రవచనాలతో భక్తులను ఆక ట్టుకున్నారు. కలియుగంలో భగవనామస్మరణ చేయడం వ ల్ల కలిగే ఫలితాన్ని , దైవ భక్తి ప్రాముఖ్యతను , రామాయణ , మహా భారత , భాగవతాల గురించి భక్తులకు చాగంటి వివరించారు. కలియుగంలో భగవనాస్మరణ కంటే గొప్పది మరొకటి లేదని అన్నారు. కలియుగంలో మానవుడు పాపాలు చేస్తాడని , ఆ పాపలు తొలగాలంటే భగవనామస్మరణ చేయడం ఒక్కటే మార్గమన్నారు. భగవంతుడి నామం పలికేందుకు ఎటువంటి నియమాలు లేవన్నారు. రామాయణ , భాగవతం వంటి మహాగ్రంధాలు మానవ జీవితానికి మార్గదర్శకాలుగా నిలుస్తాయన్నారు. రామాయణం ధర్మానికి ప్రతీకగా నిలిస్తే , భాగవతం జ్ఞానం ,వైరాగ్యం ద్వారా మోక్షమార్గాన్ని సూచిస్తుందని అన్నారు. వీటి యొక్క ప్రాముఖ్యతను ప్రతీ ఒక్కరు తెలుసుకుని తమ నిజ జీవితంలో ఆచరించాలన్నారు. ఈ సందర్భంగా స్వామి శ్రీనివాసా నంద సరస్వతీ మాట్లాడుతూ హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేయాలని బాధ్యత ప్రతీ ఒక్కరిపైన ఉందన్నారు. హిందువుల మీద రోజురోజుకు దాడులు పెరుగుతున్నాయన్నారు. ఇందుకోసం హిందువులంతా ఏకం కావాలని , హిందువుల మీద జరుగుతున్న దాడులను అరికట్టాలని తెలిపారు. ఆదివారం త్రిమూర్తులకు ప్రీతికరమైన రోజని , ఆదివారం మన పూర్వీకులు ఆచరించినట్లు ఆచరించాలని , ప్రతీ ఇంట్లో త్రినాథుల మేళా జరగాలని తెలిపారు. మూడాచారలకు దూరంగా ఉండాలన్నారు. గ్రామంలో చాగంటి కోటేశ్వర రావు తన ప్రవచనాలను అందజేయడం ఇదే మొట్టమొదటి సారని, ధనుర్మాసంలో ఇటువంటి కార్యక్రమం ద్వారా భక్తులకు ఆధ్యాత్మికత గురించి వివరించడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం అధిక సంఖ్యలో వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే కూన రవికుమార్ దంపతులు భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.వీటితోపాటు భక్తులు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆమదాలవలస సి.ఐ పి సత్యన్నారాయణ , పొందూరు ఎస్. ఐ సత్యన్నారాయణ బందోబస్తు ఏర్పాటు చేసి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పర్యవేక్షించగా, తాడివలస పి. హెచ్.సి వైద్య సిబ్బంది శిబిరాన్ని ఏర్పాటు చేసి తమ వైద్య సేవలను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళింగ కోమటి సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోయిన గోవింద రాజులు , స్పెషల్ కమాండెంట్ డి. ఐ.జీ రాజమండ్రి నర్సింగ రావు , ఆంధ్ర రాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్, టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు, మాజీ సర్పంచ్ అనకాపల్లి విజయలక్ష్మీ,సామంతుల దామోదహర్ రావు , రామచంద్ర మూర్తి ,దిలీప్ కుమార్ ,విక్రమ్ శ్రీనివాస్ , పొందూరు సర్పంచ్ రేగిడి లక్ష్మీ, ప్రముఖ వ్యాపార వేత్త జామి వెంకట రమణ ( జేవీఆర్ ),ఐటమ్ కాలేజీ డీన్ ,తిరుపతి ,శ్రీశైలం నుండి స్వామీజీలు ,మాతాజీలు ,వివిధ పీఠాధిపతులు , భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాళ్లపల్లిని ఉమ్మడి పంచాయతీగా కొనసాగించాలి: ప్రజల గళం

### విభజనతో ఇబ్బందులు: గ్రామస్తుల




**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 22:** గుడిబండ: మండలంలోని రాళ్లపల్లి గ్రామ ప్రజలు తమ గ్రామపంచాయతీని గతంలో ఉన్న విధంగా ఉమ్మడి పంచాయతీగా కొనసాగించాలని కోరుతూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, "రాళ్లపల్లి పంచాయతీగా కొనసాగుతున్నప్పుడు గ్రామ అభివృద్ధి పథంలో ముందుకు సాగింది. కానీ ఇప్పుడు పంచాయతీని విభజిస్తే, నిధుల పంపిణీ, అభివృద్ధి పనుల అమలు, ప్రజాప్రతినిధుల సమన్వయం వంటి అంశాల్లో గందరగోళం ఏర్పడే ప్రమాదం ఉంది" అని ఆవేదన వ్యక్తం చేశారు.విభజన వల్ల చిన్న గ్రామాలు మరింత వెనుకబడే అవకాశం ఉందని, ఇప్పటికే తక్కువ వనరులతో నడుస్తున్న పంచాయతీ కార్యాలయాలు మరింత బలహీనపడతాయని వారు పేర్కొన్నారు. "ఉమ్మడి పంచాయతీగా కొనసాగితే పరిపాలన సమర్థవంతంగా సాగుతుంది. గ్రామ అభివృద్ధికి ఇది అవసరం" అని వారు స్పష్టం చేశారు.ధర్నాలో వృద్ధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొనడం గమనార్హం. గ్రామస్తుల ఐక్యత, అభివృద్ధి పట్ల వారి చిత్తశుద్ధి ఈ ఆందోళనలో స్పష్టంగా కనిపించింది. తహశీల్దార్ శ్రీధర్ ప్రజల వినతిని అందుకున్నారు

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పాత పద్ధతుల్లో కొనసాగించాలి సిపిఐ డిమాండు

## సిపిఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాల్లశ్రీనివాసులు



**రాయచోటి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి:** రాయచోటి భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా సిపిఐ రాయచోటి నియోజకవర్గం కార్యదర్శి సిద్దిగాల్ల శ్రీనివాసులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేస్తూ కొత్త పథకాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకురావడానికి వ్యతిరేకిస్తున్నామని కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైందని పేదలకు పట్టెడన్నం పెట్టే ఉపాధి హామీని ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు చేస్తుందని యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన చట్టాన్ని రద్దుచేసి వి బి జి రామ్ జి అనే కొత్త బిల్లును పార్లమెంట్లో ఆమోదించిందని ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగిందేమీ లేదని సగటు వేతనం 240 కి తగ్గించిందని గత యూపీఏ ప్రభుత్వంలో చట్టాన్ని తెచ్చినప్పుడు కేంద్రం 90% నిధులు రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే మోడీ ప్రభుత్వం రాష్ట్రాలు మీద భారం పెంచే విధంగా అడుగులు వేస్తుందని ఈ చట్టాన్ని ప్రజల ముందు బయట పెట్టకుండా ప్రజలు మేధావులు పౌర సంఘాలు వ్యవసాయ కార్మిక సంఘాలు స్వచ్ఛంద సంస్థలు రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం తెలిపారని కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు, అనంతరం తాసిల్దార్ నరసింహ కుమార్ కు వినతి పత్రం సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి కోటేశ్వరరావు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి, నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు కే ఓబులేసు, సురేంద్ర, ఆంజనేయులు, వరదయ్య తదితరులు పాల్గొన్నారు

# మోడల్ విద్యార్థి శశిదర్ కి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ప్రశంస.



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 22 :** రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల విద్యార్థి శశిధర్ జిల్లా సైన్స్ ఫెయిర్ ప్రాజెక్ట్‌లో అసాధారణ ప్రదర్శన చేసి రాష్ట్రస్థాయికి ఎంపికైన సందర్భంలో సైన్స్ ఫ్యాకల్టీ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శశిధర్‌ను ప్రత్యేకంగా పిలిచి, "శశిధర్, నీ సైన్స్ ప్రాజెక్ట్ రాష్ట్రవ్యాప్తంగా అందరినీ ఆకట్టుకుంది. నీ శ్రమ, ఆలోచనా శక్తి మరియు ఆవిష్కరణ తపన అద్భుతం! ఇలాంటి ప్రతిభలు మన దేశ భవిష్యత్తును మెరుగుపరుస్తాయి. మరిన్ని ఆవిష్కరణలు చేసి, శాస్త్రవేత్తగా మారేందుకు కృషి చెయ్యి అని అన్నారు.నేను నీ మీద పూర్తి విశ్వాసం!" అంటూ ప్రోత్సహించారు చిరు సత్కారం కూడా చేశారు. శశిధర్ ఆనందంగా "ధన్యవాదాలు మేడమ్, మీ ప్రోత్సాహం నాకు మరింత ఉత్సాహాన్ని ఇస్తుంది" అని స్పందించారు.సైన్స్ ఫ్యాకల్టీ లలిత శశిధర్ తండ్రి బాల నరసయ్య ఈ కార్యక్రమంలో హాజరయ్యారు. పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది,ఎస్. ఏం సి సభ్యలు, మండల నాయకులు, గ్రామ నాయకులు మరియు విద్యార్థులు అందరూ ఈ విజయాన్ని గర్వంగా భావిస్తూ, శశిధర్‌కు మరింత ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం లలిత, దివాకర్,తండ్రి బాల నరసయ్య ఉన్నారు. ఈ నెల 23 న రాష్ట్ర స్థాయి కి వెళ్తారు అని అన్నారు.

# 2025 ఉపాధి హామీ బిల్లును వ్యతిరేకంగా సిపిఎం సిపిఐ వామపక్షాల ఆధ్వర్యంలో

### గుత్తి గాంధీ సర్కిల్ నందు కళ్ళకు నల్ల రిబ్బను కట్టుకొని మోకాళ్ళ మీద కూర్చుని నిరసన కార్యక్రమం




**గుత్తి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి న్యూస్ :** అనంతపురం జిల్లా గుత్తి మండలం గుత్తి మున్సిపాలిటీ పరిధిలో సిపిఎం మండల కార్యదర్శి నిర్మల సిపిఐ మండల కార్యదర్శి రామదాసు పట్టణ కార్యదర్శి రాజు మాట్లాడుతూ.2005 ఉపాధి హామీ చట్టాన్ని పీక నొక్కి జాతిపిత మహాత్మా గాంధీ పేరు మార్చి పేదల హక్కులను కాలరాస్తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025 ఉపాధి హామీ బిల్లును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు గత 2 దశాబ్దాలుగా వ్యవసాయ కార్మికులకు పేదలకు ఆత్మస్థైర్యాన్ని ఇస్తూ ఆర్థిక సోలంబనకు మార్గం కల్పిస్తూ భూస్వామ్య బంధనాల నుంచి స్వతంత్రను కల్పిస్తూ గ్రామీణ ఆర్థిక సామాజిక చిత్రాన్ని మార్చడానికి దోహదపడిన మత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం 2005 రద్దుచేసి ఆ స్థానంలో వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్.. మరియు ఆధివిక మిషన్ గ్రామ బిల్లు 2025 నీ గుత్తి సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందని తెలిపారు కావున కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లు విషయంలో పునరాలోచించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ఉపాధి హామీ కూలీలతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ డివిజన్ కార్యదర్శి రమేష్ నరసింహ కమహీళా సంఘం మండల కార్యదర్శి రేణుక. వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్, డివైఎఫ్ఐ మండల కార్యదర్శి అశోక్. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చందు . ఉన్నూరమ్మ. జయమ్మ.. ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్ తదితరులు పాల్గొన్నారు

# యేరుషలేము ప్రార్ధన మందిరం క్రిస్మస్ వేదికలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మురళిరాజు



**కాకినాడ జిల్లా డిసెంబర్ 22 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):** ప్రతిపాదు మండలం ధర్మవరం గ్రామం లో యేరుషలేము ప్రార్థన మందిరం లో జరుగుచున్న సంఘం పెద్దలు ఆహ్వానం మేరకు క్రిస్మస్ వేదికలో పాల్గొని కేక్ కటింగ్ చేసి ప్రారంభించి క్రిస్మస్ ఖర్చు నిమిత్తం 5000 రూపాయలు విరాళాలు అందజేసిన ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు %c% నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు %c% ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు,ఈ కార్యక్రమంలో ధర్మవరం గ్రామ సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి,కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ బిషప్.డాఃఎ ఇమ్మానుయేల్ మాసా ,సంఘ దైవజనులు :-%జీ%,ఫిలిప్ కుమార్ ,సంఘ కార్యవర్గం :- ప్రెసిడెంట్:- బూరా నాని బాబు ,సెక్రెటరీ:- ఆరుగుల్ల లోవరాజు ,ట్రెజ:- పలివెల శ్రీను ,సంఘ పెద్దలు:-కాపరపు బుజ్జిబాబు ,దేవదానం ,కొల్లి సుబ్బారావు ,వార్డు మెంబర్:-జెడ్డా శ్రీను ,బూర తాతాజీ ,శ్రీమంతుల జోగిబాబు ,బూర రాజా ,దూలపల్లి మనీష్ సంఘం పెద్దలు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే చొరవతో కొత్త పైప్ లైన్ ఏర్పాటు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూ రు మండలం రాపాక గ్రామంలో అంబేద్కర్ కాలనీలో గత 10 రోజులుగా పైప్ లైన్ నుండి నీరు రాకపోవడంతో కాలనీవాసులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీంతో స్థానికుల సమస్యను ఆముదాలవలస ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మన్ కూన రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఆర్. డబ్ల్యు. ఎస్ ఎస్.ఈ తో మాట్లాడి కొత్త పైప్ లైన్ ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఈ కొత్త పైప్ లైనా ఏర్పాటుకు అయ్యే ఖర్చుని అంచనా వేసి ,పైప్ లైన్ ను వేయించారు. ఈ సందర్భంగా పనులను ఆర్. డబ్ల్యు. ఎస్ డి.ఈ సుబ్బలక్ష్మి , ఆర్. డబ్ల్యు. ఎస్ జె.ఈ రాజు , మండల తెలుగు యువత అధ్యక్షులు కుందాపు శ్రీనివాసరావు పరిశీలించారు. దీంతో తమ సమస్యకు పరిష్కారం కల్పించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

# నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా గౌరు చరిత రెడ్డి

### గౌరు చరిత రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి



**డోన్ ప్రజా జ్యోతి :** నంద్యాల జిల్లా అధ్యక్షురాలుగా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే చరితమ్మ ఎంపికైన సందర్భంగా సోమవారం కర్నూలులో వారి కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపిన తెలుగుదేశం యువ నాయకులు ధర్మవరం మన్నె గౌతమ్ కుమార్ రెడ్డి అదేవిధంగా సీనియర్ టీడీపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, రాష్ట్ర బెస్త సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ప్రజావైద్యశాల బెస్త మల్లికార్జున, యూపదిన్నె సర్పంచ్ రామిరెడ్డి, కొచ్చెరువు మదుసుధన్ రెడ్డి, చనుగొండ్ల కాశీ, గుండాల జగన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ఉజ్వల యోజన పథకం కింద ప్రతి కుటుంబానికి ఉచిత ఎల్పిజి కనెక్షన్లుపంపిణీ చేసిన

### టిడిపి మండల అధ్యక్షులు గాలివీటీ సురేంద్ర రెడ్డి




**రామాపురం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** రామాపురం మండలంలోని నీలకంఠరావుపేట గ్రామపంచాయతీలో ఉచిత ఎల్పిజి గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం జరిగింది మండల అధ్యక్షులు గాలివీటి సురేంద్ర రెడ్డి గారు మాట్లాడుతూ ఆ రోజుల్లో అంటే ప్రతి ఇంట్లో ఉంటుంది 90% కట్టెల పొయ్యి మీద వంట వండుతూ మహిళలు అనారోగ్యం పాలవుతున్నారని గ్రహించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాగే మన మంత్రివర్యులు రాంప్రసాద్ రెడ్డి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లను ఇచ్చేలా తీసుకుంటున్నారని ఉజ్వల యోజన పథకం ప్రారంభం ఈ పథకం ఒక చరిత్ర పథకమే ఉజ్వల యోజన పథకం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి నీలకంఠ రావు పేట ఉప సర్పంచ్ మహబూబ్ బాషా నాగిరెడ్డి దేవదర్శన్ రెడ్డి పెంచల్ రెడ్డి ఆజాం మాజీ క్లస్టర్ ఇంచార్జ్ చింత పిచ్చల రామకృష్ణ గౌడ్ టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేంద్ర వర్మ

### ఆధ్యాత్మిక–సామాజిక విలువలు

### యువతకు మార్గదర్శకం : స్వామి సుహితానందజీ మహారాజ్




**బాపట్ల డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల పట్టణంలోని రోటరీ కళ్యాణ మండపం సమీపంలో శ్రీ రామకృష్ణ సేవా సాహితీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యుగపురుషుడు స్వామి వివేకానంద విగ్రహం ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పరమ పూజ్య శ్రీమత్ స్వామి సుహితానందజీ మహరాజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని స్వామి సుహితానందజీ మహారాజ్ ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా స్వామి సుహితానందజీ మహరాజ్ మాట్లాడుతూ, స్వామి వివేకానంద భారత యువతకు ఆత్మవిశ్వాసం, సేవాభావం, దేశభక్తి నేర్పిన మహనీయుడని కొనియాడారు. ఆయన బోధనలు నేటి సమాజానికి, ముఖ్యంగా యువతకు మార్గదర్శకమని తెలిపారు. వ్యక్తిగత స్వార్థాన్ని విడిచిపెట్టి సమాజ హితమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ, స్వామి వివేకానంద ఆశయాలు ప్రతి ఒక్కరి జీవితంలో ఆచరణీయమని, యువత ఆయన ఆదర్శాలను అనుసరించి క్రమశిక్షణ, నైతిక విలువలతో ముందుకు సాగాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామకృష్ణ సేవా సాహితీ సభ్యులు, ఆధ్యాత్మిక ప్రముఖులు, స్థానిక నాయకులు, భక్తులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం ప్రసాద వినియోగం నిర్వహించారు.

# విద్యార్థులకు పలు సంస్థలపై అవగాహన కల్పించిన బెజ్జిపురం యూత్ క్లబ్



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ లో స్కూల్ రెడీనెస్ అండ్ బాలవికాస్ కార్యక్రమంలో భాగంగా పొందూరు మండలంలోని హైస్కూల్ , కళాశాల బాలల హక్కుల లీడర్లకు పలు సంస్థలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పొందూరు పోలీస్ స్టేషన్ , అగ్నిమాపక కార్యాలయం , ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ( ఏ .ఎఫ్. కె.కె ) , వెటర్నరీ హాస్పిటల్ కు తీసుకెళ్లి ఆయా సంస్థల విధులు , బాధ్యతలు గురించి తెలియజేశారు. ఏ ఎఫ్. కె.కె సెక్రటరీ దండా వెంకట రమణ ,పోలీస్ స్టేషన్ సిబ్బంది , అగ్నిమాపక సిబ్బంది , ఏ ఎఫ్. కె.కె సిబ్బంది , వెటర్నరీ ఆసుపత్రి అధికారులు , సిబ్బంది , యూత్ క్లబ్ బెజ్జిపురం ఏం.డి.ఎల్.ఎస్ ఫెసిలిటేటర్ టి కరు ణాకర్ , కమ్యూనిటీ ఆర్గనైజర్ కాళ్ల శ్రావణి ,ఏ అప్పలనాయుడు ఏ అప్పలనాయుడు ,విద్యార్థులు పాల్గొన్నారు.

# మినర్వా స్కూల్ ప్రాంగణం గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ 138వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.




**కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ప్రజా జ్యోతి రిపోర్టర్ వీరబాబు :** మినర్వా ప్రాంగణంలో స్కూల్ ప్రిన్సిపల్ మహేశ్వరి, రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ రామానుజన్ వలె అందరూ కూడా గణిత పాండిత్యులు కావాలని కోరారు. మరియు లెక్కల మాస్టారు కప్పల నాగేశ్వరావు గారు మాట్లాడుతూ రామానుజన్ చిన్నతనం నుండి గణిత మేధావిగా పేరు పొందడం గురించి మరియు రామానుజన్ నెంబర్ 1729 ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ లక్ష్మణ్ కుమార్, రజిత, వ్యాయామ ఉపాధ్యాయులు రాజీవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వేదమంత్రాలతో పవిత్రోత్సవములు.

### ప్రత్యేక పుష్పాలంకరణతో రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి



**ముత్తుకూరు, డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి)** కృష్ణపట్నం గ్రామ ఆరాధ్య దైవం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో సోమవారం రాత్రి వేదపాఠ ధర్మదాయశాఖ ఆధ్వర్యంలో పవిత్రోత్సవములు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వి గిరి కృష్ణ కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేసినారు. ఆలయ పాలకమండలి కార్యవర్గం పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు పూజా కార్యక్రమాలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి విగ్రహాలను అలంకరించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణీ జరిగింది. కార్యక్రమంలో గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అల్లూరి జిల్లా ఆడిట్ కన్వీనర్ గా శెట్టి రాంబాబు.

### జిల్లా కార్యదర్శిగా పుడిగిదేవుడు.




**అనంతగిరి మండలం. డిసెంబర్ 22. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలమునకు చెందిన ఉపాధ్యాయుడు శెట్టి రాంబాబు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ గా ఎన్నికయ్యారు అదేవిధంగా మండలానికి చెందిన మరో ఉపాధ్యాయుడు పుడిగి దేవుడు జిల్లా కార్యదర్శిగా నియమితులయ్యారు. అల్లూరి సీతారామరాజు జిల్లా నాలుగోవ కౌన్సిల్ సమావేశం మారేడుమిల్లి లో నూతన కార్యవర్గ ఎన్నిక జరిగింది ఈ ఎన్నికలో నియమించబడిన ఇద్దరు సీనియర్ ఉపాధ్యాయులకు యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంఘం అభినందనలు తెలిపింది.

# జాతీయ గణిత దినోత్సవ కార్యక్రమం



**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 22 :** జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకుని సోమవారం నాడు అప్స్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో అప్స్మా ఆళ్లగడ్డ నియోజకవర్గం అధ్యక్షులు టి అమీర్ బాషా ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ టౌన్ లోని బాలాజీ నగర్ లో ని విశ్వశాంతి హై స్కూల్ లో కరస్పాండెంట్ సి శ్రీనాథ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం విద్యార్థులతో కలిసి గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలను సందర్భంగా జాతీయ దినోత్సవం పురస్కరించుకొని శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల అర్పించి గణిత శాస్త్ర ఉపాధ్యాయులైన కే సుబ్రహ్మణ్యం, బి నాగరాజు, ఎస్ ఏ రియాజ్, శ్రీనివాస్ శాలువతో పూలమాలతో జ్ఞాపికలతో సత్కరించి అభినందించడం జరిగింది.

# నారా లోకేష్ ని కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే




**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ని హైదరాబాదు నందు కలిసిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి. ఈ సందర్భంగా ప్రొద్దుటూరు నియోజకవర్గ అభివృద్ధికి కావలసిన నిధులను మంజూరు చేయాలని, ప్రొద్దుటూరు నియోజకవర్గ తాజా రాజకీయాలపై మంత్రి నారా లోకేష్ తో చర్చించిన ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి,తెదేపా రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి.

# ప్రజల ముంగిటకే పాలన


- లబ్ధిదారుల ఇళ్ల వద్దకే సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులు

- బాధితులకు సి.ఏం.ఆర్.ఎఫ్ చెక్కులు అందజేసిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు



**చీపురుపల్లి , ప్రజాజ్యోతి న్యూస్ :**మానవీయ కోణంలో కూటమి ప్రభుత్వ అడుగులు పడుతు న్నాయి. సోమవారం నాడు చీపురుపల్లి పట్టణంలో ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం .ఆర్.ఎఫ్ ) ద్వారా మంజూరైన మొత్తం రూ.1,52,000 విలువైన చెక్కులను, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, యువనేత కిమిడి రామ మల్లిక్ నాయుడు స్వయంగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేశారు.వైశ్యరాజు సాంబమూర్తి రూ. 35,000 ,గవిరి లక్ష్మణనాయుడు రూ. 57,100 ,రూ. శనపతి లక్ష్మి రూ. 30,000 ,శంకరపు భారతి రూ. 30,000 అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితికి భిన్నంగా, నేడు పారదర్శకమైన పాలనను ప్రజల దగ్గరకు చేరువ చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సామాన్యులకు సాయం త్వరితగతిన అందేలా వ్యవస్థను ప్రక్షాళన చేశారని కొనియాడారు.స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు చొరవతో, ఎటువంటి మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా ఇంటి వద్దకే సాయం అందడం పట్ల లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని కష్టాలను తీర్చడమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని , అది మాటల్లో కాదు.. మా చేతల్లో చూపిస్తున్నామని ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు స్పష్టం చేశారు.

# మద్దిరేవుల ఈడిగపల్లిలో త్రాగునీటి బోరుకు మోటారు,పైపులు ఏర్పాటు



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** మద్దిరేవుల గ్రామం ఈడీగపల్లెలో సోమవారం నూతనంగా మోటర్ ను పంచాయతీ అధికారుల ఆధ్వర్యంలో బిగించడము జరిగింది.ఈ సందర్భంగా సర్పంచి తుమ్మల చంద్రమ్మ మాట్లాడుతూ గ్రామంలో రెండు బోర్ల ద్వారా నీటి సరఫరా చేయడం జరుగుతున్నదని, ఒకబోరు నుంచి వచ్చే నీరు ఫ్లోరైడ్ సమస్య తలెత్తి త్రాగడానికి ఉపయోగకరంగా ఉన్నందున , గ్రామంలోని మంచినీటి కోసం మరొక బోర్ గతంలో పనిచేస్తూ ఉండెడిది ఆ బోరు చెడిపోవడం వల్ల అందులోని పైపులు తుప్పుపట్టి పాడవడంతో గ్రామస్తులు కోరిక మేరకు నూతనంగా కొత్త మోటరు, పైపులు, కేబుల్ వైరును ప్రస్తుతం అమర్చడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఫ్లోరైడ్ వాటర్ సమస్య వల్ల త్రాగునీరు కొని త్రాగెడి వారమని ప్రస్తుతం మరో బోరు బిగించడం వల్ల త్రాగునీటి సమస్య తీరడంతో గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.సర్పంచ్ తుమ్మల చంద్రమ్మ,సెక్రెటరీ రజనీష్ రెడ్డి, ఈ ఓ %ౚ% పి ఆర్ డి ఉషారాణి, ఎంపీడీవో రెడ్డయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# కువైట్ లో మృతి చెందిన శిరీష కుటుంబానికి 210,000 ఆర్థిక సహాయం



సహాయం చేసిన కువైట్ ప్రవాసాంధ్రులకు అభినందనలు తెలియజేసిన సీఐ కృష్ణం రాజు నాయక్

**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా వీరబల్లి మండలానికి చెందిన శిరీష అనే వివాహిత డిసెంబర్ 10వ తేదీన1 కువైట్ నందు జరిగిన ఫైర్ యాక్సి డెంట్లు మృతి చెందింది.ఆమె కు టుంబానికి కువైట్ లో ఉన్నటువంటి ప్రవాసాంధ్రులు దర్బార్, ఖాజా, వాణి తో పాటు లక్కిరెడ్డి పల్లి సీఐ కృష్ణం రాజు నాయక్ లు రూ.2,10,000 లు నగదును ఆమె కుటుంబ సభ్యులకు లక్కిరెడ్డి పల్లి సీఐ అందజేశారు.ఆ నగదును పాప పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని సూచించారు.ముందుకు వచ్చి ఆమె కుటుంబానికి అండగా నిల్చిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.జీవనోపాధి కోసం కువైట్ కి వెళ్లిన తమ భార్యను కోల్పోయినప్పటికీ తమ కుటుంబానికి బాసటగా నిలిచిన ప్రతి ఒకరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు బాధిత కుటుంబ సభ్యులు.

# క్షణికావేశంతో విద్యార్థి మృతి



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కేవీపల్లి మండలం జిల్లేళ్ళమంద పంచాయతీ కర్ణంవారిపల్లెలో పదో తరగతి విద్యార్థి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శనివారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగార్జున, అనిత దంపతుల కుమారుడు నాగచైతన్య (16) చౌడేపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతూ వసతి గృహంలో ఉంటున్నాడు.కొన్ని నెలలుగా పాఠశాలకు సక్రమంగా వెళ్లకపోవడంతో తల్లిదండ్రులు మందలిస్తుండగా, శనివారం పాఠశాల నుంచి స్వగ్రామానికి వచ్చాడు. పాఠశాలకు సరిగా వెళ్లకపోవడం, సెల్‌ఫోన్‌లో గేమ్స్ ఆడుతున్నాడని తల్లి మందలించడంతో క్షణికావేశానికి గురైన నాగచైతన్య ఆత్మహత్యకు పాల్పడ్డాడు.విషయం గమనించిన గ్రామస్తులు అతడిని హుటాహుటిన పీలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెంకటశివకుమార్ తెలిపారు.

# జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి పాత చట్టాన్నే కొనసాగించాలని: ఆర్డిఓ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ విన్నపం



**గుంతకల్లు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు పరిచి, దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవికా మిషన్ గ్రామీణ్, జీ రామ్ జీ స్కీం చట్టం పేరుగా మార్చి ఎమ్ జీఎన్ ఆర్ఈజీఎస్ ను నిర్వీరం చేయడాని వ్యతిరేకి స్తూ పాత చట్టాన్నే కొనసాగించాలని కోరుతూ సోమవారం గుంతకల్లు రెవిన్యూ డివిజన్ అధికారి (ఆర్డిఓ) శ్రీనివాసులు కి సోమవారం ఆర్డీఓ కార్యాల యంలో నిర్వహించిన గ్రీవెన్స్ లో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ కార్యదర్శి బి.సురేష్ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. సురేష్ మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం పార్లమెం టులో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు పరచి దాని స్థానంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ ఆ జీవికా మిషన్ గ్రామీణ్,జీ రామ్ జీ స్కీం చట్ట ముగా మార్చేసింది దీనివలన ఎమ్ జీఎన్ఆర్ఈజీఎస్ ను పూర్తిగా నిర్వీర్యం చేసేసి గ్రామీ ణ వ్యవసాయ కూలీలకు,చిన్న సన్నకారు రైతుల ఉపాధిని దెబ్బతీయడం జరుగుతుంది. ఇప్పటివరకు ఎంజిఎన్ఆర్ ఈజీఎస్ స్కీం లో సంవత్సరం లో 100 రోజులు కూలీలకు పని కల్పించడం,కేంద్ర ప్రభు త్వమే కూలీలకు వేతనాలు చెల్లించడం,పనులకు అవసర మైన సామాగ్రి ఖర్చులో 25% రాష్ట్ర ప్రభుత్వం భరించడం , కార్మికులకు ఉపాధి చూపించక పోతే వారికి నిరుద్యోగ భృతి ఇవ్వడం, తదితర విషయాలు చట్టంలో పొందపరిచి ఉన్నా యి. అయితే కొత్త చట్టం ప్రకా రం కూలీలకు సంవత్సరం లో 125 రోజులు పని కల్పించ డం, కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శా తం నిధులను కేటాయి ంచ డం, కేంద్ర ప్రభుత్వ నిధుల కేటా యింపుల కంటే అదన ంగా ఉన్న పక్షములో ఆ అదన పు ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి,ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం తన అవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీ పథకాన్ని రూపొందించుకోవా లిని జి రామ్ జి స్కీమ్ లో ఉన్నది. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోటు బడ్జెట్ ఉండ డం,అభివృద్ధికి నిధుల కొరత ఉండడంతో కేంద్ర ప్రభుత్వం మీద ఆధారపడి బడ్జెట్ కేటాయింపులు చేసుకో వడం జరుగు తున్నది. దేశంలో అనేక రాష్ట్రాల పరిస్థితి కూడా ఇదే పరిస్థితి ఉన్నది. ఉపాధి హామీ పథకంలో 100 రోజులు కూలీలకు ఉపాధి కల్పించాల ని ఉన్న 60,70 రోజులు మించి పనులు కల్పించడం లేదు, నిధుల కొరతతో వ్యవసాయ కూలీలకు ఉపాధిని కల్పించ దంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వా లు తీవ్ర మోసం చేస్తూ ఉపాధి హామీ పథకాన్ని దెబ్బతీయడం జరుగ ుతున్నది.ఉపాధి హామీ పథకం ఉండడం వలన రాయ లసీమ మిగిలిన ప్రాంతా లలో గ్రామీణ పేదలకు మహిళలకు ఉపాధి కల్పించడం జరుగుతు న్నది. ఈ పథకం లేకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తి గా దెబ్బతినే పరిస్థితి ఉన్నది. పట్ట ణాలకు,నగరాలకు గ్రామీణ పేదలు వలసలు వెళ్లే అవకాశం ఎక్కువగా ఉన్నది. ఇంకా గ్రామీణ పేదలకు ఉపాధి లేక పోతే వారి కుటుంబాలు ఆర్థికంగా దెబ్బతిని ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి ఉన్నది.కావున కేంద్ర ప్రభుత్వం జీ రామ్ జీ స్కీమును ఉపసం హరించుకొని మరల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరు ద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గుంతకల్లు డివిజన్ కమిటీ సభ్యులు రఘునా థరెడ్డి, జిలాన్, ఐ ఎఫ్ టి యు పట్టణ కార్యదర్శి రామ్ దాస్, షేక్షావలి భాషా, విశ్వనాథ్ గోపి,రామంజి,నారాయణ మస్తాన్ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరు తొలగించింది

ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేందుకు పేరు మార్పు, సవరణలు

మహాత్మ గాంధీ కి ప్రపంచంలోనే కీర్తి ప్రతిష్టలు ఉన్నాయి

గుంతకల్లు సిపిఐ మండల పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో తాసిల్దార్ రామాదేవి కి వినతి పత్రం



**గుంతకల్లు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ పథకానికి మోడీ ప్రభుత్వం మహాత్మ గాంధీ పేరు తొలగించి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడిచేందుకు పేరు మార్పు, సవరణలు మహాత్మ గాంధీ కి ప్రపంచంలోనే కీర్తి ప్రతిష్టలు ఉన్నాయి అటువంటి మహానాయకుడు తొలగించి ఉపాధి హామీ పథకానికి తూట్లు పొడుస్తున్నారని సోమవారం తాసిల్దార్ కార్యాలయం దగ్గర సిపిఐ మండల పార్టీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి తాసిల్దార్ రమాదేవికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షతన సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పి. రాము రాయల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కే.దేవేంద్ర,సిపిఐ జిల్లా నాయకుడు ఎమ్.వీరభద్రస్వామి,సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్, మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి" వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ మరియు మిషన్ అజీవిక గ్రామీణ్ " అనే కొత్త బిల్లును తెచ్చి కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ కూలలకు అన్యాయం చేస్తూ రాష్ట్రాలపై భారం పడేవిధంగా చర్యలకు పూనుకోవడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకొని ఉపాధి కూలీలకు న్యాయం జరిగేలా చూడాలి. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధి హామీ పథకంపై తీవ్రమైన దాడి మొదలైంది పేదలకు పట్టెడ న్న%శ%పెట్టే ఉపాధి హామీను ఎలా నిర్వీర్యం చేయాలో మోడీ ప్రభుత్వం కసరత్తు ప్రారంభిం చింది. యూపీఏ ప్రభుత్వంలో తెచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ చట్టం రద్దుచేసి వి.బి.జీ రామ్ అనే కొత్త బిల్లును పార్లమెంట్ ఆమోదించింది ఈ కొత్త బిల్లు వలన ఉపాధి హామీ కూలీలకు ఒరిగేదేమీ ఉండదు వేతనాలు పెరుగుదల, పని దినాల పెంపు స్పష్టంగా లేకపోవడం సగటు వేతనం 240కు తగ్గించడం ఉపాధి హామీ కూలీలపై కేంద్ర ప్రభుత్వం శీతకన్ను వేసింది చట్టం పదం వాడకుండా పథకం అనే పదంలో వాడడా నికి ప్రయత్నం చేస్తున్నది. అందువల్ల రాను రాను అని గ్యారెంటీ అనేది తీసివేస్తారేమో అని అనుమానం కూడా ఉంది రాష్ట్రాల పైన మీద భారం మోపే విధంగా కేంద్ర ప్రభుత్వం అదు గులు వేస్తుంది. గత యూపీఏ ప్రభుత్వంలో చట్టం తెచ్చిన పుడు కేంద్రం 90 శాతం నిధులు, రాష్ట్రాలు 10% నిధులు ఉపాధి హామీకి కేటాయించాలని నిర్ణయిస్తే ప్రస్తుతం మోడీ ప్రభుత్వం రాష్ట్రాల మీద భారం పెంచే విధంగా కేంద్ర ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. వేతనాలు కూడా ఇంతకు మునుపు వస్తున్నా 260 రూపా యలు సగటు వేతనం, మేధావులు, పౌర సంఘాలు, వ్యవ సాయ కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు తీసుకోకుండా ఆమోదం పొందింది గత యూపీఏ ప్రభుత్వం చట్టం తెచ్చేముందు దేశంలో అందరి అభిప్రాయాలు తీసుకున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వం పేదల పట్ల నియంతృత్వ ధోరణి కనపరిచారు ఆ విధమైన అభిప్రాయాలు కేంద్ర ప్రభుత్వం తీసుకునే పనిలో లేనట్లు కనపడుతున్నది కేంద్ర ప్రభు త్వం ఉపాధి హామీ పథకానికి చేస్తున్న మోసాన్ని రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం గట్టిగా అడ్డుకోవాల్సిన అవసరం ఉంది అదేవిధంగా రాష్ట్రప్రభుత్వం ఒకవైపు మా దగ్గర డబ్బులు లేవని బీద అరోపణ అరుస్తు న్నప్పుడు కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాల వాటా ఎలా భరిస్తారు ప్రతి సంవత్సరం రాష్ట్రంలో ఉపాధి హామీకి బడ్జెట్ పదివేల కోట్ల అవసరముంటుంది మరి అలాంటప్పుడు కేంద్ర ప్రభు త్వం చేస్తున్న భారాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఆమోదయో గము కాదా కూటమి ప్రభు త్వం కూడా ఇండియాలో భాగస్వామి కాబట్టి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ఎన్నో మోసపూరిత మైన విధానాలను వ్యతిరేకించా లి అడగకపోతే రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుం ది కావున మహాత్మా గాంధీ జాతీయ గ్రామాన్ని ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాల ని, అదేవిధంగా ఉపాధి కూలీ లకు నష్టం కలిగించే కొత్త చట్టం ఉపసహ రించాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై భారం మోపే తన కేంద్ర ప్రభు త్వ పుట్టలను రాష్ట్రంలో ఉన్న కూటం ప్రభు త్వం వ్యతిరేకించాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి రామాంజనేయులు, ఏఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య,జనసేవ దళ్ రాష్ట్ర ఇన్స్పెక్టర్ మురళి, ఏఐఎస్ఎఫ్ నియోజవర్గ అధ్యక్ష కార్యదర్శులు వి.వినోద్, వెంకటే నాయక్, సిపిఐ మండల కమిటీ సభ్య లు ఉమర్ భాషా, సయ్యద్ భాషా,సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ అభివృద్ధికి తలారి చిన్నయ్య అందించిన సేవలు ప్రశంసనీయం

- స్వర్గీయ చిన్నయ్య కుటుంబాన్ని పరామర్శించిన భానోజీ
- ఆపదలో ఉన్నవారికి చేయూత అందించడమే నా ధ్యేయం
- సర్పంచ్ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు





**రణస్థలం , ప్రజాజ్యోతి న్యూస్ :**రణస్థలం పంచాయతీకి చెందిన తలారి చిన్నయ్య పంచాయతీ అభివృద్ధికి అందించిన సేవలు ప్రశంసనీయం అని స్థానిక సర్పంచ్ , ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. ఇటీవల తలారి చిన్నయ్య స్వర్గస్తులవ్వడంతో ఆయన కుటుంబాన్ని భానోజీ పరామర్శించారు. ఈ సందర్భంగా భానోజీ నాయుడు మాట్లాడుతూ చిన్నయ్య ఎన్నో ఏళ్లు అంకితభావంతో పంచాయతీకి సేవలు అందించి ప్రజల మనస్సు గెలుచుకున్నారన్నారు. పంచాయతీ ప్రజలందరినీ నా కుటుంబ సభ్యులుగా భావిస్తానని , ఆపదలో ఉన్న వారికి తనకు తోచిన సహాయం అందించడం ఎప్పటి నుండో వస్తున్న ఆనవాయితీగా కొనసాగుతుందన్నారు. భవిష్యత్ లో కూడా ఇదే విధంగా కష్టాల్లో ఉన్నవారిని ఆదుకుంటూ ముందుకు సాగుతానని, సేవా భావంతో ప్రజలకు అండగా ఉండటమే తన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , మేస్త్రి రమణ, శంకర్ , సీతారాం , కుప్పల కేశవ, కుప్పిలి లక్ష్మణ, కుప్పిలి అప్పారావు, కుప్పిలి రాంబాబు, రమేష్, గొల్ల, సురేష్, గురువులు, మారయ్య తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ కు జాతీయస్థాయిNQAS గుర్తింపు.

జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల



**డిసెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నేషనల్ హెల్త్ సిస్టమ్స్ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ క్వాలిటీ అష్యూరెన్స్ స్టాండర్డ్స్ బాహ్య మూల్యాంకనంలో నెల్లూరు జిల్లాలోని వెంకటాచలం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ 84.29 శాతం స్కోర్‌తో నాణ్యత ధ్రువీకరణ పొందినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మూల్యాంకనం ద్వారా బృందం ప్రభుత్వాసుపత్రుల్లో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సదుపాయాలు, మౌలిక వసతులు, పరిశుభ్రత, భద్రతా ప్రమాణాలు, రోగి సంతృప్తి వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించి %పొరాా% గుర్తింపును ప్రకటించినట్లు చెప్పారు. ఈ ప్రత్యేక గుర్తింపును సాధించిన వైద్యారోగ్య శాఖ వైద్యులు, అధికారులను కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు జాతీయ స్థాయిలో నాణ్యత ప్రమాణాలను సాధించడం ద్వారా ప్రజారోగ్య వ్యవస్థపై విశ్వాసం మరింత పెరుగుతుందని, రాష్ట్రంలో ఆరోగ్య సేవల బలోపేతానికి ఇది దోహదపడుతుందని కలెక్టర్ హిమాన్షు శుక్ల పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో జిల్లాలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల అభివృద్ధి, వైద్య సేవల్లో రోగుల సంతృప్తి పెంచేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.

# ఏసీబీ వలలో గాలివీడు విద్యుత్ ట్రాన్స్కో ఏఈ



**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా, రాయచోటి గాలివీడు రోడ్డులో ఏసీబీ అధికారులు దాడులు జరిపి, ట్రాన్స్కో ఏఈ రైతు దగ్గర లంచం తీసుకుంటుండగా సోమవారం రాత్రి పట్టుకున్నారు. డిఎస్పీ తెలిపిన వివరాలు మండలం లోని కుమ్మరపల్లి గ్రామానికి చెందిన రైతు నాగేశ్వర్ పొలానికి ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు కోసం గత ఏడాది జులైలో దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ట్రాన్స్ ఫార్మర్ మంజూరు కోసం ఏఈ సత్యమూర్తి రైతు దగ్గర రూ. 15వేలు లంచం డిమాండ్ చేయగా, రైతు ఏఈకి డబ్బులు ఇస్తుంటే వలపన్ని రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నట్లు తెలిపారు.

# కరెంటోళ్ల జనబాట పోస్టర్లు, యాప్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

### వినియోగదారుల సమస్యల సత్వర పరిష్కారానికి ఏపీఎస్‌పీడీసీఎల్ వినూత్న కార్యక్రమం

### పాల్గొన్న జాయింట్ కలెక్టర్ గౌరవనీయులు శ్రీ ఎం.వెంకటేశ్వర్లు

**డిసెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జిల్లా కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ గౌరవనీయులు శ్రీ హిమాన్షు శుక్ల, ఐఏఎస్ గారు ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఆధ్వర్యంలో రూపొందించిన " కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లు మరియు యాప్‌ను అధికారికంగా ఆవిష్కరించారు.

గ్రామాలు, పట్టణాల్లో క్షేత్రస్థాయి పరిశీలనలు ..వినియోగదారుల సమస్యలను క్షేత్రస్థాయిలోనే గుర్తించి పరిష్కరించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని అమలులోకి తీసుకువచ్చారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది నేరుగా గ్రామాలు, పట్టణ వార్డుల్లో పర్యటించి వినియోగదారులతో మమేకమవుతారు.

ప్రతి మంగళవారం, శుక్రవారం జనబాట కార్యక్రమం

ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి మంగళవారం మరియు శుక్రవారం క్రింది స్థాయి సిబ్బంది నుంచి ఉన్నతాధికారుల వరకు నిర్దేశిత గ్రామాల్లో పర్యటనలు నిర్వహిస్తారు.

11 కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ లైన్ల సమగ్ర తనిఖీ 11 కేవీ, ఎల్‌టీ, వ్యవసాయ విద్యుత్ లైన్లను పరిశీలించి చెట్ల కొమ్మల తొలగింపు, శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాల మార్పు, వేలాడుతున్న తీగల సరిచేత వంటి భద్రతా చర్యలు చేపడతారు.

నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యం

క్షేత్రస్థాయిలో సమస్యల గుర్తింపు ద్వారా వినియోగ దారులకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించడంతో పాటు విద్యుత్ నష్టాలను అరికట్టడమే ఈ కార్యక్రమం ఉద్దేశమని అధికారులు తెలిపారు. విద్యుత్ భద్రత దృష్ట వాలిపోయే స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలు గుర్తింపు మరియు మార్పు చేయడం క్రిందకు వేలాడుతున్న తీగలు, వాలిపోయిన స్తంభాలు, ప్రమాదకర ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే గుర్తించి మరమ్మతులు చేయాలని, అవసరమైన చోట ట్రాన్స్‌ఫార్మర్ దిమ్మెల ఎత్తులు పెంచాలని లేదా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం



పునరుత్పాదక శక్తి, స్మార్ట్ మీటర్లపై అవగాహన

గ్రూప్ ఆఫ్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం, స్మార్ట్ మీటర్లపై వినియోగదారులకు అవగాహన కల్పించడం మరియు స్మార్ట్ మీటర్లు పై ఉన్న అనుమానాలను నివృత్తి చేయడం డయల్ యువర్ సీఎండీ, డయల్ యువర్ ఎస్.ఈ. ద్వారా వేగవంతమైన పరిష్కారాలు ప్రతి సోమవారం తిరుపతిలో నిర్వహిస్తున్న డయల్ యువర్ సీఎండీ కార్యక్రమం, అలాగే జిల్లాలో ప్రతి సోమవారం ఉదయం 8.30 నుంచి 9.30 గంటల వరకు నిర్వహించే డయల్ యువర్ ఎస్.ఈ. కార్యక్రమం ద్వారా వినియోగదారుల ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం అందిస్తున్నట్లు తెలిపారు.విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజల సహకారం అవసరంవిద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు విద్యుత్ శాఖకు పూర్తి సహకారం అందించాలి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీ కె. రాఘవేంద్రం, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాల చంద్ర, శ్రీధర్, లక్ష్మీ నారాయణ, పరందామయ్య, బెనర్జీ, భాను నాయక్, డిఈ ఈ మునీంద్ర మరియు విద్యుత్ శాఖ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనాల్లో సామాన్యులకే పెద్దపీట

### పదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్యులకే కేటాయింపు.


### ఈ-డిప్ లో టోకెన్లు పొందిన భక్తులందరూ నిర్దేశిత సమయంలోనే తిరుమలకు చేరుకోవాలి

### ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ

### వైకుంఠ ద్వార దర్శన ఏర్పాట్లపై మంత్రివర్గ ఉప సంఘం సమీక్షలో దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి

**తిరుమల డిసెంబరు 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు ఆదేశాల మేరకు డిసెంబర్ 30 నుండి జనవరి 8వ తేది వరకు నిర్వహించనున్న వైకుంఠ ద్వార దర్శనాల్లో సామన్యులకే పెద్దపీఠ వేస్తున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేశారు. తిరుమలలోని అన్నమయ్య భవన్ లో సోమవారం వైకుంఠ ద్వార దర్శనాల ఏర్పాట్లపై ప్రభుత్వం నియమించిన ముగ్గురు మంత్రుల ఉప సంఘంలోని రాష్ట్ర హెూంశాఖ మంత్రి శ్రీమతి అనిత, రెవెన్యూశాఖ మంత్రి శ్రీ అనగాని సత్యప్రసాద్‌లతో కలిసి ఆయన టీటీడీ, జిల్లా, పోలీసు ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

సమావేశంలోని ముఖ్యాంశాలుపదిరోజుల్లో 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు అంటే దాదాపు 90శాతం సామాన్యులకే కేటాయింపు.పది రోజుల వైకుంఠ ద్వార దర్శనాలకు అత్యంత వైభవంగా ఏర్పాట్లు.తొలి మూడు రోజుల దర్శనాలకు 27 రాష్ట్రాల నుండి 23.64 లక్షల మంది ఈ-డిప్ కు నమోదు.1.89 లక్షల మంది సామాన్య భక్తులకు ఈ-డిప్ ద్వారా టోకెన్ల కేటాయింపు.భక్తులు ఏరోజు, ఏ సమ యానికి దర్శనానికి రావాలో సమాచారం అందజేత.టోకెన్ లేని భక్తులు జనవరి 2 నుండి 8వ తేది వరకు సర్వ దర్శన క్యూలైన్ ద్వారా వైకుంఠ ద్వార దర్శనాలకు అవకాశం .స్వామివారి దర్శనాలకు విచ్చేసే భక్తులకు విరి వివిగా అన్నప్రసాదాలు, తాగునీరు, తదితర సదుపాయాలు.- ఏఐ టెక్నాలజీతో క్యూలైన్ల పర్యవేక్షణ, భక్తుల సంఖ్య, వేచి ఉండే సమయాన్ని అంచనా వేస్తూ క్యూలైన్ల నిర్వహణ.-పోలీసులు, టీటీడీ విజిలెన్స్ సమన్వయంతో భక్తులకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు.అన్ని వర్గాల భక్తులను దృష్టిలో ఉంచుకుని సంయమనంతో స్వామివారిని దర్శించుకోవాలని భక్తులకు విజ్ఞప్తి. భక్తులకు పూర్తిస్థాయిలో సంతృప్తి కలిగేలా నిబద్ధతతో సేవలు అందించాలని సిబ్బందికి సూచన. ఈ సమావేశంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్.నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్, దేవాదాయశాఖ సెక్రటరీ హరి జవహర్ లాల్, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీ కృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

## ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

### జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్



**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 127 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందర్భంగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్‌లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిర్ణీత గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు...పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేచ్ఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం.ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిర్ణీత సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం.ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి(పరిపాలన) కె.ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

# రేపు రాయచోటికి ఎంపి పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు రాక



**రాయచోటి డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** రేపు మంగళవారం నాడు రాయచోటికి రాజంపేట పార్లమెంటు సభ్యుడు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి గారు రానున్నట్లు వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి రాయచోటి పట్టణం ఎస్ ఎన్ కాలనీలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ప్రజలు,కార్యకర్తలు, నాయకులకు అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 257 జిల్లా కౌన్సిల్ సమావేశం




**అన్నమయ్య జిల్లా డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా కమిటీ ఎన్నికల సందర్భంగా నేడు అన్నమయ్య జిల్లా గర్ల్స్ హైస్కూల్ రాయచోటి నందు జరిగిన ఎన్నికల సమావేశంలో అబ్బవరం హరిబాబు అధ్యక్షతన జిల్లా కార్యవర్గ సమావే శం జరిగినది ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ స్టేట్ ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి ఎన్నికల అధికారి గారి ఆధ్వర్యంలలో అన్నమయ్య జిల్లా ఎన్నికలు నిర్వహించబడినవి గత జిల్లా ఏర్పడిన మొదటి నుంచి నేటి వరకు జిల్లా మూడవ జిల్లా కౌన్సిల్ సమావేశం చేయడం జరిగినది ఈ సమావేశమునకు ముఖ్యఅతిథిగా ఎన్నికల అధికారిగా హాజరైనటువంటి మరొక సయ్యద్ జాన్ బాషా గారు ఎన్నికల జరిపారు ఈ సందర్భంగా నూతనంగా ఏర్పడిన ఏపీటీఎఫ్ అన్నమయ్య జిల్లా శాఖ కమిటీ వారు ప్రెసిడెంట్గా జానం మధుసూదన మరియు జనరల్ సెక్రెటరీగా అబ్బవరం హరిబాబు ఎన్నిక చేశారు. ఈ కార్యక్రమానికి పలు మండలాల నుంచి విచ్చేసిన ఏపీటీఎఫ్ కార్యకర్తలు సభ్యులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విరివిగా పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో వాయల్పాడు వాల్మీకిపురం నూతన కమిటీ మెంబర్స్ జి కవిత గారు, ప్రెసిడెంట్ మండల శాఖ అలాగే టీ వీ వెంకట్రా రమణ సంబేపల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మనోహర్ బాబు సురేష్ లక్కిరెడ్డిపల్లి మండల అధ్యక్షులు కార్యదర్శిలు సురేంద్రబాబు, వెంకటకృష్ణ గాలివీడు మండలం టోపీ వెంకటరమణ అధ్యక్షులు గారు వీరవల్లి మండలం అధ్యక్షులుగా గంపాల మహేశ్వరయ్య, రమణ మొదలగువారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర కార్యదర్శిగా గోపా జగదీష్ ఎంపిక



**గుంతకల్లు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** ఆంధ్రప్రదేశ్ ఫెడరేషన్ ఆఫ్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రాష్ట్ర కార్యదర్శిగా గుంతకల్లు పట్టణానికి చెందిన గోపాల్ జగదీష్ ఎంపికైనట్లు సోమవారం ఆయన విలేకరులకు తెలియజేశారు. ఈ సందర్భంగా గోపా జగదీష్ కి మిత్రులు,శ్రేయోభిలాషులు పలువురు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆశ్రయ ఫౌండేషన్ కు మాంటిస్సోరి హై స్కూల్ లక్ష ఐదువేల ఆర్థిక సాయం



**తాళ్లపూడి,డిసెంబర్22, ప్రజాజ్యోతి న్యూస్ :** కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్ లోని క్యాన్సర్ బాధితులసహాయార్థం తాళ్లపూడి మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు, యాజమాన్యం రూ. లక్ష ఐదు వేలు రూపాయలు ఆర్థికసాయం అందజేశారు. సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో కొవ్వూరు ఆశ్రయ ఫౌండేషన్ నిర్వాహకులు విజయకుమార్, పల్లవికునగదు అందజేశారు. కరస్పాండెంట్ వి.వి.అనీష్ మాట్లాడుతూ బాల్య దశ నుంచే విద్యార్థులలో ఇతరులకు సహాయం చేయడం అలవాటు చేయడం చాలా మంచిదని తెలిపారు.2025-2026 పదవ తరగతి విద్యార్థులు ప్రత్యేక్య సహకారం అందించారు. ఆశ్రయ ఫౌండేషన్ వారు విద్యార్థులకు సర్టిఫికెట్ అందచేశారు. ఈ కార్యక్రమములో మల్లిన ప్రవీణ్ కుమార్ , ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# నారా లోకేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా



**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఈ సందర్భంగా ఇటీవల బ్రహ్మంగారిమఠం నందు చేపట్టిన బోగస్ ఆన్లైన్ భూముల గుర్తింపు కార్యక్రమం గురించి నారా లోకేష్ కీ వివరించటం జరిగింది. ఈ సందర్భంగా సంచలన నిర్ణయం తీసుకొని, భూమి లేని నిరుపేదలకు భూమి పంచాలనే నిర్ణయం తీసుకొన్న ఎమ్మెల్యే ని ప్రత్యేకంగా అభినందించటం జరిగింది. బోగస్ ఆన్లైన్ భూములను వెనక్కి తీసుకొని బ్రహ్మంగారిమఠం మండలానికి అసైన్మెంట్ కమిటీని ఏర్పాటు చేయుటకు ప్రత్యేక అనుమతి ఇవ్వాలని ముఖ్యమంత్రి కి తెలిపిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్ళటం జరిగింది. ఆక్రమిత ప్రభుత్వ భూముల్ని వెనక్కి తీసుకొని అర్హులైన పేదలకు గౌరవ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు చేతుల మీదుగా పట్టాలు అందజేయాలని సంకల్పించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ పని తీరును ప్రశంసించడం జరిగింది. అలాగే వనిపెంట బాలికల గురుకులం స్కూల్ నందు చుట్టూ ప్రక్కన గ్రామాల విద్యార్థినులకు ఉన్నత విద్య అభ్యసించేందుకు వీలుగా బాలికల జూనియర్ కళాశాల ఏర్పాటుకు భవనం అందుబాటులో ఉందని, కేవలం కళాశాల నిర్వహణకు అనుమతులు, సదుపాయాలు కల్పించవలసినదిగా కోరటం జరిగింది. మైదుకూరు నియోజకవర్గం నందలి ప్రభుత్వ పాఠశాలల నందు మెరుగైన వసతులు కల్పించి, విద్యార్థులందరికీ ఉన్నత విద్య అందేలా తోడ్పాటు అందించాలని మరియు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయించి, నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని జరిగింది. బ్రహ్మంగారిమఠం నందు మంజూరు చేయించిన నవోదయ స్కూల్ కి అన్ని రకాల అనుమతులు త్వరగా ఇచ్చి, వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థులకు నవోదయ స్కూల్ అందుబాటులోకి తీసుకొని వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని కోరటం జరిగింది.ఈ సమావేశం నందు ప్రతి విషయాన్నీ క్లుప్తంగా తెలుసుకొని , సానుకూలంగా స్పందించిన గౌరవ మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినారు.

# నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరానే ధ్యేయంగా రూపొందించబడిన "కరెంటోళ్ళ జనబాట"

### పోస్టర్‌ను ఆవిష్కరించిన జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్



**రాయచోటి, డిసెంబర్ 22 ప్రజా జ్యోతి :** రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలు లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం- పిజిఆర్ఎస్) కార్యక్రమం అనంతరం నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా ధ్యేయంగా రూపొందించబడిన "కరెంటోళ్ళ జనబాట" పోస్టర్‌ను జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడం ప్రధాన ధ్యేయమని తెలిపారు. ప్రజల విద్యుత్ సంబంధిత సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించేందుకు "కరెంటోళ్ళ జనబాట" కార్యక్రమాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం కింద ఎపిఎస్ఈడిసిఎల్ అధికారులు, సిబ్బంది ప్రతి మంగళవారం మరియు శుక్రవారం నిర్దేశిత గ్రామాలు, పట్టణ వార్డులను సందర్శించి పరిశీలన చేపడతారు.కార్యక్రమం ముఖ్య ఉద్దేశం విద్యుత్ సమస్యల గుర్తింపు %ఙ% వెంటనే పరిష్కారం. 11 కెవి, ఎల్ టీ,వ్యవసాయ విద్యుత్ లైన్ల పరిశీలన,కిందకు వ్రేలాడే తీగల సరిచేయడం, వాలిపోతున్న విద్యుత్ స్తంభాల మార్పు,తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ ఫార్మర్ దిమ్మెల ఎత్తు పెంచడం లేదా ఫెన్సింగ్ ఏర్పాటు,పాఠశాలలు, అంగన్వాడీ ప్రాంగణాలవద్ద ప్రత్యేక భద్రత చర్యలు,రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్లకు ప్రోత్సాహం మరియు స్మార్ట్ మీటర్లపై అవగాహన,అదనంగా ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు ప్రతి సోమవారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 వరకు డయల్ యువర్ సిఎండి కార్యక్రమం (ఫోన్ నెంబర్ 8977716661), ప్రతి సోమవారం ఉదయం 8:30 నుండి 9:30 వరకు డయల్ యువర్ ఎస్.ఇ. కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని,విద్యుత్ అత్యవసర సమస్యలకు టోల్ ఫ్రీ నెంబర్లు: 1912 లేదా 1800425155333 వాట్సాప్: 9133331912 ఏర్పాటు చేయడం జరిగిందని జాయింట్ కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మసూదన్ రావు, రాయచోటి ఆర్డీవో శ్రీనివాస్, ఏపీ ఎస్పీడీసీఎల్ జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరులో ప్రజా దర్బార్ నిర్వహించనున్న మంత్రి నారాయణ

### సమస్యల పరిష్కారమే ప్రజా దర్బార్ లక్ష్యం : మంత్రి నారాయణ




**డిసెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు..గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్య స్థాపనకు అనుగుణంగా కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తుందని మంత్రి నారాయణ అన్నారు.. 23వ తేదీ మంగళవారం నాడు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు 3,10,39,48 డివిజన్లో అధికారుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి నారాయణ ఓ ప్రకటనలో తెలిపారు.. కమీషనర్ నందన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు. ఆయా డివిజన్ లలోని టీడీపీ నేతలు , కో ఆర్డినేటర్లు, సచివాలయ ఉద్యోగులు హాజరు అవ్వాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలున్నా ప్రజా దర్బార్ కార్యక్రమంలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు... సమస్యలను తక్షణమే పరిష్కారం మార్గం చూపిస్తామన్నారు.. నెల్లూరు నగర ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మంత్రి నారాయణ కోరారు.

# సిద్ధవటం-ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగాలనే డిమాండ్



### కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత – శ్రీనివాసరెడ్డి చొరవ

**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సిద్ధవటం, ఒంటిమిట్ట మండలాలు కడప జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన ఉద్యమంలో భాగంగా, నిర్వహించిన భారీ ర్యాలీకి సంఘీభావం తెలిపిన టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, కడప జిల్లా అధ్యక్షులు రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి, ఈరోజు స్థానిక నాయకులు, జేఏసీ ప్రతినిధులు మరియు ప్రజలతో కలిసి కడప జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, సిద్ధవటం%–%ఒంటిమిట్ట మండలాలు భౌగోళికంగా, పరిపాలనా పరంగా కడప జిల్లాతోనే అను సంధానమై ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ మండలాలను ఇతర జిల్లాల్లోకి మార్చడం వల్ల ప్రజలకు అనవసర ఇబ్బందులు ఎదురవుతాయని, దైనందిన అవసరాల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ప్రజల ఆకాంక్షలు, వాస్తవ పరిస్థితులు, పరిపాలనా సౌలభ్యాలను గౌరవిస్తూ ఈ మండలాలు కడప జిల్లాలోనే కొనసాగించేలా ప్రభుత్వం స్థాయిలో సానుకూల నిర్ణయం రావాల్సిన అవసరాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజల న్యాయమైన డిమాండ్‌కు న్యాయం జరిగే వరకు పార్టీ తరఫున అవసరమైన ప్రతినిధిత్వం కొనసాగిస్తామని శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ముగిసిన ఆశలు.. మిగిలిన విషాదం

### అనారోగ్యంతో పదో తరగతి విద్యార్థి కన్నుమూత



**ఎటపాక,డిసెంబర్ 22 (ప్రజాజ్యోతి) :** ఎటపాక మండలం కేఎన్ పురం గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలలో విషాదం నెలకొంది. పదో తరగతి చదువుతున్న విద్యార్థి అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు.కృష్ణవరం పంచాయతీ పరిధిలోని తెల్లంవారిగుంపుకు చెందిన తెల్లం సత్యనారాయణ, సుశీల దంపతుల ఏకైక కుమారుడు తెల్లం గౌతమ్ (16) మృతితో ఆ కుటుంబంలో తీరని శోకం మిగిలింది.గత కొంతకాలంగా గౌతమ్ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నాడు.పాఠశాల ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పలుమార్లు వైద్య పరీక్షలు చేయించగా, బాలుడికి బ్లడ్ ఇన్ఫెక్షన్ తో పాటు కిడ్నీ, కాలేయ సంబంధిత సమస్యలు ఉన్నట్లు వైద్యులు గుర్తించారు.ఈ నెల 12న పాఠశాల నుండి ఇంటికి వచ్చిన గౌతమ్,17న తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. వెంటనే కుటుంబ సభ్యులు భద్రాచలం ఏరియా ఆసుపత్రికి, అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు.పరిస్థితి విషమించడంతో ఈ నెల 21న తెలంగాణ రాష్ట్రం ఖమ్మంలోని ఒక కార్పొరేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకపోయింది.చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున గౌతమ్ ప్రాణాలు విడిచాడు.చదువులో చురుగ్గా ఉంటూ, ఉన్నత స్థాయికి ఎదుగుతాడని ఆశించిన ఏకైక కుమారుడు కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.గౌతమ్ మృతి పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది మరియు గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ నివాళులర్పించారు.

# అగస్త్యేశ్వరాలయంలో ఆభరణాల తనిఖీ



**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక అగస్త్యేశ్వరాలయంలో సోమవారం స్వామివారి ఆభరణాలలో గోల్ మాల్ జరిగిందనే ఆరోపణల నేపథ్యంలో దేవాదాయ శాఖ అధికారులు విచారణ చేపట్టారు. స్వామి, అమ్మవారి ఆభరణాలను తనిఖీ చేయాలని ఆలయ ఈఓ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ఈ మేరకు ఉన్నతాధికారులు విచారణ చేపట్టారు. దేవాదాయ శాఖ రాయలసీమ జోన్ జ్యువెలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ పాండురంగారెడ్డి, అప్రైజర్ మాధవ స్వామి, ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ రెడ్డి ఆభరణాలు తనిఖీ చేశారు. రికార్డుల మేరకు ఆభరణాలను తూకం వేసి తనిఖీ చేశారు. మంగళవారం బంగారు ఆభరణాల తనిఖీ కొనసాగుతుంది. కాగా వెండి ఆభరణాల తనిఖీలో 240 గ్రాముల ఆభరణాలు తక్కువగా వున్నట్లు సమాచారం. మంగళవారం రికార్డులు, రశీదులు, ఆభరణాలు సిద్ధంగా వుంచాలని ఈఓ వెంకట సుబ్బయ్య, మాజీ ఈఓ రామచంద్రా చార్యులను ఆఫీసర్ పాండురంగారెడ్డి ఆదేశించారు. మంగళవారం మొత్తం ఆభరణాల లెక్క తేలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలకమండలి సభ్యులు, జూనియర్ అసిస్టెంట్ ప్రసాద్, సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు.

# భవిత పాఠశాలలో పివి రావు వర్ధంతి కార్యక్రమం



**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** మాల మహానాడు జి చెన్నయ్య వర్గం కడప జిల్లా జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, జాతీయ మహిళా అధ్యక్షురాలు మంచా నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు కడప జిల్లా ఖాజీపేట లో మాల మహానాడు వ్యవస్థాపకులు స్వర్గీయ పివి రావు 20వ వర్ధంతి సందర్భంగా కడప జిల్లా ఉపాధ్యక్షులు బేరీ అహరోన్ ఆధ్వర్యంలో కడప జిల్లా అధ్యక్షులు జేష్టది భాస్కర్ భవిత స్కూల్ నందు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేసి, పివి రావుకి ఘన నివాళులు అర్పించడం జరిగింది. తదుపరి జిల్లా అధ్యక్షులు జేష్టది భాస్కర్ మాట్లాడుతూ 1997లో మాల మహానాడు మొట్టమొదటిగా స్థాపించిన ఏకైక పోరాట ఉద్యమ వీరుడు మాల జాతి బిడ్డ పీవీ రావు అని ఈరోజు తెలుగు రాష్ట్రాలలో పలు మాల మహానాడులు ఉన్నాయి అంటే, ఆయన పెట్టినటువంటి భిక్ష అని ప్రతి మాల మహానాడు నాయకులు గుర్తు చేసుకోవాలన్నారు. మాల జాతి కోసం ఉద్యమాలలో పోరాడి పలుసార్లు జైలుకు వెళ్లి స్వచ్ఛమైన ఉద్యమాలు నడిపిన ఏకైక నాయకుడు పివి రావు. ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ ఈరోజు ఐక్యతతో ప్రతి మాల జాతి బిడ్డలు ముందుకొచ్చి మనకున్నటువంటి హక్కుల కోసం ఉద్యమాలలో పోరాడి సాధించాలని తెలియజేసుకుంటున్నానని జోహార్ పివి రావు అని నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జిల్లాలోని కాకుటూరు సమీపంలో గల జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీలో 9 నెలల పాటు శిక్షణ

**నూతనంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్స్ గా ఎంపికైన వారిలో విశాఖ కు చెందిన,తిరుపతికి చెందిన 176 మందికి నెల్లూరు జిల్లాలోని కాకుటూరు సమీపంలో గల జిల్లా పోలీసు ట్రైనింగ్ కాలేజీలో 9 నెలల పాటు శిక్షణ ఇవ్వనున్నారు,ఈ శిక్షణ కార్యక్రమం ను ఈరోజు నెల్లూరు జిల్లా ఎస్పీ డాక్టర్ అజిత్ అజిత చేతుల మీదగా ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎస్పీ పాల్గొన్నారు వారికి అభినందనలు తెలుపుతూ పలు విషయాలపై సూచనలు సలహాలు తెలిపారు**



**నెల్లూరు డిసెంబర్ 22 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి)** డాక్టర్ అజిత్ మాట్లాడుతూక్రమశిక్షణే పోలీస్ జీవితానికి పునాది, శిక్షణ కాలమే భవిష్యత్ సేవలకు ఆధారం–జిల్లా యస్.పి. డా. అజిత వేజెండ్లవిశాఖపట్నం సిటీ నుండి వచ్చిన 108 మంది, తిరుపతి సిటీ నుండి వచ్చిన 68 మంది, మొత్తం 176 మంది %ాజూాజ% లకు 9 నెలల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి, అనంతరం ఆధునీకీకరించిన ఆఫీసు రూమ్, బ్యారక్స్, ఇతర గదులను ప్రారంభించి, ట్రైనింగ్ పోలీస్ కానిస్టేబుల్స్ (సివిల్) కు మార్గనిర్దేశం చేసినన జిల్లా యస్.పి్న ఇది మీ జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టం. పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికైనందుకు మీ అందరికీ హృదయపూర్వక అభినందనల్న పోలీస్ యూనిఫారం అందరికీ ఒకేలా ఉంటుంది, అయితే హోదాలు (ర్యాంకులు) భిన్నంగా ఉంటాయి. పోలీస్ చిహ్నం (లోగో) మాత్రం అందరికీ ఒకటే.

న పోలీస్ కానిస్టేబుల్ అంది ప్రజలకు పోలీస్ శాఖతో మొదటి సంప్రదింపు కేంద్రం. పోలీస్ శాఖ ప్రతిష్ఠ ఎక్కువగా కానిస్టేబుల్ ప్రవర్తనపై ఆధారపడి ఉంటుంది.పోలీస్ కానిస్టేబుల్ విధులు కేవలం నేరాల నిరోధకానికి మాత్రమే పరిమితం కావుబీ ప్రజల శాంతి భద్రతలు, ప్రజా ప్రశాంతత మరియు శాంతి భద్రతల నిర్వహణ కూడా ముఖ్యమైన బాధ్యతల్నభారతీయ న్యాయ సంహిత (%దీచీ%), భారతీయ నాగరిక్ సురక్షా సంహిత,(%దీచీూ%), భారతీయ సాక్ష్య అధినియమం (%దీూా%) మరియు ప్రత్యేక స్థానిక చట్టాలు (%ూాం%) పట్ల స్పష్టమైన అవగాహన కలిగి ఉండాల్న కులం, మతం, వర్గం వంటి అన్నిభేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరినీ సమానంగా చూడాలి.ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత %–% రెండూ పోలీస్ శాఖ యొక్క ముఖ్యమైన బాధ్యతల్న మీ వ్యక్తిగత ప్రవర్తన ఎప్పుడూ ప్రజల పరిశీలనలోనే ఉంటుంది. ఒకరి తప్పిదం మొత్తం పోలీస్ శాఖ ప్రతిష్ఠను దెబ్బతీస్తుందిబీ అదే విధంగా మంచి ప్రవర్తన కూడా శాఖకు మంచి పేరు తీసుకువస్తుంది. శిక్షణ పొందుతున్న ట్రెయినీలు క్రమశిక్షణ, నిబద్ధత, నిజాయితీ, ధైర్యం వంటి లక్షణాలను జీవితంలో అలవర్చుకోవాప్రస్తుత సమాజంలో సైబర్ నేరాలు పెద్ద సవాలుగా మారాయని, సాంకేతికతకు అనుగుణంగా శిక్షణ పొందాలని సూచించారు.శిక్షణార్థుల కోసం అత్యాధునిక కంప్యూటర్, సైబర్ ల్యాబ్‌లు, మెడికల్ సెంటర్‌తో పాటు మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించార్న ట్రైనీ ాానిస్టేబుళ్ల సమస్యలు, సూచనల కోసం 'సజెషన్ బాక్స్' ఏర్పాటు చేసినట్లు తెలిపార్న శిక్షణలో ఏ అంశం అర్థం కాకపోతే అధికారులను అడిగి తెలుసుకోవాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించార్న

కుటుంబ సహకారం, ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించార్న అదనపు ఎస్పీ అడ్మిన్ (ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్) శ్రీమతి %జ౦%.సౌజన్య మాట్లాడుతూ, శిక్షణలో శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, వృత్తి నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరం.ఈ కార్యక్రమంలో జిల్లా యస్.పి.తో పాటు అడిషనల్ యస్.పి.(అడ్మిన్) %జ౦%. సౌజన్య, %ణూజ ఙూా% గిరిధర్, %ాదీ ఙూా% శ్రీ శ్రీనివాసరావు, ఆత్మకూరు %ఙూా% శ్రీ వేణుగోపాల్, %ూా= ఙూా% చంద్రమోహన్, %౦+ ఙూా చీ౦% రమణ, %ూూా% శ్రీ చంద్రమౌళి, సంబంధిత పోలీస్ అధికారులు, ట్రైనింగ్ సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమలాపురం రైతు బజార్ అభివృద్ధికి రూ.51.40 లక్షలు

### మౌలిక సదుపాయాల మెరుగుదలకు ప్రణాళికలు సిద్ధం



**అమలాపురం డిసెంబర్ 22 ప్రజా జ్యోతి ప్రతినిధి :** అంబేద్కర్ కోనసీమ జిల్లా,అమలాపురం రైతు బజార్‌ను మరింత ఆధునికంగా, రైతులకు–వినియోగదారులకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. మార్కెటింగ్ శాఖ ద్వారా రైతు బజార్ అభివృద్ధి నిమిత్తం కేటాయించిన రూ.51.40 లక్షల నిధులను సద్వినియోగం చేసేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నారు.జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ఆదేశాల మేరకు రైతు బజార్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై సంబంధిత అధికారులు దృష్టి సారించారు. ఈ మేరకు అమలాపురం రైతు బజార్‌లో మౌలిక సదుపాయాల మెరుగుదల, వసతుల కల్పన, పరిశుభ్రత, వినియోగదారులకు సౌకర్యాలు వంటి అంశాలపై చర్చించారు.ఈ కార్యక్రమంలో అమలాపురం మున్సిపల్ కమిషనర్ నిర్మల కుమార్, జిల్లా మార్కెటింగ్ అధికారి విశాలాక్షి పాల్గొని అభివృద్ధి పనుల అమలు విధానంపై సమీక్షించారు. రైతులు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించుకునేలా, అలాగే కొనుగోలుదారులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు.రైతు బజార్‌లో షెడ్ల అభివృద్ధి, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య ఏర్పాట్లు, విద్యుత్ వసతులు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయితే రైతులకు మంచి ధర లభించడమే కాకుండా, వినియోగదారులకు నాణ్యమైన సరుకులు సులభంగా అందుబాటులోకి వస్తాయని అధికారులు అభిప్రాయపడ్డారు.రైతు బజార్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పనిచేయాలని నిర్ణయించారు.

# విద్యకు, సేవకు తోడుగా నిలిచే ప్రతి ప్రయత్నం ఒక మంచి భవిష్యత్తుకు బీజం వేస్తుందని మంజుల వెంకటేష్

### సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని సందర్శించిన: మంజుల వెంకటేష్




**గుంతకల్లు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు నియోజక వర్గం లోని గుత్తి మండలంలో ఉన్న సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయాన్ని సోమవారం ఆ నలుగురు సేవాసమితి అధ్యక్షులు మంజుల వెంకటేష్ సందర్శించి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ చారిటబుల్ ట్రస్ట్ ధర్మాధికారి శ్రీ మహారాజ్ ఆశీర్వాదం తీసుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని మంజుల వెంకటేష్ తెలిపారు. అదేవిధంగా, ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ బోర్డ్ ఆధ్వర్యం లో నిర్వహించబడుతున్న రెసిడెన్షియల్ పాఠశాలలో, శ్రీ మహారాజ్ సేవాభావంతో అక్కడ విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు పుస్తకాలు అందించడం, అలాగే గ్రౌండ్ అభివృద్ధి కోసం కొంత ఆర్థిక సహాయం అందజేయడం ఎంతో ప్రశంసనీయమైన విషయమని,ఈ పుణ్యకార్య క్రమంలో నన్ను భాగస్వామిని చేసినందుకు నేను గర్వంగా, హృదయపూర్వక ఆనందంతో భావిస్తున్నాను మంజుల వెంకటేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ నాయకులు దుర్గారాం పాల్గొ ఇతర పెద్దలు పాల్గొన్నారు. సేవ అనేది మాటలతో కాదు, మనసుతో చేసే కార్యం.సమాజంలోని చివరి వ్యక్తి ముఖంలో చిరునవ్వు కనిపించినప్పుడే నిజమైన విజయం సాధించినట్లే.విద్యకు, సేవకు తోడుగా నిలిచే ప్రతి ప్రయత్నం ఒక మంచి భవిష్యత్తుకు బీజం వేస్తుందని మంజుల వెంకటేష్ అన్నారు.

# ఆదోని జిల్లాగా రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన మాజీ ఎంపీ బుట్టా రేణుక




**ఎమ్మిగనూరు డిసెంబర్ 22 (ప్రజా జ్యోతి ):** ఆదోని జిల్లా సాధన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆదోని మాజీ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి అధ్యక్షతన 37వ రోజు కొనసాగుతున్న రిలే దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక.వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక మాట్లాడుతూ "37 రోజులుగా నిరంతరంగా కొనసాగుతున్న ఆదోని జిల్లా సాధన రిలే దీక్షలకు ప్రజల నుంచి లభిస్తున్న విస్తృతమైన మద్దతు ఈ ఉద్యమానికి అపార బలాన్ని ఇస్తోంది.రాజకీయ పార్టీలకు అతీతంగా ఆదోని జిల్లా సాధన ప్రజల న్యాయమైన, సముచితమైన ఆకాంక్షగా మారింది.విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు, పరిపాలనా సౌలభ్యం వంటి కీలక అంశాలను దృష్టిలో ఉంచుకుని ఆదోని జిల్లాను ఏర్పాటు చేయడం అత్యవసరం. ఆదోని ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ఈ న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకోవాలి.ప్రజల ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ వెనుకాడదు. ప్రజల హక్కుల కోసం జరిగే ప్రతి ఉద్యమంలో పార్టీ అండగా నిలుస్తుంది. ఆదోని జిల్లా సాధన కోసం జరుగుతున్న ఈ పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతుతో నిలుస్తుంది. ఆదోని జిల్లా ఏర్పాటు తప్పనిసరి ప్రజల గట్టి ఆకాంక్షను ఎవ్వరూ విస్మరించలేరు. ఆదోని కచ్చితంగా జిల్లా అవుతుంది" అని శ్రీమతి బుట్టా రేణుక స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు యస్.వి మోహన్ రెడ్డి, మంత్రాలయం ఎమ్మెల్యే శ్రీ వై. బాలనాగి రెడ్డి, ఎంఎల్సీ శ్రీ మధుసూదన్ , పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ, వీరశైవ లింగాయత్ మాజీ ఛైర్మన్ %ఎ% వీరశైవ లింగాయత్ విభాగ రాష్ట్ర అధ్యక్షులు రుద్ర గౌడ్ , రాష్ట్ర కార్యదర్శి శ్రీ తెర్నేకల్ సురేందర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, యువజన విభాగ రాష్ట్ర ఉపాధ్యక్షులు బుట్టా ప్రతుల్, యువజన విభాగ రాష్ట్ర కార్యదర్శి చంద్ర శేఖర్ , మహిళ విభాగ రాష్ట్ర కార్యదర్శి కురువ శశికళ , ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, తదితరులు పాల్గొని ఉద్యమానికి సంపూర్ణ సంఘీభావం తెలిపారు.

# పందిని ఢీకొట్టిన ద్విచక్ర వాహనం - తప్పిన పెను ప్రమాదం



### జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం – ఇద్దరికి స్వల్ప గాయాలు

**డిసెంబర్ 22 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** పల్లూరు మండల పరిధిలోని గణేష్‌పురం గ్రామ సమీపంలో కడప తాడిపత్రి జాతీయ రహదారిపై సోమవారం ఉదయం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కమలాపురం నుంచి కడప వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం అకస్మాత్తుగా రహదారి దాటుతున్న పందిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వాహనంపై ప్రయాణిస్తున్న ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు ప్రమాదం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నప్పటికీ పెద్ద ప్రమాదం తప్పినట్లు తెలిపారు. గాయపడిన యువకులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు సమాచారం.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com